అభిసారిక

మే 1957. 8 అణాలు

త్వరలో వస్తుంది

డిస్ట్రిబ్యూటర్లు :

ఆంధ్ర:- వసంత్ పిక్చర్స్ (ప్రయివేట్) లిమిటెడ్, విజయవాడ.
వసంతా పిక్చర్స్ లిమిటెడ్ అండ్ మహాత్మా పిక్చర్స్.

నైజాం:- విజయ డిస్ట్రిబ్యూటర్స్.

ఈ సంచికలో

భరద్వాజ, రాజేంద్ర, కె. హనుమంతరావు, 'చిత్ర' గారు [illegible] కోల్పోయే యవ్వనం, వింత ఆచారాలు, బూతుకథా సాహిత్య [illegible] నిక వ్యాసాలు; వార్తా ప్రపంచం, సంచేహాలకు-సమాధానాలు, [illegible] జీయాంశాలు...

మే సంచిక విడుదలైనది!

జ్యోతి

ఎడిటర్ : ధనికొండ

ఈ సంచికలో:—భరద్వాజ, వజ్రపాణి, కె. సభా, జి. భవానీ శంకర్ మొదలైన వారి కథలు; శ్రీ భార్గవ, సీరియల్; రాహుల్, నాటిక; తోలేటి, ఆచార్య, రసగ్రాహి, ఎల్లోరా, మొదలైన వారి కవిత—ఇంకా, లోకసంచారం, నవ్వు పువ్వులు, గ్రంథ సమీక్షలు, బుల్లి కథ, వైజ్ఞానిక చిత్రాలు, మొదలైన ఎన్నో విశేషాలు.

త్రివర్ణ ముఖ చిత్రం

విడి సంచిక 0-8-0 సం॥ చందా 6-0-0

వివరాలకు;

జ్యోతి కార్యాలయం,

మద్రాసు-17.

సంపాదకుడు, ప్రచురణకర్త: ధనికొండ హనుమంతరావు. ప్రచురణ: ఆఫీసారిక కార్యాలయం, 4. బాలుమొదలివీధి, మద్రాసు-17. ముద్రణ: ధనికొండ హనుమంతరావుచే క్రాంతి ప్రెస్, 12, ఫ్రాన్సిస్ జోసెఫ్ వీధి, జి. టి. మద్రాసు.

సంపుటి: 6 మే, 1957 సంచిక: 5

యౌవ్వనపు మూడోదశలో మానవునికి ఎదురయే అనేక ముఖ్య సమస్యల్ని గూర్చి 'కోల్పోయే యవ్వనం' అనే వ్యాసంలో పరిపూర్ణమైన చర్చ జరిగింది. ప్రతివ్యక్తీ ఇదేసమస్యలను ఎదుర్కోవలసి వుంటుందని కాదు; కాని జనరల్‌గా అతను, లేదా ఆమె, తాను కోల్పోబోతున్న యవ్వనాన్ని తలుచుకొని బాధపడి, తలక్రిందులవటం జరుగుతూనే వుంది.

ఐతే ఈ సమస్యల్లో నూటికి 90 పాళ్ళు మానసికంగానూ, 10 పాళ్ళు మాత్రం శారీరకం కావటం వల్ల, మంచిమాటల ద్వారా లైంగిక సమస్యల్ని పరిష్కరించుకుందా మనుకునే వారికి ఈ వ్యాసాలు సహాయపడవు. కాని సమస్యా స్వరూపాన్ని అర్థం చేసుకునేందుకూ, ఎవరికి వారుగానే ఆయా సమస్యల్ని ఎదురాడి, నిలవ గలిగేందుకూ తగిన విషయాల్ని మాత్రమే చర్చించటం జరుగుతోంది.

నేటికీ అనేక దురభి ప్రాయాలు జీవితంలో పిశాచాలవలె వెంటాడి వేధిస్తూనే ఉన్నవి. వీటి బారినుంచి తప్పించుకొని ఆరోగ్య కరమైన జీవితాన్ని సాధించేందుకు మాత్రమే అభినారిక కృషిచేస్తోంది. ఈ సత్యాన్ని గ్రహించ గలిగేవారు తప్పకుండా తమ విజ్ఞాన కాంతితో, చీకట్లను పారద్రోలి, స్పష్టంగా చూసి, నిర్ణయించుకో గలుగుతారు.

బూతు కథా
సాహిత్యం

ప్రపంచంలో మానవుడు ఏ నాడు జన్మించాడో, కథాసాహిత్య మనేది ఆ నాడే ఆరంభమైంది. ఐతే ఆ సాహిత్యమంతా నేటివరకూ రాలేక పోయింది; తగినంత ప్రచారం దానికి లేకుండటం. ఇది గ్రంథస్థం కాకుండటం, ఒకవేళ గ్రంథస్థమైనా, దాన్ని దాచి తరతరాలుగా అందివ్వ బడకుండటం మొదలైనవి కారణాలు. అసలు మొదటి మానవుడికి భాషే ఏర్పడనప్పుడు, కథాసాహిత్యం ఎక్కడిదనే ప్రశ్న వొస్తుంది. అతను భావాలను వ్యక్తం చేసేందుకు భాష లేకపోయినా, అందుకని భావాలే లేవన లేము కదా! అదీగాక, అతను సొజ్ఞలద్వారా పనులు చేసుకునేవాడు. తన జీవితమే ఒక కథగా ఊహించుకునేవాడు; తోటివారికి తన అనుభూతుల్ని గూర్చి ఏదోవిధంగా చెప్పుకోవాలని తంటాలు పడేవాడు; చివరకు తన అనుభూతుల్నిగూర్చి తానే స్మరించుకుంటూ చిత్రమైన ఊహాప్రపంచంలో విహరించేవాడు.

కొన్ని శతాబ్దాలు గడిచాక, భాషకన్న చిత్రాలద్వారా, తన భావాలను వ్యక్తం చేసుకోవటాన్ని మానవుడు అలవరుచుకున్నాడు. పురాతన వస్తు సంపదలో మానవుడు మొదట రాయనేర్చిన భాష చిత్రలేఖనమే ననేది రుజూ ఐంది. ఆ చిత్రాలద్వారానే అతనెలా జీవించేవాడో, ఏ విధంగా ఊహించేవాడో, వివిధ విషయాలమీద అతని అభిప్రాయమేమిటో, అతని నాగరికత, సంస్కృతి ఎలాటివో నేటి చరిత్రకారులకు అర్థమౌతోంది. ఈ చిత్రాలకు ఒక లంకె ఏర్పడిన తరువాత, వాటన్నిటినీ కలుపుతే, అతని

జీవితానుభూతులూ, విశేషాలూ తెలుస్తవి; అవే ఆదిమ మానవుడు రచించ గలిగిన మొట్టమొదటి కథలు.

ఆ తరువాత ప్రతిదానికీ ఒక బొమ్మ గీయటం ఎంత యాతనో అర్థమై, అక్షరాల ద్వారానూ, ఆ అక్షరాలను కూర్చి మాటల ద్వారానూ, ఆ మాటల్ని గుచ్చి, వాక్యాల ద్వారానూ తన అభిప్రాయాలను తేలిగ్గా ఒక కూర్పులోకి తీసుకొని వొచ్చే ప్రయత్నాలు జరిగినవి. మానవుని భాషా ప్రయోజనం, కేవలం తన అభిప్రాయాలను తెలియచెప్పుకునేందుకే! ఆ తరువాత యీ చెప్పటంలో కూడా అనేక కొత్త పద్ధతులు, రసాత్మకం గానూ, చాలా గుంభనగానూ, నిశితంగానూ, అందంగానూ చెప్పటం, ఒక కళగా రూపొందింది. మానవుడు మేధస్సును ఉపయోగించి ఉన్న విష యాన్ని అనేక కొత్త రీతుల్లో, ఎదుటి వ్యక్తిమీద తేలిగ్గా తన ప్రభావాన్ని విస్తరింప చేయగల ప్రజ్ఞతో రచనల్ని సాగించాడు. ఇలాటి సాహిత్యం వివిధ శాఖల్లో నేడు శరవేగంతో ఎలా ముందుకు సాగుతోందో మనకు తెలి యంది కాదు.

పురాతన మానవుని జీవితంలోకూడా లైంగిక సమస్య చాలా తీవ్రం గానే పనిచేసి, అది తెచ్చిపెట్టిన వివిధ సమస్యల తాలూకు అనుభూతులు, వాటి వలుకుబడులను ప్రసరింపజేసినవి. అందుకనే సాహిత్యంలో కూడా, నిత్యజీవితంలో వలెనే సెక్సుకు సంబంధించిన అనేక సమస్యలు ప్రముఖ స్థానాల్ని ఆక్రమించుకున్నవి. స్త్రీ పురుష సంబంధమంటూ లేని సాహిత్యం మాటికి ఒక్క పాలుకూడా కనిపించదు. ఐతే యీ సంబంధాన్ని ఎంత బుగా, లేదా ఎంత సున్నితంగానూ, ఆర్టిస్టిక్ గానూ ఉపయోగించటం మీదనే ఆ కళాకారుని సంస్కృతి, రసాత్మకతా ఆధారపడి ఉంటవి.

స్నేహితుల ద్వారానేమి, సాహిత్యం ద్వారానేమి, నేటికీ మనం అనేక బూతు కథల్ని వినటం, లేదా చదవటం జరుగుతూనే వుంది. ఐతే బూతు కథల్ని వినేందుకూ, చదివేందుకూ ఎంతో కుతూహల పడేవారూ, అదే విధంగా వాటిని వినేందుకూ చదివేందుకూ సిగ్గుపడేవారూ, లెక్క చేయని వారూ నేటికీ ఉన్నారు. బూతుకథలూ, బూతుసాహిత్యం, మానవుని మన స్తత్వం మీద ఎలా పనిచేస్తవో, వాటి ప్రభావం, అవి కలిగించే ఆనందం ఎలాటిదో, వయో భేదానికీ యీ రకం సాహిత్యానికీ సంబంధం ఏమిటో మొదలైన కొన్ని విషయాలను యీ వ్యాసంలో చర్చిద్దాం:

బూతు సాహిత్యాన్ని విశాల దృక్పథంతో చూస్తే రెండు భాగాలు చేయవొచ్చు: మొదటి భాగం చాలా మొరటుగానూ, కేవలం భావ సంచలనం ద్వారా శారీరక కండూతిని కలిగించే ప్రయోజనాన్ని మాత్రమే కలిగి వురటోంది. రెండోది - చాలా సున్నితంగానూ, హాస్య ధోరణిలోనూ, విశేష ప్రజ్ఞనూ, వ్యక్తిత్వాలలో అఖండమైన తెలివి తేటల్ని సూచిస్తూ, నైతిక పతనం జరగకుండా ఉండే విధంగానూ, కళాపూరితంగానూ సత్ ప్రయోజనకారిగానూ ఉంటోంది. మొదటి రకం కథలు రాయటంలోనూ, చదవటంలోనూ విశేషమైన కుతూహలాన్ని చూపి, పదే పదే వాటిని చదువుకుంటూ, కామోద్రేకాన్ని పొందే వ్యక్తిత్వాలలో లైంగికంగా కొంత లోపమంటూ ఉండి ఉండాలి. పోతే సున్నిత ధోరణిలో ఉండే 'బూతు'ను ఆనందించట మనేది నాగరికతనూ, సంస్కృతినీ సూచిస్తూ, కొంత సంస్కారం ఉన్న వారు మాత్రమే ఆనందించేవిగానూ, చివరకు స్త్రీలు కూడా సిగ్గు పడకుండా వినే యోగ్యతను కలిగి ఉన్నవి.

పురాతన సాహిత్యం తిరగవేస్తే శృంగార ఘట్టాల ప్రాధాన్యత, ముఖ్యంగా స్త్రీ అంగాంగాలను వర్ణించటంలో అతిగా పోయిన అనేక దృష్టాంతరాలు కనిపిస్తవి. ఆ నాటి కళలో బూతు తాలూకు ప్రాధాన్యత తేలిగ్గా అర్థమౌతుంది. నాయకుడు నాయకిపట్ల చూపే ప్రణయానికి ఆమె శారీరక సౌందర్యం ఎంత అమోఘమైనదో చెప్పటం, కవులకు ఒక అలవాటుగా ఉండేది; యీ చెప్పటంలో వారు చాలా లోతులకు పోయి, ఆ నాయకుని సంగతి ఎలావున్నా, చదివే పాఠకుడే ఆమెను ఊహించుకునేట్లయితే, ఆమెను పొందాలని తహ తహ లాడి పొయ్యేటంత తీవ్రంగా వుంటుంది వర్ణన. అలాగే నాయకీ నాయకులు కాముక క్రీడల వర్ణనలు కూడా 'అతి'గా వర్ణించబడి, వివిధ బంధనాల దగ్గిర్నుంచీ విశదీకరించటం కూడా సర్వ సామాన్యంగా ఉండేది. మానవుల మొదలూ, దేవతల వరకూ యీ లైంగికానంద రీతులకు గురయ్యారు. వీటిని నేడు మనం పచ్చి బూతుగా అనక పోయినా, పురాతన సాహిత్యంలో శృంగారం ఎప్పుడని సున్నితంగా భావిస్తున్నాం. అలాటి సాహిత్యం నేడు రచించబడినట్లయితే, రచయితా, ప్రచురణ కర్తకూడా శిక్షార్హులౌతారు. ఐతే యీ సాహిత్యాన్ని చదివి ఆనందించటమనేది విరివిగా జరుగుతూనే వుంది. ఈ

పురాతన సాహిత్యంలోకూడా, అది ఎంత గొప్ప సాహిత్యంగా పరిగణించ బడినా, అతిగా శృంగారాన్ని వర్ణించిన పుస్తకాల మీద 'పండితులకు మాత్రం'అని అచ్చు గుద్ది, ఆ పచ్చి బూతును చలామణీ చేస్తూనే ఉన్నారు. సాహిత్య మీమాంస సంగతి అటుంచి, యీ రచనల ద్వారా పాఠకుడు పొందే కామోద్రిక్తతే వీటిపట్ల కుతూహలాన్ని రేపుతోందని అనాలి.

నీది కాని అనుభవం ద్వారా నీవు పొందే ఆనందమేమిటి ? అనుభవ మనేది కేవలం నీకు జరిగేది మాత్రమే కాదు. ప్రపంచంలో కని, విని నేర్చుకునే విషయాలు అనేకం. కనుక కథలోని పాత్రలు పొందే అనుభూతుల్ని విప్పి చెప్పి, పాఠకుని మనస్సుమీద బలంగా ప్రయోగింప జేయటం రచనా సామర్థ్యాన్ని తెలియ చెపుతుంది. సాధారణ మానవుని బలహీనతల్లో లైంగికంగా తేలిగ్గా ఉద్రిక్త పడటం ఒకటి కనుక, ఆ బలహీనతను ఆయుధంగా ఉపయోగించి రచయిత బహు జనాదరణను పొందగలుగు తున్నాడు. రచయితకు ఇదొక సులభోపాయంగానూ, పఠితకు తేలిగ్గా ఉద్రిక్తపడే సాధనంగానూ ఉపకరిస్తోంది.

నాయకీ నాయకుల కాముక క్రీడల్లో తానే వారి స్థానాల్లో ఉన్నట్లు ఊహించుకోవటం ద్వారా శారీరకంగా ఉద్రేకం కలుగుతోంది. కాస్సేపు యీ పాడు జీవితంలోంచి బైటపడి కవి వర్ణించే ఆ నదీ తీరాల్లో, పొదరిండ్లలో, యవ్వనంలో మిస మిస లాడే నాయకితోపాటే ఊహా ప్రపంచంలో తిరిగి, ఆమెను తానే అనుభవించినట్లు భావించి, సుఖ స్వప్నం కలిగించే ఆనందాతి రేకాన్ని పొందగలుగు తున్నాడు. మరి కొంతమంది ఇలాటి కథల్ని చదివి, లేదా విని, వీటికి సమానాంతరాలుగా ఉండే కథల్ని ఊహించుకొని, అందులో తాను నాయకుడుగానూ, ప్రస్తుతం తానెరిగిన సుందరీమణుల్లో ఒక యువతిని నాయకిగానూ ఊహించి, తనకు ఇష్టమైన విధంగా జీవితం గడపకున్నా, కనీసం స్వాప్నిక జగత్తులో నన్నా ఆనందించ గలుగుతున్నాడు. యవ్వనారంభంలో ప్రతి యువతీ యువకుడూ ఇలాటి విచిత్రాను భూతుల్ని పొందుతూ, 'విష్‌ఫుల్ థింకింగ్' కు గురవుతారు. అందుకనే కథలు రాద్దామని కుతూహల ముంచి, ప్రయత్నించే కుర్రకారు 'లీలా-మోహన్' కథల్లో నాయకుడూ, నాయికీ యీ ప్రపంచానికి సంబంధించని వారుగా ప్రవర్తించటాన్ని చూడొచ్చు.

ఇదంతా అసంభవమనీ, కనీసం ఆయా పాత్రలకూ, ఆ దేశకాల పరిస్థితులకూ సాధ్యపడినా, నేటి నిత్యజీవితానికి అందుబాటులో లేదనే విషయం స్పష్టంగా తెలిసి వున్నప్పటికీ, ఆ కాస్సేపూ వ్యక్తావ్యక్త గొంతు పిసిగి, అవ్యక్తావస్థలో స్వాప్నికాను భూతులలో గాలిలో తేలిపోయేందుకే పాఠకుడు ప్రయత్నిస్తాడు. అన్ని లలిత కళల్లోకి 'సెక్స్' తగినంతగా పాకింది. చలన చిత్రాల్లో శృంగార ఘట్టాలు, వారి చేష్టలూ, పాటలూ, చివరకు నాయకీ నాయకులు విస్వప్న రూపంలోనో దేవతలుగా తయారై, పెద్ద పెట్టింగుల మధ్య నృత్య విశేషాల ద్వారా, తమ ప్రణయాన్ని ప్రకటించటం, మొదలైన ఘట్టాలను చూసి నాగరికుల మనుగడే మనంకూడా ఎంతో ఆనందిస్తూనే వున్నాం. ఐతే ఇది బూరుకు బురకా తొడిగి, నీతి అనబడే దాన్ని, లేదా నీతిగా భావించబడే దాన్ని, భంగపరచకుండా చట్టాల్ని అతిక్రమించకుండా, 'కళ' కింద చలామణి అవుతోంది. ఈ ఘట్టాల్ని తొలిగించి, కేవలం మేధస్సుకు పని కలిగించే ఉత్తమ చిత్రాన్ని ఎవరైనా సాహసించి తయారు చేస్తే, వారి గతి ఏమౌతుందో మనకు తెలియుండి కాదు.

ఐతే యీ చిత్రాలను సామాన్య ప్రజానీకమే మెచ్చుకుంటోందనీ, తగినంత చదువు సంధ్యలూ, సంస్కారమూ ఉన్న వారు మెచ్చుకోవటం లేదనీ అనుకోవటం పొరపాటు. మన సంస్కారం ఎంత ఉన్నత స్థాయికి పోయినా, దాని వేళ్లు జీవశాస్త్రానికి సంబంధించిన భూమిలోనే ఉన్నవనే సంగతి మరిచి పోకూడదు. మన నాగరికతా, సంస్కృతీ సైకి పొంగకుండానూ, మానవుని నగ్నస్వరూపం బైట పడకుండానూ, కాపాడేవి మాత్రమే కాని, అతని సహజ గుణగణాలను రూపుమాపేవి కావు. ఉదాహరణకు—ఒక సుందరి కనిపించినట్లయితే ఆమె మీదికి మనసు పోవటం సహజం. ఐతే ఆ ఉద్రేకాన్ని తొక్కి పట్టుకొని, ఎదుర్కొని, జయించటమనేది మన సంస్కృతి మన కిచ్చిన రక్షణ. సౌందర్యానికి చలించకుండా ఉండటాన్ని మనం కోరినట్లయితే, మనలోని సజీవతే నాశనమైన దనుకోవాల్సి వుంటుంది.

కనుక పాఠకుని 'ఇంటరెస్ట్' కు తోడుగా బూరను సమపాళంగానూ, చాలా సున్నితంగానూ కళలో కలపట మనేది జరుగుతూనే వుంది.

మానవత్వానికి చెందిన వివిధోద్రేకాలలో లైంగికోద్రేకాలక్కూడా ప్రధానమైన స్థానం ఉండి ఉండటంవల్ల, జీవిత చిత్రణకు ఆయా అనుభూతులు కూడా కళాకారునికి సాధనాలుగా ఉంటున్నవి. ఐతే ఫీటిని ఎంత వరకూ దుర్వినియోగం చేయటం జరిగిందీ, ఒక వేళ అలాచేసినా సమాజంనుంచీ, చట్టాలనుంచీ తప్పించుకొని తిరగటం జరిగిం దనేది వేరొక ప్రశ్న.

మనస్తత్వవేత్తలు చేసిన పరిశోధనల్లో స్త్రీ పురుషులు వివిధ జీవిత రంగాలలో పని చేస్తూ బూతుసాహిత్యాన్ని ఎలా ఆనందిస్తున్నారో చూద్దాం: ముఖ్యంగా బూతు సాహిత్యం ద్వారా పొందే కామోద్రిక్తత కొరకే ఆశపడే వారిలో - సాధారణ జీవితాన్ని గడపనివారు అధికులు. ఉదాహరణగా - బ్రహ్మచారులు, యవ్వనదశారంభంలో ఉన్నవారు, విడాకులుపొందినవారు, సంసారులుగా ఉన్నా సంసార సౌఖ్యాన్ని పొందలేక పోతున్నవారు, శారీరకంగానూ, మానసికంగానూ ఉన్న లోపాలవల్ల దాంపత్య నుంచే భయపడి దూరదూరంగా తప్పించుకొని తిరిగేవారు, చాలా కాలంగా ఇంటికి దూరాన ఉన్నవారు, చిలిపితనంగా ప్రవర్తించాలనీ, అల్లరి చేయాలనీ కుతూహల పడేవారు, వయసు మళ్ళినా లైంగికోద్రేకాల్ని కృత్రిమంగా నన్నా పొందుదామని ప్రయత్నించేవారూ, నపుంసకులు, ప్రతిదాన్నీ తీవ్రంగా విమర్శించి, ప్రపంచమంతా పాపభూయిష్టమని చాటుతూ, తామే పెద్ద మనుషులమన్నట్లు ప్రవర్తించేవారూ, చిత్రమైన మనోప్రవృత్తిని ప్రదర్శించేవారు - ఇలాటి జనాభా తేలింది.

కాని బూతు కథలకు చలించకుండా ఉండేవారు సర్వసామాన్యంగా దొరక్క పోవొచ్చుకాని, అతిగా చెవి కోసుకునేవారిలోనే ఎదో లోపం ఉండి ఉంటుందనేది మనస్తత్వవేత్తలు చెప్పగలిగే విషయం. సాధారణమైన దాంపత్య జీవితాన్ని గడుపుతూ, శారీరకంగానూ మానసికంగానూ ఆరోగ్యవంతులైనవారు బూతు సాహిత్యం పట్ల అంత కుతూహలం చూపకుండటం, అథవా ఆనందించినా మైమరిచేట్లు చలించకుండటం జరుగుతోంది. అలాటి కథ వింటే అందరితోపాటు 'అతను' ఆనందించి, నవ్వినా, దాన్ని గూర్చి తీవ్రంగా ఆలోచించి, సమానాంతరంగా మరికొన్ని కథల్ని ఊహించుకొని మనశ్శాంతివి కోల్పోడు. అందుకనే ఇలాటి వ్యక్తులు వారు చదివిన, విన్న కథల్ని అప్పుడే మరిచిపోతారు; వాటిని తిరిగి చెప్పలేని స్థితిలో ఉంటారు.

ఐతే ఇలాటి వ్యక్తులకు జ్ఞాపకశక్తి తక్కువనుకోవటం శుద్ధ పొర పాటు. వారు ఆ కథలపట్ల ఎక్కువ ఆసక్తి చూపరు; వాటిని తిరిగి తిరిగి జ్ఞాపకం చేసుకునే శ్రమ తీసుకోరు.

బూతు సాహిత్యమంటే చెవి కోసుకొనే మరో రకం వ్యక్తులు ఆయా కథల్ని తిరిగి తిరిగి జ్ఞాపకం చేసుకుంటూ, ఇతరులకు చెపుతూ, జ్ఞాపకం ఉండవేమోనని నోట్ బుక్‌లో రాసుకోవటం కూడా కద్దు. ఈ వ్యక్తుల్లో ఉన్న లోపమేమంటే-వారి లైంగికోద్రేకాలకు విడుదల అవసరం. ఆ విడు దలకు యీ సాహిత్యం కొంతవరకూ సహాయపడుతుంది. తాను పొందలేని సౌఖ్యాలను, ఇతరులు పొందుతూండటం జుగుప్సాకరంగా ఉన్నా, సాహి త్యంలోనిపాత్రల్లోకి తనమనస్సును లీనంచేసి ఆఅనుభూతులు తనవేనన్నట్లు ద్వితీయ స్థితిలోని అనుభూతిద్వారా కొంత 'రిలీఫ్'ను పొందుతున్నాడు.

ఇలాటి రిలీఫే తనకు అప్పుడప్పుడు అవసరం కనుక, అయా కథల్ని జాగర్త చేసుకొని, అడపా దడపా జ్ఞాపకం చేసుకుంటున్నాడు. ఈ కథల్ని చెప్పటం, అందర్నీ నవ్వించి, ఆనందింప చేయటంలో ప్రసిద్ధి కెక్కిన వారున్నారు; కొంతమంది యీ పేరు సంపాయించేందుకూడా బూతు కథాసాహిత్య పారాయణను పనిగా పెట్టుకోవటం కద్దు. మరి కొంత మంది యీ కథల్ని తమ ప్రియురాలికి చెప్పటం ద్వారా తాము కామోద్రిక్తతను పొందుతూ, ఆమెలోకూడా భావసంచలనాన్ని కలిగించేందుకు ప్రయత్ని స్తున్నారు. ఇలాటివారు స్త్రీని వశపరుచుకునేందుకు బూతు కథల్ని ఆయు ధంగా ఉపయోగించి నెగ్గగలుగుతున్నామని చెపుతున్నారు. ఉద్రేకాలను రెచ్చగొట్టేందుకే యీ కథలు ప్రసిద్ధి కెక్కినవి కనుక, వాటిని తమ ప్రయో జనం కొరకు ఉపయోగించటం జరుగుతూనే వుంది.

ఐతే మరి కొంత మంది యీ బూతు కథలపట్ల అయిష్టతను ప్రదర్శి స్తున్నారు. వారికీ కథలు జుగుప్సను కలుగజేస్తవి. ఈ కథల వెనుక దాగిన నీచాభిరుచుల్ని, ప్రయోజనాన్నీ అర్థం చేసుకో గలిగిన వారికి వీటిపట్ల కుతూహలం ఉండదు.

బూతు కథలపట్ల తమ అభిప్రాయాలు ఎలా వుంటవోచేసిన నమూనా పరిశోధనలు యీ క్రింది విధంగా ఉన్నవి:

సంస్కారంలోనూ, చాలా సున్నితమైన సాస్యధోరణిలోనూ ఉన్న బూతు కథలపట్ల కుతూహలం చూపేవారు, నూటికి 26 మంది.

పచ్చి బూతు కథలపట్ల కొద్ది కుతూహలం చూపినవారు నూటికి, 38 మంది.

పచ్చి బూతు కథలంటే చెవి కోసుకునేవారు నూటికి, 21 మంది.

పరమ బూతు కథలను విని, మననంచేసుకుంటూ, మరిచిపోకుండా రాసుకుంటూ, సందర్భపడినప్పుడల్లా చెప్పేందుకు కుతూహలపడేవారు, నూటికి 15 మంది.

బూతు కథల పట్ల స్త్రీలు ఎలాటి కుతూహలం చూపుతారనే విషయంలో సరైన పరిశోధనలు జరగలేదు; ఐతే వారు దాంపత్య జీవితంపట్ల చూపే కుతూహలమూ, ముఖ్యంగా వయస్సునుబట్టి తరగతుల వారీగా ఏర్పడుతారని చెప్పవొచ్చు. ముఖ్యంగా యవ్వన దశారంభంలో ఉన్న ఆడపిల్లలు, చాటుగా బూతు కథల్ని చెప్పకొని ఆనందించటం జరుగుతోంది. పచ్చి బూతుపట్ల వారు చెవికోసుకుంటూ, కథల్ని చాటు మాటుగా ప్రచారం చేసుకోవటంలో యెంతో ప్రజ్ఞను చూపుతారు. ఐతే యీస్థితిలో నుంచి ఆడపిల్ల త్వరలోనే బైటపడుతుంది. తన అభిరుచులు దిగజారిపోతున్నవని తెలుసుకొని జాగర్తపడి మంచినీ, మర్యాదనూ సంపాయించేందుకు ప్రయత్నిస్తుంది. పొరపాటున ఏ యువకుడైనా తన యీ కుతూహలాన్ని గమనిస్తే, దాన్నే ఆయుధంగా తనను వశపరుచుకొని, నీచ పరుస్తాడనే భయంతో ఆమె జాగర్త పడుతుంది.

ఇల్లాళ్ళల్లో మధ్య వయస్కులైన వారు తమలో తాము చాటుగా బూతు కథల్ని చెప్పకొని ఆనందించి నవ్వుకొని కాలక్షేపం చేయటం కద్దు. వీరు తమ భర్తలకు యీ కథల్ని సర్వసామాన్యంగా చెప్పరు. వీరికి నిజంగానే ఇలాటి కథల్ని వినాలనే కుతూహలం ఉన్నా, భర్త చెప్ప నారంభిస్తే, కోప్పడటం, చిర్రు బుర్రు లాడటం, అయిష్టతను నటించి 'సిగ్గు లేక పోతే సరి!' అని విసుక్కోవటం చేస్తారు. నిజానికి మధ్య వయస్కులు కూడా చాలాకాలంగా యీ కథలపట్ల ఆపేక్ష చూపరు. పోతే ముట్లెండి పోయి, దాంపత్యానికి పనికిరామనీ, తాము ముసలి వాళ్ళమై పొయ్యామనుకునే స్త్రీలు,చాలా కాలం వరకూ, తమలో తాము అనేక బూతు కథల్ని చెప్పకొని ఆనందించటం జరుగుతూ వుంటుంది.

మరీ పచ్చి బూతుగానూ, వినరాని మాటల్తో అల్లబడే కథలంటే చెవి కోసుకునే వారు, నరాల బలహీనతతో, వక్ర మార్గాన పడే లైంగిక జీవిత పరిహద్దుల్లో సంచరిస్తున్నారనే చెప్పాలి.

అమెరికన్ వైద్య సంఘానికి సంబంధించిన పత్రికలో ఒకానొక సుప్రసిద్ధ శాస్త్రకారుడు - బూతు కథా సాహిత్యంపట్ల కుతూహలం చూపి, ఆనందించటం వల్ల మేలుకల్గు తోందని వాదించాడు. ముఖ్యంగా నిత్య జీవితంలో లభించని రత్యానందం తాలూకు భారాన్ని యీ కథల సారాంశం చాలా వరకు తగ్గించి వేయగలుగుతోంది. ఐతే యీ వాదన అందరి పట్లా ఒకే విధంగా ఉంటుందని చెప్పలేము. ఎందుకంటే కథ చదవటం వేరూ, దాని సారాంశాన్ని గ్రహించి, దాని నుంచి నీతి, లేదా అవినీతిని నిర్ణయించుకొని ఆచరించటం వేరూను.

ఉదాహరణగా—దేవదాసు చదివి, నిత్య జీవితంలోని బాధల్ని మరిచి, పొయ్యేందుకు తాగటం మంచిదని తనకు తాను నిర్ణయించుకొని అమలు జరిపిన వారున్నారు. దేవదాసు మీది సానుభూతి లాటిది తమకూ లభ్యమౌతుందనీ, కనీసం తమకు తామా సానుభూతిని చూపుకోగలమనీ వారి నమ్మకం. ఐతే రచయిత, తన పాతకుడు తాగుబోతుగా మారుతాడని కనీసం ఊహించైనా ఉండడు; నిజానికి ఇది రచనలోని లోపం కాదు - పాతకుని మనస్తత్వంలోని లోపం మాత్రమే!

బూతు సాహిత్యం, బూతుగానూ అవినీతిగానూ ధ్వనించ కుండా ఉండేందుకు గాను, రచయితలు వేసిన బురఖాల రహస్యం కాస్త తెలివిగా ఆలోచిస్తే తెలుస్తుంది. ఉదాహరణగా మదన కామరాజు కథలు, శుక సప్తతి కథలు-మొదలైనవి, ఇల్లాలిని వ్యభిచరించకుండా కాపాడేనిమిత్తం చెప్పిన కథలల్లే అల్లి—ఆ కథల్లోని నాయకి యెంత తెలివిగలదో, వ్యభిచరించినా గొంతు మీదికి రాకుండా యెలా తప్పించుకుందో విప్పి చెపుతున్నవి. యీ కథల్లో వ్యభిచరించమనే అవినీతి లేదనే వాదనా వుంది; కాని వ్యభిచరించినా తెలివిగా తప్పించుకోమనే ఆదేశమూ ఉంది. యీ రెంటినీ లెక్క చేయని వారికి శారీరకంగా కలిగే ఉద్రేకమన్నా వుంది!

కనుక బూతు కథల్లోని నీతినీ అవినీతినీ గూర్చి చర్చించటం ద్వారా తేలదు; అది ఆయా పఠితలమీద చూపే పలుకుబడిని బట్టి ఉంటుంది. ఒకే కథ ఒక పఠితను అవినీతి గానూ, మరొకర్ని నీతిగానూ ప్రవర్తించేట్లు చేయగలదు.

బూతు కథల ద్వారా పొందే ఉద్రేకాలను వైద్యధోరణిలోకూడా ఉపయోగించుకోవచ్చును. ఉదాహరణగా మానసిక నపుంసకత్వానికి ఈ రకం సాహిత్యం అమోఘంగా పనిచేస్తుంది. పడకటింటిలోని శృంగార రసపూరితాలైన బొమ్మలవలెనే, యీ సాహిత్యంకూడా దాంపత్యం పట్ల కొత్త ఉద్రేకాలను రేపగలుగుతుంది. యవ్వనారంభంలో విన్న పచ్చి బూతు

కథల్ని, కొద్ది సంవత్సరాల తరువాత జ్ఞాపకం చేసుకున్నా, లేదా విన్నా, చాలా జుగుప్సాకరంగా ఉంటవి. అంటే వయసు వొచ్చిన కొద్దీ మన సత్వం కళాపూరితమైన సాహిత్యంవైపు దానంతటదే మళ్ళుతుంది. కథలోని బూతుకన్న వాకచక్యాన్నీ, హాస్యాన్నీ ఆనందించటం ఆరోగ్య కరమైన లక్షణం.

పురాతన కాలంనుంచీ బూతు సాహిత్యం ప్రచారంలోనే ఉన్నది. పురాతన శిల్పాలలోని నగ్న దృశ్యాలూ, బంధన విశేషాలూ మొదలైనవి 'బూతు' నిత్య జీవితానికి కొంత అవసరమనే భావాన్ని వెల్లడిస్తున్నవి. పల్లెటూళ్ళల్లోని అమాయక ప్రజలు, బూతు కథల్ని చెప్పుకునేందుకు సిగ్గు పడరు. సిగ్గుపడట మనేది నాగరికుల్లోనే చూస్తాం. వారు సాధారణ ధోరణి లోనే ఆ బూతును స్వీకరిస్తారు. చివరకు మహారాజులు సైతం విదూషకుల ద్వారా అనేక బూతు కథల్ని విని ఆనందించిన దృష్టాంతరాలు చరిత్ర నిండా కనిపిస్తవి. ఫ్రెంచ్ చక్రవర్తి 14-వ లూయీ, బూతు కథలంటే చెవికోసుకునే వాడట; ఐతే జుగుప్సారంగా ఉండే ఘట్టాలను ఎవగించు కొనేవాడట.

కథలద్వారా లైంగికోద్రేకం కలగటం కళాహీనత అవుతుందా-అనేది పెద్ద ప్రశ్న. సాహిత్య ప్రయోజనంలో నేమి, జీవితంలో నేమి ఉద్రేకాలు-అవి ఏరకమయినప్పటికీ-కలగనట్లయితే, జీవశాస్త్ర రీత్యా చాలా పెద్ద లోపాలే ఉన్నవనేది సత్యం. ఉదాహరణకు-ఒక కథ చదివి కన్నీరు కార్చటం, ఒకానొక తీవ్రమయిన ఉద్రేకానికి గురవటమే కదా! అలాటి కథను మెచ్చుకుంటూ, కామోద్రేకం కలిగే కథను ఎవగించుకోవటం, కేవలం తన అభిరుచి గొప్పదని చాటుకునేందుకా, లేక నిజంగానే అంతా అనేది విచారణీయం. ఉద్రేకరహితంగా ఉండాలంటే, ఆ సాహిత్యం తన ప్రభావాన్ని పాఠకునిమీద చూపలేదనే అర్థం. ఉద్రేక పూరితంగా ఉండే సాహిత్యంలోకూడా, అది కేవలం ఉద్రేకాన్నే ప్రయోజనంగా ఆశించకుండా ఉండి, ఆఉద్రేకం సామాన్య పాఠకుడికి సమపాలుగా ఉండటం అవసరం.

అందుకనే 'పూపు చెట్టుకు స్త్రీ రహస్యాంగం ఐనప్పటికీ, దాన్ని అలాటి నీచదృష్టితో మనం చూడటం లేదు. దాన్ని వాసన చూడటం, దాంతో అలంకరణలు చేసుకోవటం, చివరకు పవిత్రంగా భావించే దేవతా విగ్రహాలను పూజించటం కూడా చేస్తూనే ఉన్నాం. అంత మాత్రం చేత అది చెట్టుతాలూకు సెక్సు అంగం కాకపోనూ లేదు. భేదమల్లా మనం దాన్ని చూసే దృష్టిలోనే! కనుక ఉద్రేకాలు ఉండకూడ దనటం కన్న, ఆ ఉద్రేకాలకు బానిసలు కాకుండా కాపాడుకునే సంస్కృతిని సాధించటం అవసరం' అన్నాడొక సుప్రసిద్ధ శాస్త్రకారుడు. ❀

వార్తాప్రపంచం

మార్గరెట్ రాకుమారితో ప్రణయ సన్నివేశాలు జరిగినవనే ప్రచారంతో ప్రసిద్ధి కెక్కిన టౌన్‌సెన్డ్ తన ప్రపంచ పర్యటనలో స్త్రీల అందచందాల్ని గూర్చిన అభిప్రాయాల్ని యీ విధంగా వెల్లడించాడు: ఇండియన్ స్త్రీల అందం అద్వితీయమైనది; వారి తరువాత సయామ్ స్త్రీలు, యూరపియన్ వస్త్రధారణతో ఉండినట్లయితే అంద గత్తెలుగా ఉంటారు. సింగపూర్, మలయా సౌందర్యవతులు తనను ఆకర్షించ లేక పొయ్యారని ఆయన అన్నాడు.

0 0 0 0

ఫంగాల్ అనే 24-ఏళ్ళ ఆస్ట్రియన్ యువతి, విమానంలో ప్రయాణం చేస్తుండగా ఒక ఆడపిల్లను కన్నది. విమానం జర్మనీలోని లింబర్గ్ మీదుగా 15,000 అడుగుల ఎత్తున ఎగురుతూన్నప్పుడు యీ సంఘటన జరిగింది.

ఈ పుట్టిన బిడ్డకు 21-వ సంవత్సరంలో మూడు దేశాల్లో పౌరసత్వం లభిస్తుంది. ఆమె తల్లి దండ్రులు ఆస్ట్రియన్లు కనుక ఆస్ట్రియాలోనూ, జర్మనీ మీదుగా ఎగురుతూండగా ఆమె జన్మించింది కనుక జర్మనీలోనూ, ఆ విమానం ఇజ్రయిల్‌కు సంబంధించింది కనుక ఇజ్రయిల్‌లోనూ ఆమెకు పౌరసత్వం ఉండగలదు.

0 0 0 0

1957 ఏప్రిల్ 1-వ తేదీ నుంచి, జపాన్‌లో వ్యభిచారం చట్ట సమ్మతంకాదు; ఐతే యీ వృత్తిలోవున్న 60,000 మందినీ ఎదుర్కొనే సమస్యల పరిష్కారాన్ని గూర్చి ప్రభుత్వం ఎలాంటి ఏర్పాట్లూ చేయటం లేదు.

రెండో ప్రపంచ యుద్ధానంతరం కొన్ని మహిళా సమాజాలు స్త్రీల హక్కుల కోసం పోరాడుతూ, పతనమై పోయిన కొద్ది మంది స్త్రీలకు చేయూతనిస్తూ వొచ్చినవి. హోటళ్ళలో నియమించబడిన స్త్రీలు మంచి

వృత్తిలో ఉన్నట్లు భావించబడి, వారిని గౌరవంగా చూడాలని యీ మహిళా సమాజాలు ఆలజడులు చేస్తూన్నవి.

0 0 0 0

పాల్‌రుబెకా అనే ఒకానొక పోలిష్ కర్షకురాలు గత 22 సం. లుగా దాదాపు మూర్ఛలోనేఉండి, మొన్నీ మధ్యనే తన 47-వ ఏట మరణించింది. ఈ 22 సం.లూ ఆమె జీవన్మరణాల మధ్య పోరాడుతూనే వుంది. పాలలో ముంచిన రొట్టి ముక్కల మీదనే ఇన్నాళ్లూ ఆమె బతికింది. చని పొయ్యే ముందు మాత్రమే ఆమెకు బాగా తెలివి వొచ్చి, తన ఆత్మీయుల్ని గుర్తించగలిగింది. మూడు వారాలపాటు ఆమె వ్యక్తావస్థలో ఉన్నది కాని చాలా నీరసంగా వుంది. 'నేను నిన్ననే కదా నిద్ర పోసాగింది.' అన్నదామె. 1925 లో ఆమె నిద్రకు ఉపక్రమించి 5 నెలలు తరువాత మేలుకొన్నది. తిరిగి నిద్రపోతూ 1957 లో మాత్రమే మేల్కొన్నది. అనేకసార్లు వ్యక్తావస్థలోకి వొచ్చే సూచనలు జరిగినప్పటికీ, తన చుట్టూ జరిగే దానికి ఆమె రీయాక్ట్ కాలేదు.

0 0 0 0

మార్చ్ మధ్యవారంలో చైనాలో గర్భనిరోధాన్ని గూర్చిన ప్రచారం తాలూకు పెద్ద ఎగ్జిబిషన్ తెరవబడుతోంది. అనేక గర్భనిరోధక సాధనాలను గూర్చిన వివరాలూ, ముఖ్యంగా ప్రజల్లోని మూఢ నమ్మకాల్ని రూపుమాపి, దేశంలో అర్థం లేకుండా పెరిగే జనాభాను అరికట్టేందుకు అవసరమయిన విజ్ఞానాన్ని ప్రసారం చేయటమే ఈ ఎగ్జిబిషన్ ఉద్దేశ్యం.

3-సం. ల క్రితం తీసుకున్న జనాభా లెక్కల్నిబట్టి చైనాలో 58 కోట్ల ప్రజలున్నారు. ప్రపంచంలోని మరే దేశంలోనూ ఇంత జనాభా లేదు. సరాసరిన నెలకు 10 లక్షల శిశువులు జన్మిస్తున్నారు.

ఈ ఎగ్జిబిషన్‌లో ప్రజలకు అందుబాటులో ఉండే అనేక పుస్తకాలూ, సాధనాలూ దొరుకుతవి; అవసరమయిన చిత్రాలు కూడా ప్రదర్శించబడుతవి. ఇలాటి ఎగ్జిబిషన్‌లు చైనాలోని ఇతర పట్టణాల్లోకూడా జరుపబడుతవి.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని మూల మూలకూ పాకించేందుకు గాను కొంతమందికి తరిఫీదిచ్చి తీవ్రంగా కృషిచేయాలని చైనా ప్రభుత్వ ఆరోగ్య శాఖ నిర్ణయించింది.

తమాషా ఏమంటే మార్క్సిజం జనాభా పెరుగుదలను అరికట్టే సాధనాలను ఉపయోగించటాన్ని నిరసించి, మాల్‌థూషియన్ సిద్ధాంతాలను తెగనాడింది. అతే ఒక పక్క, జనాభా విపరీతంగా పెరిగిపోతుంటే మార్క్స్ సిద్ధాంతాలను కూడా అతిక్రమించక తప్పని పరిస్థితులు ఏర్పడినవి.

0 0 0 0

త్వరగానూ, కాస్త చౌకగానూ విడాకుల్ని పొందేందుకు వీలుగా ఉండేట్లు చట్టాల్ని సవరించేందుకు రష్యాలో నిర్ణయించబడింది. ప్రస్తుతం వున్న చట్టాలు కుటుంబ సంబంధాలను బలపరిచేందుకు ఉపయోగపడటంలేదు. నేడు విడాకులు పొందేందుకు సాధారణ రష్యన్ రెండు నెలల జీతాన్ని వెచ్చించవలసి వస్తోంది.

వివాహం కాకుండానే మాతృత్వాన్ని పొందిన స్త్రీ తన బిడ్డ తండ్రి ఫలానా అని చెప్పకునేందుకు వీల్లేదు; చివరకు కోర్టుకూడా అలాటి నిందితుని ఏమీ చేయలేదు. కొత్త చట్టాల ద్వారా గర్భధారణకు కారకుడైన వానికి కొంత బాధ్యత నివ్వటం, కనీసం కొంత పరిహారాన్ని నిర్భాగ్యురాలికి ఇప్పించటం సాధ్యపడవొచ్చు.

0 0 0 0

కైరో కోర్టు క్రిస్టియన్ దంపతుల విడాకుల కేసులో భార్య ఉదు వ్యాధి గ్రస్తత, కుదరనిది కాదు కనుక, విడాకులు కోరదగింది కాదని నిర్ణయించింది.

0 0 0 0

పక్వదశకు రాకుండానే పటా అనేక ఫలాలు నేల రాలి పాడై పోవటం వల్ల ఎంతో నష్టం రావటమనేది నునం ఎరిగిన విషయమే! పక్వం కాకుండానే పండు లేదా కాయ దానంతటదే ఎందుకు రాలిపోతుంది ? పండు కొమ్మను అంటి పెట్టుకొని ఉండే తావులో వెండు బిరడాను పోలిన ఒక పొర లేకుండటమే కారణం.

★

కోల్పోయే యవ్వనం

మానవ జీవితంలో యవ్వనం అతి విలువైనదిగానూ, తాను నిజంగానే సౌఖ్యపడే కాలంగానూ, కలకాలంగా గుర్తించ బడింది. యవ్వనంలో తాను ఒకరిమీద ఆధార పడనవసరం లేదు; యవ్వన సౌఖ్యాలన్నీ తనకు అందుబాటులో ఉంటవి. తన ఆజ్ఞలకు కట్టుబడి సంసారం సాగుతుంది. కనుక దాన్ని కోల్పోవటమంటే ప్రాణాంతకమైన సమస్యగా స్ఫురిస్తుంది. ఎలాగైనా మరి కొంతకాలం పాటు యవ్వనం దిగజారకుండా జాగర్త పడేందుకు నానా అవస్థాపడటం సహజం.

అనేక మంది మధ్య వయస్కులు, తాము యవ్వన దశనుంచి, వార్ధక్య దశకు మారుతున్నామనే సందేహం కలగగానే తలక్కిందులై పోయినట్లే బాధపడుతూంటారు. వార్ధక్యం ఆవరించటమంటే శారీరకంగా బలాతిశయాలను పోగొట్టు కోవటమేగాక, మానసికంగా ఎంతో ఆందోళన, తాను మూర్ఖునివలె ప్రవర్తించటం జరుగుతుందనీ, తాను మరి పనికిరాని వాడుగా తయారవుతాననే బాధ కలుగుతుంది. ఐతే నిజంగా కలిగే మార్పులు వేరూ, ఆతను భావించుకొనీ, అనేక కట్టు కథల్నినమ్మీ పొందే ఆందోళన వేరూను. ఏది ఎంతవరకూ నిజమనేది యీ వ్యాసంలో చర్చించుదాం :

పురుషుడు

పురుషుడు తన పురుషత్వం పోతోందనీ, లేదా దిగజారుతోందనీ తెలుసుకోగానే, గొప్ప అవమానాన్ని ఎదుర్కొంటున్నట్లు బాధపడతాడు.

ఈ తెలుసుకోవటమనేదే ఒక గొప్ప రహస్యం. యెందుకంటే చాలా మంది మధ్య వయస్కులు, నిజంగానే తమ యవ్వన దశ దాటి పోతూన్నప్పటికీ, దాన్ని గూర్చి ఆలోచించరు; అసలు తమకు తెలియకుండానే ఆ మార్పు జరిగిపోతుంది. తీరా తెలుసుకున్నాక, అది సహజమేనని తమను తాము సంబాళించుకుంటారు. వారి జీవిత విధానం యీ సహజమైన మార్పువల్ల తలక్రిందు లయ్యేదిగా ఉండదు.

మరి కొంతమంది మధ్య వయస్కులు, నిజంగానే వారి దాంపత్యంలో ఎలాటి మార్పు లేనప్పటికీ, ఎక్కడ పై బడుతూన్నని కనుక, తమ పురుషత్వం సన్నగిల్లు తోందనే, ఆలోచనలతో కుంగి పోసాగుతారు. శారీరకమైన మార్పులకన్న, మానసికమైనవి నిజంగానే ముసలితనాన్ని తరుముకొని వొస్తవి. కనుక రాక తప్పని యీ మార్పు రూపురేఖలు ఎలా ఉంటవో విశదంగా తెలుసుకుంటే, ఉపాయంగా, దీన్నుంచి ఆందోళన పడకుండా, తనను తాను కాపాడుకోవటం ఎలాగో అర్థమవగలదు.

మధ్య వయస్కుని ఎదుర్కొనే యీ మార్పును రెండు ముఖ్య భాగాలుగా విడదీయవొచ్చు: అరుదుగా వొచ్చే ఎండో క్రైన్ గ్రంధుల్లో వొచ్చే మార్పు. సర్వసామాన్యంగా వొచ్చి పడే మానసికమైన, ఉద్రిక్త పూర్వకమైన మార్పు. సాధారణంగా యీ రెంటి గుణాలూ ఒకే మాదిరిగా వున్నప్పటికీ, జాగ్రత్తగా పరిశీలించినట్లయితే గొప్ప భేదం ఉన్నదని అర్థమౌతుంది. ఎండో క్రైన్ గ్రంధుల ద్వారా వొచ్చే మార్పులో, ఆ గ్రంధులు సరిగా పని చేయనందువల్ల, పురుష హార్మోను తగినంతగా సరఫరా గాక, పురుషత్వం సన్నగిల్లు తుంది. మానసికమైన మార్పులో—ఎండో క్రైన్ గ్రంధులు ఆరోగ్యకరంగా ఉన్నప్పటికీ, మానసికవేదన నిజంగానే తన యవ్వనం దిగజారిందనే నమ్మకాన్ని కలిగించటంవల్ల, పురుషత్వం పోయిందని భయపెట్టి, విజయాన్ని సాధిస్తుంది.

ఎండోక్రైన్ గ్రంధులు చెడినవని స్థూలంగా తెలుసుకునేందుకు బీజాలలో తగినన్ని వీర్యకణాలు తయారు కాకుండటం. ఐతే ఎండోక్రైన్ గ్రంధులు, అనేక గ్రంధుల కూటమిగా ఉండి, అతిసున్నితమైన సూత్రాల మీద పనిచేస్తున్నవి! వీటిల్లో ఏ ఒక్క గ్రంధి సరిగా పనిచేయక పోయినా, మొత్తం గ్రంధులన్నీ మొండికేసినట్లే కనిపిస్తుంది. ఏ గ్రంధి

లోపమో తెలుసుకొని, తగిన చికిత్సను తీసుకోవటం ఒక్కటే మార్గం. ఏ గ్రంధి సరిగా పని చేయకపోయినా, శరీరానికి అతి ముఖ్యమైన గ్రంధుల మీద దెబ్బతీస్తుంది; ఉదాహరణగా అంత ముఖ్యం కాని గ్రంధి చెడినప్పటికీ, అతి ముఖ్యమైన ఏ పిట్యూటరి గ్రంధిలోనో గొప్ప లోపం బయట పడుతుంది. ఫలితంగా మధ్య వయస్కుడు హఠాత్తుగా ముసలివాడై పోయినట్లూ, భయానకంగా ఆరోగ్యం చెడిపోయినట్లూ బాధపడతాడు.

ఈ మార్పులు ఎలా ఉండగలవో చూద్దాం: అతను మధ్య వయస్కుడు. హఠాత్తుగా ముసలితనం విరుచుకొని మీద పడినట్లు కుంగిపోసాగాడు. నాలుగు నెలలుగా తన ఆరోగ్యంలో విపత్కరమైన మార్పులెన్నో రావటాన్ని గమనించాడు. అద్దంలో ముఖం చూసుకుంటే ఆందోళన స్పష్టంగా తన రేఖల్ని దిద్దుకున్నది. మానసికంగా ఎంతో తికమక పడుతున్నాడు; పరాకూ, చిరాకూ అధికమైంది. జీవితం నిస్సారంగానూ, భారంగానూ తోస్తోంది. సన్నగా తలనెప్పివొస్తుంది. దైనందిన జీవితంలో

నవే చదవండి !

దాసుగారి డిటెక్టివ్ నవలలు

1. కాంతం-కనకం
2. దెయ్యాలదిబ్బ
3. నడిచిపోయిన శవం
4. మరుపురాని మగువ
5. మాయమైన మనిషి
6. సాలెగూడు
7. పులిగోరు
8. సుడిగుండం
9. డొంకలో శవం
10. కాళరాత్రి
11. యమపాశం
12. మొసలి కన్నీరు

శాస్త్రీయమైన నేర పరిశోధన తెలుసుకొనగోరే వారందరూ ఈ పుస్తకాలు చదవండి. అతర్షణీయమైన ముఖచిత్రాలు

ఒక్కొదాని వెల0-8-0. ఏజెంట్లకు 25 పర్సెంటు కమీషను.

జ్యోతి కార్యాలయం, మద్రాసు-17.

ఏదో విధంగా తన పనుల్ని చేసుకుంటూ ఉన్నప్పటికీ, అంతా యాంత్రికంగా జరుగుతూన్నట్లే భావించవలసి వొస్తోంది. బరువును కోల్పోతున్నాడు. చాలా బలహీనంగానూ, మగతగానూ ఉంటోంది. తనకు తెలియకుండానే చేతులు వొణుకుతున్నవి. శరీరంలో నుంచి ఉష్ణప్రవాహాలు అతి వేగంగా ప్రవహిస్తూ, శరీరాన్ని అలసిట్టుచేసి, అనవసరంగా చెమట పట్టేట్లు చేస్తున్నవి. ఉండి, ఉండి, గుండె అతి వేగంగా కొట్టుకోవటాన్ని తానే స్వయంగా వినగలుగుతున్నాడు.

ఈ స్థితిలో అతను జీవితంలో అనేక కథల్ని తలుచుకొని వొణికిపొయ్యాడు. హఠాత్తుగా గుండె ఆగిపోవొచ్చు; లేదా తాను జీవితంలో యెందుకూ పనికిరాకుండా ఏ పక్షవాత రోగిగానో తయారవ వొచ్చు. మానసికంగా అతను నిజంగానే కొరగాని వాడుగా తయారవుతున్నాడు.

చివరకు కుటుంబ వైద్యుని సంప్రదించాడు. ఆ వైద్యుడు చాలా శ్రద్ధగా అంతా విన్నాడు; నిశితంగా అతన్ని పరీక్షించాడు. ప్రొస్టేట్ గ్రంధి ఆరోగ్యకరంగానే ఉన్నదని తెల్సుకున్నాడు. మానసికంగా 'అతను' చాలా ఆరోగ్యంగానే ఉంటున్నాడు కనుక, శారీరకంగానే ఏదైనా లోపం ఉండి ఉండాలనేది స్పష్టమైంది. ఈ లోపం ఎండోక్రైన్ గ్రంధుల లోపమే ఐవుండాలి; ప్రొస్టేట్ గ్రంధి ఆరోగ్యకరంగా ఉన్నది కనక, పురుష హార్మోను అతనిమీద బాగా పనిచేయవొచ్చని తెల్సుకున్నాడు.

పురుష హార్మోన్ టెస్టో స్టెరాన్ ఇవ్వబడింది; అతని ఆరోగ్యం ఎంతో బాగుపడింది. ఇది శారీరకమయిన మార్పో, మానసికమయినదో తెలుసుకునేందుకు, డాక్టర్ వేరొక ఇంజక్షన్లు ఇవ్వసాగాడు; తిరిగి అతని ఆరోగ్యం దిగజారసాగింది. హార్మోను చికిత్స తప్ప మరో విధానం నిరుపయోగమని నిర్ధారణ చేసుకున్నాడు. త్వరలోనే అతను తిరిగి మధ్య వయస్కుడు కాగలిగాడు.

అందరి స్థితీ ఇదే విధంగా ఉంటుందని చెప్పలేము. శారీరకమైన మార్పుల్ని సరిదిద్దేందుకు ఒక్క టెస్టో స్టెరానే ఉపకరిస్తుందనీ చెప్పలేము. కొంతమందికి టెస్టో స్టెరాన్‌తో పాటు థైరాయిడ్ హార్మోనుల్ని

కూడా ఇవ్వవలసి వుంటుంది. మరి కొంత మందికి చాలాతక్కువ డోసుల్లో స్త్రీ సంబంధమయిన హార్మోనుల్ని కూడా ఇవ్వవలసి వుంటుంది. ఏయే హార్మోనుల్ని ఇవ్వాలనేది బాగా తెలిసిన డాక్టర్ పరిశీలనల ద్వారా తెలుసుకోవలసిన విషయం.

ఎండో క్రైన్ గ్రంధుల్లోని లోపంవల్ల బాధపడటం చాలా అరుదైన సంగతి. తమ ఆరోగ్యంలో గొప్ప మార్పులు వొచ్చినవని తలక్కిందులయే కొద్దిమందికి మాత్రమే హార్మోనులు ఉపకరిస్తవి. ఐతే సహజంగానే యవ్వనం క్రమంగా కోల్పోయ్యేది కనుక, ఏ హడావిడి లేకుండానే, ఎండోక్రైన్ గ్రంధులు చెడకుండానే మార్పులు జరిగిపోతవి. మందు మాకుల వల్ల యవ్వనాన్ని నిలవ దొక్కుకుందామనే మానవుని ఆశ, అడియాసగానే ఉండి పోతోంది.

ఇక మానసికంగా యవ్వనాన్ని కోల్పోవటం ఎలా ఉంటుందో చూద్దాం: నిజానికి బాహ్యచిహ్నాలలో ఇది ఎండో క్రైన్ గ్రంధుల లోపం ద్వారా కలిగే ముసలి తనం మాదిరే కనిపించి నప్పటికీ, దీని కారణాలే వేరు; అతని అనేక అభిప్రాయాలూ, నమ్మకాలూ కలగా పులగమై, హఠాత్తుగానూ, తనకు తెలియకుండానూ, తమ పలుకుబడులను ఉపయోగించి, తన పూర్వజీవితాన్నీ, తాను పొందిన సుఖాలనూ జ్ఞాపకం చేసుకోవటంలో మొదలవుతుంది. ఇన్నాళ్లూ లేని కొత్త నిరాశ అతన్ని ఆవరిస్తుంది; తాను కొరగాని వాడై పొయ్యాడనే భావం లోతుగా పాతుకుంటుంది. ఇలాటి మానసిక స్థితిలో తన లోపాలన్నీ గోరంతలు కొండంతలుగా రూపొందుతవి; ఊహా మాత్రంగా ఇది ఆరంభమయినా, అతని ఆరోగ్యానికి పెద్ద దెబ్బ తీస్తుంది.

ఈ సమయంలో అతను జీవితంలో ఓడిపోయిన అనేక ఘట్టాలూ, తాను ఎంత ప్రయత్నించినా పొందలేని సౌఖ్యాలు మాత్రమే గుర్తుకొస్తవి. తాను ఎంత అల్పుడో నిర్ణయించుకో సాగాక, నిత్య జీవిత విధానంలో అతని ఇంటరెస్ట్ తగ్గుతుంది. బతుకే భారమనిపిస్తుంది. సత్యాన్ని సత్యంగా చూసే శక్తి మరి ఉండదు. తన భావనా ప్రపంచానికి అనుగుణంగానే బాహ్య ప్రపంచాన్ని చూడగలుగుతాడు.

ఫలితంగా — నిజంగా యవ్వన దశ దాటక పూర్వమే దిగులుతో, దిగజారి పోవటం జరుగుతుంది. శారీరకంగా ఎలాటి లోపమూ లేనప్పటికీ, మానసిక నపుంసకత్వం పీడిస్తూండటం వల్ల, దాంపత్యం

పట్ల అయిష్టత ఏర్పడుతుంది. ఇలాటి ప్రవర్తనవల్ల శారీరకంగా కూడా అనేక లోపాలు, చివరకు ఎండో క్రైన్ గ్రంధుల్లో లేని లోపాలుకూడా దాపరిస్తవి.

కొంతమంది పురుషులు, కొన్ని నెలలు గడిచిన తర్వాత తెలివిగా ఆలోచించి, అసలు కారణం ఏమిటో తనకు తానే తెలుసుకొని, తమ తెలివి మాలిన ఊహలకు నవ్వుకొన్ని నిలవ తొక్కుకొని సాధారణ జీవితాన్ని గడపటం జరుగుతూ వుంటుంది. తాము అనవసరంగా నిరాశ పడ్డామని తెలుసుకొని, తిరిగి గొప్ప ఆశల్ని కల్పించుకొని, ఆరోగ్యకరమయిన, తృప్తికరమయిన దాంపత్య జీవితాన్ని సాధించగలుగుతారు.

ఐతే చాలామందిని యీ దురభిప్రాయాలు చాలా కాలంగా పీడిస్తవి. ఈ సమయంలో వారు దుష్టులుగా తయారవటం, లేదా పిచ్చిపిచ్చిగా ప్రవర్తించడం కూడా జరగవొచ్చు. ఉదాహరణకు తల వెంట్రుకలు కాస్త నెరిసిన వనుకుందాం. హఠాత్తుగా యీ విషయాన్ని గమనించి, ముసలితనం ముంచుకొస్తోందనే ఆందోళనకు అతను గురవుతాడు. మానసికంగా ఎంతో బాధపడతాడు. కనీసం తన యీ ముసలితనం ఇతరులకు తెలియకుండా ఉండేందుకు, వెంట్రుకలకు రంగు వేయటం, కృత్రిమంగా నడవటం మొదలైన పనులు చేస్తాడు. అంతకు పూర్వం జీవితంలో అనుసరిస్తూ వొచ్చిన అనేక విధుల్ని ఇష్టపూర్వకంగా అతిక్రమిస్తాడు. తానేదో వొక అసాధారణ కార్యం చేసి, తనలో చేవ తగ్గలేదని రుజా చేసుకునేందుకు అర్థంలేని అనేక పనులు చేస్తాడు. తేలిగ్గా ఉద్రేకపడి, చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా యివ్వటం, లేదా హఠాత్తుగా బాగా వున్న వ్యాపారాన్నే కట్టివేయటం మొదలుకొని, తాగి తందనా లాడటం జూదరి కావటం వరకూ జరగవొచ్చు. ఇది అతని వ్యక్తిగత జీవితాన్ని పాడుచేయటమే గాక, అతని సంసార సౌఖ్యాన్నీ, బంధు మిత్రుల్ని కూడా నానా ఇబ్బందీ పెడుతుంది. ఒక్కొకప్పుడు జీవిత విధానంలో దారుణమయిన మార్పులు జరగటంవల్ల, మధ్య వయస్కుడు పొందే నిరాశ మాయం కావొచ్చు; కాని సాధారణంగా అతను శారీరక, మానసిక ఆర్థిక శక్తి సామర్థ్యాలను దుర్వినియోగపరిచి, నిజంగానే చాలా కాలం చికిత్సను పొందవలసిన రోగిగా తయారవుతాడు.

తమాషా ఏమంటే మానసికంగా ఆరంభమయిన యీ వ్యాధి, శారీరకంగా కలిగించే లోపాలనుబట్టి, కొన్నాళ్ళపాటు అతను భరించినా చివరకు డాక్టర్ను చూడటం జరుగుతుంది; ఐతే అతను అసలు విషయాన్ని దాచి, తాను తేలిగ్గా అలసట పొందుతున్నాడనీ, తలనెప్పితో బాధ పడుతున్నాననీ, గుండె నెప్పి, గాలి పీలుస్తున్నప్పుడు ఊపిరి తిత్తుల్లో నెప్పి, కడుపు నెప్పి వుంటోందనే అంటాడు. తాను ఏ విధంగా ఆలోచించి నిరాశ పొందిందీ, తన యవ్వన దశదాటి పోయిందని ఏ విధంగా నిర్ణయించుకున్నదీ చెప్పేందుకు అతను సిగ్గు పడతాడు. కేవలం బాహ్య చిహ్నాలను అనుసరించి మందు మాకులు సేవించినట్లయితే, ఏవో దివ్య శక్తులు తన సమస్యల్ని తీర్చగలుగుతవని అతను పొరబడుతాడు.

ఇలాటి రోగి ఎంత చికిత్స పొందినప్పటికీ, అసలు సమస్య తీరనందువల్ల గుణముండదు. చివరకు ఈస్ట్రో స్టెరాన్ హార్మోను ఇవ్వబడినా, నిజానికి లోపం అది కానందువల్ల, అతని వ్యాధిగ్రస్థత యథాప్రకారమే ఉంటుంది. మందులు వాడటం వల్ల తాత్కాలికంగా బాహ్యచిహ్నాల్లో కొంత మార్పువొచ్చి, తాను తిరిగి పుంజుకో గలుగుతున్నాడనే భావం కలగవొచ్చు. ఐతే అతని మానసికపద్ధతిలో రావలసిన మార్పుకు మందు మాకులు పనిచేయవు కనుక, అతని వ్యక్తిగత సమస్య దినదినాభివృద్ధి అవుతూనే వుంటుంది.

అందుకని ఇలాటి రోగులు ముందుగా తమ వైద్యునికో దాపరికం లేకుండా అంతా చెప్పుకోవాలి. అప్పుడు డాక్టరే జీవిత సత్యాలను విశదీకరించి, అతనికి మానసికోపశమనాన్ని కలిగిస్తాడు. మానసిక చికిత్స అవసరమైన చోట మందులు ఎందుకూ పనికి రావనేది జగద్విదితం!

ముఖ్యంగా మధ్యవయస్కుడు - మానవజీవితంలో సహజంగావొచ్చే మార్పులే తనలోకూడా వొస్తున్నవనీ, వాటిని అంగీకరించటం ద్వారా జీవిత విధానం బరువు అవదనీ తెలుసుకోవాలి. తాను ఏయే పనులు చేసి వుంటే తనకి జీవితం సంతృప్తిగా ఉండేదో భావించుకొని, తాను పొందిన పరాజయాలను తలుచుకొని బాధపడటం అనవసరం; ఎందుకంటే ఏ మానవుడూ తాను అనుకొన్న పనులన్నీ చేయలేడు; అన్ని రంగాలలోనూ లోనూ ఎన్నడూ విజయాన్ని సాధించనూలేడు; తను జీవితంలో పడిన

పొరపాట్లూ, తనమ ఎదురైన దురదృష్టాలను గూర్చి, వయసు మళ్లే సమయంలో తీవ్రంగా ఆలోచించి కుంగిపోవటం చాలా ప్రమాదకరంగా పరిణమిస్తుందని గుర్తుంచుకోవాలి. తనలో తాను దు:ఖపడుతూ కొంత కాలం బాధపడితే, ఎప్పుడో రావాల్సిన ముసలితనం ఇప్పుడే తన్నుకొస్తుంది.

కనుక యీ జీవిత సత్యాలు తెలుసుకున్నట్లయితే, మధ్య వయస్కుడు తన భావనా ప్రపంచాన్ని సత్యాలమీదనే నిర్మించుకో గలుగుతాడు. కృత్రిమ జీవితాన్ని గడిపేందుకూ, తనలో లేని శక్తిని ప్రదర్శించేందుకూ వ్యర్థ ప్రయత్నాల్ని చేయడు. అనవసరపు ఆందోళనపడక, తనకూ తన సంసారానికీ న్యాయాన్ని కూర్చుకో గలుగుతాడు. ముసలితనమనేది రావటమయితే తత్వం; అందుకని అది తనకు తెలియకుండానూ, తన మానసిక శాంతిని భంగపరచకుండానూ రావటానికి తగిన అవకాశాల్ని కలిగించినట్లయితే సుఖపడ గలుగుతాడు.

యవ్వనదశను గడపటంలో పురుషునికన్న స్త్రీ అధిక ఆందోళనకు గురవుతుంది. ఆమె జీవితంలో అనేక కొత్త సమస్యలు సాక్షాత్కరిస్తవి. ఎందుకంటే స్త్రీ ఆకర్షించవలసిన ప్రాణిగా ఉంటుంది. తనకు వయస్సు మళ్ళటంతో తాను పురుషుణ్ని మరి ఆకర్షించలేననే భయం ఆమెను ఆవరిస్తుంది. తన జీవితమే కొరగానిదిగా ఆమె భావిస్తుంది. ఆమె వ్యక్తిత్వం తనకు తెలియకుండానే మారిపోతుంది. నిత్య జీవితంలో ఆమెకు శ్రద్ధ తగ్గిపోతుంది.

ఐతే యవ్వనదశ జారిపోతోందనే విపరీతమయిన భీతికి స్త్రీ గురయే కారణాల్ని తేలిగ్గా గ్రహించవచ్చు. కాని యీ కారణాలు తగినంత బలమయినవికావు. అమాయకత్వం కన్న, దురభిప్రాయాలే ఆమె ఆందోళనకు దోహదం ఇస్తవి. అందుకని సత్యాసత్యాలను తెలుసుకోవటం వల్ల, తప్పని సరిగా ఎదురయే యీ దశ తాలూకు దుష్ఫలితాలనుంచి దూసుకోవచ్చు.

చాలామంది స్త్రీలు మధ్య వయస్సును దాటినప్పటినుంచి జాగర్తగానూ, తెలివిగానూ ఆలోచించి, తమకు తెలియకుండానే తమలో దాగివున్న సత్యాన్ని ఎదుర్కొగల సామర్థ్యాన్ని రుజాచేసుకో గలుగుతారు.

ఇలాటి స్థోమతు ఉన్న స్త్రీ ఆందోళన పడక, జీవితాన్ని సాఫీగా నడుపుకోగలుగుతుంది.

కౌమారదశనుంచి, యవ్వన దశకు మారుతున్నపుడు స్త్రీ శారీరకంగానూ, మానసికంగానూ అనేక మార్పులకు గురవుతుంది. ఆ మార్పులన్నీ మొదట్లో ఆమెను ఆశ్చర్య చకితురాల్ని చేస్తవి. అదేవిధంగా ఆమె మధ్య వయస్కురాలినుంచి, ముసలి తనానికి మారటంలోకూడా శారీరకంగానూ, మానసికంగానూ అనేక మార్పుల్ని యెదుర్కొంటుంది. మార్పులు సహజమయినవనీ, విపత్కరమయినవి కావనీ ఆమెకు లోక జ్ఞానం తెలియజెసితే ప్రమాదం లేదు; కాని ఆమె దురక ప్రాయాలే సైతానులవలె పట్టి పీడిస్తే, పరిస్థితులు వేరొక విధంగా పరిణమిస్తవి.

అత్యుత్తమ శాస్త్రీయ గ్రంథం !

వివాహ చరిత్ర

హావలాక్ ఎల్లిస్ రచనకు, 'క్రాంతినాథ్'

అనుసరణ

అనాది కాలంనుండి, ఈ నాటివరకూ వివిధ దేశాలలో అమలులో వున్న వివాహ కార్యక్రమాన్ని గురించి, తెలుగులో వెలువడిన మొట్టమొదటి శాస్త్రీయ గ్రంథమిది. ఎన్నో ఉదాహరణల తోనూ, వివరాలతోనూ, ప్రతివారికీ అర్థమయ్యే రీతిగా వ్రాయబడింది.

పుస్తకం వెల రు 1-0-0 మాత్రమే

ప్రతులకు :

అభిసారిక కార్యాలయం,

మద్రాసు-17.

ఈ దశలో ఆమెకో గొప్ప సహాయం అవసరం; యీ సహాయం బైటి ప్రపంచం నుంచి రావటం అరుదు; తనకు తానే ఆమె సంబాళించుకోవటం అవసరం. ముఖ్యంగా ఆమె పొందే మార్పులో ముట్లెండి పోవటం జరుగుతుంది. ఈ మార్పు ద్వారా ఆమె పొందే శారీరకమయిన బాధలను థైరాయిడ్ హార్మోనులూ, విటమిన్లూ, శమన కౌషధాల సహాయంతో చాలావరకు తగ్గించుకోవచ్చు. ఏమయినా ఆమె, తనను తాను సంబాళించుకో గలగటానికి, ఆమె ప్రయత్నించందే, ఇవేమీ లాభం లేదు.

ముట్లెండిపోయ్యే దశలో స్త్రీ పొందే శారీరక, మానసిక బాధలతీవ్రత, ఆమె యీ కొత్త మార్పుకు తగినట్టుగా సరిపెట్టుకో గలగటం మీద ఆధారపడివుంటుంది. అంతేకాని ముసలితనం ముంచుకొస్తోందని భయపడిపోయినట్టయితే, స్త్రీ నరాల బలహీనత్వానికి గురై, నానా బాధలూ పడవలసి వొస్తుంది. ప్రతి స్త్రీ యీ దశలో పొందే మార్పుల్ని రెండు భాగాలుగా చూడొచ్చు: ఆమె పొందే ఉద్రేకాలకు అన్వయం లేకుండటం; దాంపత్యం పట్ల ఆమె అభిప్రాయాలు మారటం.

ఉద్రేకాల సమన్వయం లేకుండటంతో ఆమె పరాకుగానూ చిరాకుగానూ ఉండటం, గృహకృత్యాల్లో బొత్తిగా శ్రద్ధలేకుండటం, దిగులుగా, మందకొడిగా ఉండటం మొదలైన బాహ్యచిహ్నాలు కనిపిస్తవి. ఇవికేవలం మానసికమయినవి మాత్రమే కాదు. యెందుకంటే యీ దశలో ఆమె అండ కోశాలు పూర్వంవలె చలాకీగా పని చేయక, అవసరమయిన హార్మోనుల్ని సరఫరా చేయవు; దీనికి తోడుగా ఆమె థైరాయిడ్, యెడ్రినాల్ గ్రంధులు విపరీతంగా పని చేయటం కూడా జరుగుతుంది. యీ మార్పులకు అనుగుణంగా శరీరం మారటంతో ఆమె ఆరోగ్యంలో పెద్ద మార్పులు వొచ్చి పడినట్లవుతుంది. అంతే కాని, తన జీవితమంతా నాశనమయిపోయిందనే భావం, తాను కొరగాని వ్యక్తిగా తయారవుతున్నాననే ధోరణిలో సాగే ఆలోచనలు పెట్టుకున్నటయితే, ఆమె దీనావస్థకు దిగజారుతుంది.

యవ్వనదశ గడుస్తూన్న కాలంలో ఆమె జీవితంలో తాను పొందిన ఓటములన్నిటినీ గుదిగుచ్చి బాధపడుతుంది. ఇన్నాళ్ళ బతుకులోనూ తాను సాధించిందేమీ లేదు; ఇక మిగిలిన శేష జీవితం వ్యర్థం. తానిక

తన సంతానాన్ని తృప్తి పరచలేదు; ముఖ్యంగా తన భర్తను ఆకర్షించ లేదు. తాను నిర్మించుకున్న యీ గృహం కళ్ళ యెదుటే శిదిలమయి పోతున్నట్లు భావించుకొని దిగులు పడిపోతుంది.

ఈ స్థితిలో ఆమె తన చుట్టూవున్న ప్రపంచం నుంచి సానుభూతిని సంపాయించ లేదు సరికదా, తన ప్రాముఖ్యతను కూడా కోల్పోతుంది. అలా కాకుండా తన వ్యక్తిత్వాన్ని పూర్వంవలెనే ముఖ్యమయినదిగా చేయాలనే ఆరాటంలో, ఆమె అనవసరపు అధికారాల్ని నెత్తికెత్తుకోవటం, కృత్రిమంగా ప్రవర్తించటం కూడా జరగవొచ్చు; ఇలాటి ప్రవర్తనలు ఆమె సంసారంలో అశాంతిని రేపుతవి. సామాన్యంగా అత్తగారు, కోడలంటే మండి పడేందుకు వయస్సుల్లో వున్న భేదం కలిగించే మార్పులే కారణం.

వెనుకటి సంచికలు బైండ్ల రూపాన
యీ క్రింది విధంగా దొరుకుతవి :

రెండోబైండు : 1955 జనవరి నుంచీ, 1955 జూన్ వరకూ రూ. 3-8-0

నాలుగో బైండు : 1956 జనవరి నుంచీ, 1956 జూన్ వరకూ రూ. 3-8-0

ఐదో బైండు : 1956 జూలై నుంచీ 1956 డిసెంబరు వరకూ రూ. 3-8-0

ఏ 2 బైండ్లు ఒకే సారికొన్నా... రూ. 6-0-0

పైకం ముందుగా పంపేవారికి ఖర్చులు భరించి పంపబడుతవి.

వివరాలకు :

అభిసారిక కార్యాలయం,

మద్రాసు-17.

ఈ లోపాలు బైటిప్రపంచానివి కావనీ, కేవలం తనలో సహజంగా కలిగేవే నని తెలుసుకున్నట్లయితే, ఆమె సుఖపడగలదు.

స్త్రీ మాతృత్వధోరణిని వయస్సుతోపాటు మార్చుకోలేదు. ఉదాహరణకు ఆమె దృష్టిలో, ఆమె సంతానం యెప్పుడూ, యెంతవయస్సు కొచ్చినా చిన్న పిల్లలే! కాని ప్రకృతి శాసనాల ప్రకారం ఆ పిల్లలు పెద్దవాళ్ళయి తమంతట తాముగా జీవించగలిగే స్థితిలో వున్నా, యీ సత్యాన్ని ఆమె గ్రహించేందుకు నిరాకరించి, వారిమీద తన అధికారాలను చలాయించేందుకు చూస్తుంది. ముఖ్యంగా ఆమె మధ్య వయస్కత నుంచీ దాటిపోతున్నానని భయపడినప్పుడు, యెలాగైనా గృహయాజమాన్యాన్ని నిలవతొక్కుకునేందుకు గాను, అనవసరపు బాధ్యతల్ని తీసుకొని తాను బాధపడి, ఇతరుల్ని బాధపెడుతుంది. ఇది కేవలం మానసిక పరిణామానికి సంబంధించినదిగా ఆమె గ్రహించదు.

మరొక రకం స్త్రీ - తాను అందగత్తెనని, తన వాలు చూపుల వల నుంచి పురుషుడు తప్పించుకోలేడనీ, కనుకనే తనభర్త తనకు లొంగి వున్నాడనే నమ్మకంలో ఉంటుంది; ఐతే వయస్సు మళ్ళుతూండగా ఆమె ఇన్నాళ్లుగా జీవించిన స్వాప్నిక జీవితం భంగపడుతుంది. తనచేతుల్లోంచి ఆ అందచందాలు జారిపోకుండా ఉండేందుకు, ఆమె నానా యాతనా పడుతుంది. ఇన్నాళ్ళుగా లేని భయం ఆమెను ఆవరిస్తుంది. సంసారివలె గాక, సానివలె కృత్రిమంగా ప్రవర్తించ సాగుతుంది. ఇలాటి స్త్రీ కూడా తాను బాధపడి, సంసార శాంతిని పాడుచేసుకుంటుంది.

ఇలాటి మనస్తత్వాలకు, ఆయా వ్యక్తుల గతజీవితంలోని అనుభవాలూ, వారిలో స్థిరంగా పాతుకొనిపోయిన అనేక అభిప్రాయాలూ కారణాలు. ఐతే నిజం తెలుసుకొని, ఇష్టపూర్వకంగా జీవితంలో మార్పులు తెచ్చుకొని, వ్యక్తిత్వాన్ని నిలవదొక్కుకో గలగటమనేది ప్రయత్న పూర్వకంగా జరిగినట్లయితే సాధించగలగవొచ్చు. అంతేకాని ఏదో ప్రమాదం జరిగిపోయిందనిభయపడి, దారీ తెన్నూ లేకుండా ప్రవర్తించినట్లయితే, ఆమె యీ మార్పుకు నిజంగానే తన జీవితాన్ని బలిపెట్టవలసి వుంటుంది.

మానసికాందోళనకు గురి కాకుండా ఉండేందుకు ముఖ్యమయిన సూత్రం ఒకటి వుంది: సామాన్యంగా మనం, మనలనే గూర్చి తీవ్రంగా ఆలో

చించు కుంటాము; మనపట్ల మనకున్న అభిప్రాయాలకే యెక్కువ ప్రాముఖ్యత నిస్తాము. ఇది ఒక వ్యక్తి తనను తాను అతిగా పరామర్శించుకోవటం. అలాగాక, మనం ప్రపంచం వైపు దృష్టి మళ్ళించి, ప్రాపంచిక విధానాలను జాగర్తగా అర్థం చేసుకోవటం అవసరం. ఎళ్ళ తరబడిగా తనను తాను నిలవదీసుకోవటం అలవడటం వల్ల, తీవ్రమయిన మానసికాందోళన కలుగుతుంది. దీన్నుంచి తప్పించుకునేందుకు కొంత సహనం, అవసరమౌతుంది.

ఆధునిక మానవజీవితం తన పలుకుబడిని, ముఖ్యంగా మధ్య వయస్కుల మీదా, ఆ స్థితిని దాటుతూన్న వారిమీదా చూపుతుంది. ప్రణయాన్ని గూర్చిన అనేక కథలూ, చిత్రాలూ, జీవితానికి ప్రణయం ప్రాణమనే అభిప్రాయాన్ని కలిగిస్తవి. ఆ ప్రణయ జీవితం నుంచి విరమించటమనే అభిప్రాయమే వ్యక్తిని తలక్రిందులు చేస్తుందంటే ఆశ్చర్యపడనక్కర్లేదు.

ఐతే నిజమేమంటే-తాను మధ్యవయస్కత నుంచి దాటిపోతూన్నందువల్ల, దాంపత్య జీవితానికి దూరమౌతాననే అభిప్రాయం స్త్రీకి కలిగినా, అది నిజమే ఐనా, తనతోపాటే తన భర్త వయస్సు కూడా పెరుగుతూనే ఉన్నదనీ, ఉభయులూ కలిసికట్టుగానే తను శక్తి సామర్థ్యాలను కోల్పోతున్నారనీ, గుర్తుంచుకోవాలి. యవ్వన దశలో శారీరక సంబంధమే వారిని కలివివుంచిన మాట వాస్తవమే! కాని ఇన్నాళ్ళ స్నేహం; కలిసి జీవించిన బతుకు మొదలైన వాటిద్వారా పొందిన సాఫల్యతే, ఇక ముందుకూడా వారి దాంపత్యాన్ని కొనసాగిస్తుంది. శారీరక వాంఛలకన్న; మానసిక పరిణామాలే యీ దశలో అధికంగా పనిచేస్తవి. అన్నిటికన్నా ఆశ్చర్యపడవలసిన దేమంటే, ముట్లెండిపోతూన్న సమయంలోనే స్త్రీకి కామవాంఛలు అధికమవటం; ఐతే ఇదే సమయంలో తన భర్త కామవాంఛలుకూడా క్షీణించటాన్నిఆమె గ్రహిస్తుంది.

ఇలా ఎందుకు జరుగుతుందో చూద్దాం: పురుషుడు కామవాంఛల్ని తీర్చుకోవటంలో ఎంతో స్వార్థం ఇమిడివుంది. అతను కేవలం తన సౌఖ్యానికే ప్రాధాన్యతను ఇస్తున్నాడు. కాని స్త్రీకి కామవాంఛలు తీర్చుకోవటంతో పాటు, అనేక కొత్త బాధ్యతల్ని ప్రకృతి ఆదేశించింది. ఆమె మాతృత్వాన్ని పొందటం సహజం. ఇది గాక ప్రతినెలా బైట పేరటం, ముట్టు

కుట్టు నెప్పి, సరాలు లాగటం, మొదలైన బాధలకు గురవుతూ వుంటుంది. ఎప్పుడైతే ఆమెకు ముట్లెండుతవో, అదే సమయంలో ప్రకృతి ఆమెను గురుతర బాధ్యతలనుంచి విముక్తురాలను చేసింది. పూర్వంవలె దాంపత్యంలో తాను గర్భం ధరించవలసి వొస్తుందనే భయం ఆమెకు ఉండదు. స్వేచ్ఛగా కామతృప్తిని పొందాలని ఆమె కాంక్షిస్తుంది.

ఐతే మధ్య వయస్కత నుంచి దాటిపోతూన్న భర్తకు కామవాంఛలు సన్నగిల్లుతవి. జీవితంలో ఇతర బాధ్యత లెన్నో మీదపడటం వల్ల, అతనికి 'ఇంటరెస్ట్' తగ్గుతుంది. దురదృష్టవశాత్తూ ఇలాటి సందర్భాన్ని సహజంగా ఆమె అపార్థం చేసుకుంటుంది. తాను ముసలిదాన్నయ్యానని, తనలో మరి ఆకర్షణలేదనే, భర్త ఒకరకం విముఖత్వాన్ని ప్రదర్శిస్తున్నాడని ఆమె అపోహ పడుతుంది. అందుకనే ఆమె కుంగిపోతుంది.

తన ప్రాముఖ్యత తగ్గటాన్ని ఏ వ్యక్తీ భరించలేడు. అందుకనే ఆమె అనవసరంగా గిల్లి కజ్జాలు పెట్టుకోవటం మొదలూ, ఈర్ష్య, జాగుప్సల క్కూడా లోనై నానా రసాభాసా చేస్తుంది. తెలివైన భర్త యీ మార్పుల్ని గమనించి, తదనుగుణంగా భార్యపట్ల అనురాగాన్ని చూపి నట్లయితే, అనవసరపు గొడవలు రాకుండా జాగర్త పడొచ్చు.

చాలా దాంపత్యాలు, మధ్య వయస్కత దాటిన తర్వాతనే సార్థకతను పొందుతూన్నవి. ఎందుకంటే అప్పటికి కేవలం యవ్వనం కలిగించే ఉద్రేకాలకు మాత్రమే బానిసలు కాకుండా, కాస్త తీరిగ్గానూ, లోతుగానూ ఆలోచించే సహనం ఏర్పడుతుంది. పిల్లలు పెద్ద వాళ్ళవటం, వారు చేతికందటం, తర్వాత జీవితంలో తాము పొందిన అలసటను తీర్చుకునేందుకు సావకాశం ఏర్పడడం జరుగుతుంది. అన్నిటికన్నా ముఖ్యం-వయసు దాటుతూన్నప్పటికీ దంపతుల మధ్య ప్రణయం సన్నగిల్ల వలసిన పనిలేదు. నిజానికి ఈ సమయంలోనే వారి ప్రణయం పరిపక్వదశకు వొచ్చి, ఒకరికొకరుగా రూపొందించేదిగా తయారవాలి. అంతే కాని హఠాత్తుగా వారి దాంపత్య జీవితం అంత మయిం దనుకోవటం శుద్ధపొరపాటు.

వయస్సు మీద పడినా, తనకేమీ లెక్క లేదన్నట్లు ప్రవర్తించటం మౌఢ్యమేనని త్వరలోనే తెలిపోతుంది. యవ్వనం యవ్వనమే! మధ్య వయస్కత దాటినవారు, యువతీ యువకులవలె సంచరిద్దా మంటే కుద

గదు; అసలు యవ్వనులతో పోటీ పడవలసిన పని మాత్రం ఎముంటుంది కనుక? కేవలం కాముక క్రీడలు మాత్రమే సుఖ సౌఖ్యాలను సమకూరుస్త వనుకోవటంలో అర్థంలేదు. ఎందుకంటే స్త్రీ పురుషుల మధ్య వున్న అనురాగాన్ని ప్రదర్శించేందుకు దాంపత్య క్రీడ ఒక విధానం మాత్రమే! వయస్సు పెరిగినా తను సృష్టించగలిగిన సంతానాన్నీ, ఏర్పరిచిన గృహవిధానాన్నీ చూసుకొని తృప్తిపడటం నేర్చుకోవాలి.

దంపతులు ఉభయులూ దాదాపు ఏకకాలంలోనే ఈ మార్పులను ఎదుర్కొంటారు. ఎవరికి వారుగా తీవ్రంగా ఆలోచించటం వల్ల, దాంపత్యమే చెడుతుంది. అలాగాక ఒకరి నొకరు అర్థం చేసుకొని, చేదోడు వాదోడుగా సంచరించినట్లయితే, ఉభయులూ కలసి ఈ సమస్యను తనకు తాముగా తేలిగ్గా పరిష్కరించుకో గలుగుతారు.

పరిపూర్ణతను పొందటమనేది కేవలం వయస్సు మీదనే ఆధారపడి ఉండదు. అందుకనే వయసు మళ్ళినా ఎంతో అన్యోన్యంగా వున్న దాంపత్యాలను నేటికి మనం చూస్తూనే వున్నాం. శారీరకంగా దంపతులు బలహీనులయినప్పటికీ, మానసికంగానూ, ఆధ్యాత్మికంగానూ వారు యెంతో అన్యోన్యాను రక్తులై ఉంటున్నారు. వారు ఉభయులూ కలిసిగడిపిన మధుర క్షణాలు, చేసిన త్యాగాలు మొదలైన జీవిత విశేషాలన్నీ వారిని మరింత దగ్గరగా చేర్చగలవు.

కనుక అవసరమయిన దేమంటే, వయస్సుతోపాటే మారటం. జీవితంలో జరిగిన మార్పులకు అనుగుణంగా మానసిక స్థితిని మార్చుకోవటం. కాలాన్ని అరికట్టేందుకు ప్రయత్నించి, కాలచక్రం తాలుకు ఇనుపచక్రాల మధ్య ఇరుక్కోకుండా సాధ్యమయినంత సులభంగా వాటితోపాటే తిరగటం; దీన్ని సాదించేందుకు జీవితాన్ని, లోతుల్లో అర్థం చేసుకోవటం, అసంభవాలవైపు, పరుగెత్తి బోర్లపడకుండా ఉండటమూ అవసరం.

దాంపత్యానికి సంబంధించిన విషమ సమస్యలను పరిష్కరించే సులభోపాయాలు, ఆ దంపతులే శ్రమపడి కనుక్కోవటం అత్యుత్తమ మార్గం. మధ్య వయస్కత తెచ్చిపెట్టే సమస్యల స్వరూపాలను అర్థం చేసుకున్నట్లయితే, ఆయా పరిష్కార మార్గాలు కూడా అందుబాటులోనే ఉండగల వనేందుకు సందేహ మేమిటి ? 卐

★ స్మృతి-ప్రత్యభిజ్ఞ ★

రావూరి భరద్వాజ

(గత సంచిక తరువాయి)

ఒకసారి—ఇలాగే పొద్దు పోయిందాకా కూచున్నాను. ఎంతకీ కదలబుద్ధి కాలేదు. యౌవనాన్ని చిగిరింప జేసే గోదావరి పీఠిగాలి, అకాశాన అర్ధచంద్రుడు, చుట్టూ దాపున మంటున్న పురాతన శిథిలాల శేషాలు, మసక మసగ్గా కనిపించే ప్రక్కి, నీటి మీంచి తేలి వచ్చే, పల్లెకాపుల పాట—అలానే ఉండి పోయాను.

నాకెనక ఏదో చప్పుడయింది. తిరిగి చూశాను. ఓ ఆకారం, అల్లంత దూరంలో కదులుతోంది. ఎవరోనని నరిపెట్టు కొందామను కొన్నాను. కానీ మనస్సు—సమాధాన పడింది కాదు. అటే కళ్ళప్పగించి చూస్తున్నాను. నే నక్కడున్నట్టు ఆమె గమనించినట్టు లేదు. లేకపోతే, అంత దగ్గరగా వచ్చి ఉండేది కాదు.

ఉన్నట్టుండి ఆ ప్రదేశ మంతటా, కళ్లు చిల్లులుపడే కాంతి పుంజాలు ఉవ్వెత్తుగా విచ్చులు కొన్నాయి. ఏదో కమనీయమైన ధ్వనులు, దేవ వాయువులతో కలిసి నన్ను అలుము కొన్నాయి. అనిర్వచనీయమూ, అపూర్వమూ అయిన, ఆనందోద్రేకాలు, నన్ను వివశుణ్ణి చేశాయి...ఎదురు పారిగా, కనులువిచ్చి చూశాను. ఓ అప్సరాంగన, చిరునవ్వుతో, నా మీదికి వంగి, కళ్ళల్లోకి చూస్తోంది...

చాలా సేపటికి గాని, తిరిగి కోలుకో లేదు. ఎంత ఆశ్చర్యపోయి ఉంటానో, ఇప్పుడు చెప్పలేను. ఆ మేడలు...ఆ పీఠలు...ఆనుకుంటే చేసు. ఆ స్త్రీలు—అప్సరాదనగరులా ఉంటే...

ఓ పెద్ద కేకు. మెట్లగా దానిలో అడుగు పెట్టాను: ఆ చెట్లు, పొదరిళ్ళు, పూలు, పెద్ద కొలను, మట్టూ, సుఖంగా, కూచునేందుకు అనవాలు. తేనె పట్టులు, సువాసనలు, దూరంగా, ఎవరో పిల్ల వాయిస్తున్న కమనీయ ధ్వని...

ఏమీ తోచక, ఓ పొదరింటిలో కూచున్నాను. దూరం నుంచి, అడుగుల చప్పుడు, పొదరింటి దాపుకొచ్చి, ఆగిపోయింది. ఓ ఋషి. తరవాత లతలు కదిలిన చప్పుడు; ఓ పెత్తని పచ్చని చెయ్యి, నన్ను దమ్మన్నట్టుగా సైగ చేసింది. ఎవ్వరో తెలీదు. ఎందుకో తెలీదు. పోవద్దనుకోడం సాధ్యమా? లేవాను. తలమీద రాలిన పూరజాన్ని దులుపుకొంటో, వెలికి వచ్చాను. ఓ ఋషి నాకేసి చూసి, చప్పున కౌగలించుకొని, భుజం మీద తల ఆన్చింది...

'భద్రా!' అంటూ గొణిగింది...

'ఊఁ' అన్నాను అప్రయత్నంగా.

'వచ్చావా? వచ్చావా?' అన్నది.

'నాకు తెలుసు. నువ్వొస్తావు. నాకోసం ఏమైనా చేస్తావు. నాకోసం ప్రాణమైనా ఇస్తావు.' అన్నది, నన్ను తన మీదికి జార్చుకొంటూ.

'అవును. నీ కోసం చచ్చి పోతాను. నీ కోసం ఏదన్నా చేస్తాను. నీ కోసం...'

చప్పున పెదాలతో నానేరు నొక్కి 'చాలు' అన్నదామె ..

మంజీర నేను, ఆ తోటంతా కలయ దిరిగాము. చాలా చోట్ల ఆగి, అందంతో వంగిపోతున్న పూలను ఒకరి మీద మరొకరం చల్లుకొన్నాము. కాస్సేపు, ఆ కొలనులో నావ మీద తిరిగాము.

మంజీరను గురించి, నేనే కవినైతే కావ్యాల కొద్దీ రాసేద్దును. ఏదేవ సౌందర్యమో, శాపానికి గురికాబడి ఇలా అవతరించిందేమో సనిపించింది. ఈమె—నన్నెవరుగా అనుకొంటోందో, 'భద్రా' అని పిలుస్తోంది. నన్ను, తన ప్రియుడు భద్రుడనే అనుకొంటోందేమో? నేను సరే—ఆ భద్రుడెంత అదృష్ట వంతుడో గదా! ఇంతటి అందాన్నీ ఇంతటి గాఢానురాగంతో సహా, సంపూర్ణంగా తన అనుభవంలోకి తీసుకొన్న అతని పురా జన్మ సుకృత విశేషం గణనీయ మైనదే! మంజీర, నన్ను గురించి భ్రమ పడుగాక—నాకెంతో అనందాన్ని, మహర్షులు తురీయావస్థలో పొందగలిగినదాన్ని, ఈ జన్మలోనే నా కిస్తున్నదంటే, ఈ అమూల్య వరాన్ని చేజేతులా పోగొట్టుకోలేను.

నా ఆలోచన కనుగొన్నదానిలా 'నేను పొరబడ లేదు' అన్నది మంజీర, నామీదికి వొరిగి, మృణాళ నాళాలవంటి బాహువులు మెడకు చుట్టి, చిన్నినోటితో నాముఖం వెదుకుతూ.

'లేదా ?' అన్నాను ఆమె అరమూత కన్నుల్లోకి చూస్తూ.

'లేదు, లేదు.' అంటూ ఆమె గొణిగింది. ఆ మాటలంటున్నప్పుడు ఆమె పెదవులు వణికాయి. ముఖం జేవురించింది. శరీరం రోమాంచిత మయింది.

卐

[గంధర్వుల్లో 'వనమాలి' అనే ప్రాంతీయ నాయకు డొకడుండే వాడు. అతనికొక కూతురున్నది. ఆమె పేరు 'శుకవాణి.' వస్తుత: గంధర్వులు సౌందర్యానికి పేరు పొందినవారు. వారందరిలోకీ శుకవాణి గొప్ప అందగత్తె. అదృష్ట వశాత్తూ ఆమె చాలాచురుకైనది. దానికితోడు చదువు సంధ్యలుగూడా అబ్బినవి. ఈకారణంగా ఆమె పేరు, అబాల గోపాలానికీ పరిచయమయింది. ఆమెకు యుక్త వయస్సు వచ్చినప్పుడు—చాలామంది గంధర్వ యువకులు, ఆమెను వివాహ మాడాలని ఉవ్విళ్లూరారు. ఆమె చిరునవ్వు కోసం కలలు కన్నారు. కానీ ఆమె మనస్సు 'మధూలి' పైలగ్నమయి ఉంది. ఎందరెన్ని విధాల చెప్పినా, ఆమె వినలేదు. మధూలి పట్లగల గాఢాను రాగంతో, ఆమె ఇంద్ర సభకు గూడా వెళ్లడం మానేసింది. ఈ అవకాశాన్ని పురస్కరించుకొని, ఇంద్రుడు ఆమెను, ఆమెప్రియుణ్ణీ, విరహంతో కుమిలిపోవలసిందిగా శపించాడు. ఈ శాపవిమోచనం మూడు జన్మలకు గానీ తీరదన్నాడు. ప్రతిజన్మలోనూ, శుకవాణి యౌవనం నిరుపయోగం అవుతుం దన్నాడు. లేదా అయోగ్యుని పాలబడుతుం దన్నాడు. అయినా శుకవాణి చలించ లేదు. మూడు జన్మల తరువాత నైనాసరే, తన'మధూలి' తనకు లభించితే చాలు ననుకొన్నది. యుగాలు గడిచి పోగాక, తను మధూలి కోసం, నిరీక్షిస్తూ ఉండగల నన్నది.]

'అంతే భద్రా! ఆ జన్మలో వారిద్దరికీ, మరి కలుసుకొనే యోగం లేకపోయింది. అలానే, ఒకరి నొకరు తలుచు కొంటూ, కృశించి పోయారు' అన్నది మంజీర.

నేను ఆశ్చర్య పోయాను. నాకేటి నోట మాట రాలేదు. ఏవో పురాస్మృతులు, వెలికి రావాలని ప్రయత్నించి, రాలేక గిజగిజ లాడు తున్నట్టుంది.

మంజీర మళ్ళీ ప్రారంభించింది.

卐

[రెండవ జన్మలో ఆమె చిత్రాంగిగా జన్మించింది. మహాలి, సారంగ ధరుడుగా జన్మించాడు. చిత్రాంగి, మనస్పూర్తిగా సారంగునికి భార్య కావాలని వాంఛించింది. అతనికోసం అహరాలా కలలు కన్నది. తన సర్వస్వాన్నీ, అతని పాదాల ముందు అర్పణ చేసింది. సారంగుడు కూడా, చిత్రాంగితోనం పరవశిస్తాడు. ఆమె తోడి తన భావి జీవితం ఊహించు కొని తన్మయ మయ్యాడు. కానీ, ఫలితం మరోలా పర్యవ సించింది. సారంగునికి భార్య కావ లసిన చిత్రాంగి, అతనికి తల్లి అయింది. ఇలాంటి పరిణామం కలగ డానికి, ఆ రాజ రాజ నరేంద్రుడే కారణం! చిత్రాంగి సౌందర్యం చూచి, వెర్రెత్తి, అతగాడు ఈ అత్యాచారానికి పాల్పడ్డాడు. అయినా చిత్రాంగి మనస్సు మారలేదు. సారంగ ధరుడూ మారలేదు. తండ్రిమాట తిరుగ కూడదు చేశాడు. చేసిన ఫలితంగా, దారుణ మైన శిక్షను అనుభవించ వలసి వచ్చింది. ఇలాటి దేదో జరుగు తుందని, ఆమెకు తెలుసు. ఈ విపత్తును అరికట్టాలని ఆమె చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయాయి. సారంగధరుడు, శిక్షకు గురికాబడిన రోజునే, చిత్రాంగి కూడా ఆత్మహత్య చేసుకొంది. ఈ రెండవ జన్మలో కూడా, శుకవాణికి, ప్రియా సంయోగం లభించ లేదు.]

卐

ఒక్కసారి నిట్టూర్చింది మంజీర. నా గుండెలు గుబులు గుబులు మన్నాయి. శరీరం విద్యుదావేశ మయినట్లయింది. ఏమీ తోచక, వెర్రిగా చేతి వెట్టాను...

మంజీర నన్ను సార్థనయనాలతో పిలిచి, తిరిగి చెప్పనారంభించింది.

卐

[అది జరిగిన కొంత కాలానికి శుకవాణి, మాంచాలగా జన్మించింది. మహాలి, బాల చంద్రుడుగా జన్మించాడు. వారిద్దరికీ వివాహం లాంటి తతంగ మేదో జరిగింది. జన్మ వారెప్పుడూ కలుసుకో లేదు. కలుసు కొన్నా-ఒకరి నొకరు చూసి గుర్తించ గం పరిచయ మన్నా లేదు. చాలా మంది అను కొంటు న్నట్టు, బాల చంద్రుడు, తన పంప న్నను, 'సాని సద్భావాలు' కాదనలేం లేదు. అతను, ఆ జన్మాంతం, స్త్రీ సుఖ మంటే విముఖుడే ఎరుగడు. అతనికి మాంచాల పట్ల అనంత మైన ప్రేమ భావం ఉన్నది. మాంచాల గూడా బాల చంద్రుణ్ని, ఎంత గానో ప్రేమించింది. అయినా, రాజ కీయ కారణాల వలన, ఒకరి నొకరు కలుసు కోవడానికి అవకాశమే లేకుండా పోయింది. వారిద్దరూ, ఒకరి నొకరు స్మరిస్తూ, ఒకరి కోసం మరొకరు పరవశిల్లు తూనే, నశించి పోయారు.]

卐

'భద్రా! ఆ మూడు జన్మల్లోనూ వారు కలుసుకో లేదు. దేవేంద్రుని శాప ఫలం

వారినట్లా కట్టి కుడిపింది. కావం తీరింది. తిరిగి మనం కలుసు కొన్నాం... నీ కోసం, చాలా కాలంనుండి నేను తిరుగు తున్నాను. ఈ నాటికి, ఇక్కడ, మనం కలుసు కొన్నాం...ఎన్ని సంవత్సరాల ఎడబాటు తరువాత నైతేనేమిగాక; నిన్ను పొందాను. నాకంతకన్నా కావల సినదేమీ లేదు...' అన్నది మంజీర...

[భావనారాయణ ఓ సిగరెట్టు వెలిగించి, గట్టిగా పొగపీల్చి, మత్తుగా బైటికి వదు లుతూ చెప్పసాగాడు.]

—మంజీర ఈ మాటలంటూ అతని చేయి పట్టుకొని, నాప నుండి లేపింది. ఇద్దరూ ఓదానికి వచ్చారు. ఒకరిచేయి మరొకరు పట్టు కొన్నారు. మెత్తని పచ్చిక మీదుగా, దూరంగా కనిపిస్తున్న మేడ కేసి వెళ్ళి పోయారు... ఉన్నట్టుండి, ఒక్కసారి కాంతి పుంజాలు, ఆ ప్రదేశ మంతటా విచ్చుకు కొన్నాయి. చాలా సేప టికి గాని, తిరిగి కోలుకోలేదు. సంభ్ర మంతో, కళ్ళు నులుపుకొని చూశాను. ఎదురుగా, గంభీరంగా, ప్రవహిస్తున్న గోదావరి, ఏటిమధ్య పోతున్న పడవమీది గుడ్డి దీపపు, మసకకాంతి, కొత్త ప్రాణం పోస్తున్న చల్లనిగాలి, గంభీరమైన చెట్ల నీడలు...మిగిలాయి.

ఆ రోజు, ఆ తరువాత, చాలా కాలమూ నేను ఆలోచించాను; ఇలాంటి భావసంచయం నాలో ఎందుకు కలిగిందా—అని! కారణం కనిపించలేదు. నా కేమన్పిస్తున్న దంటే, ఆలాంటి చారిత్రాత్మక ప్రదేశాల్లో, దాని శాలూకు పూర్వీకులు, లేదా దాని ఆత్మలు, స్వస్వరూపాలతో సాక్షాత్కరించ డము, ఇప్పటికీ జరుగుతుందేమోనని!—

సిగరెట్టు ఆఖరిసారి పీల్చి, దూరంగా దాన్ని గిరాటెట్టి, మోవేవు మూసి, దీప పుపు నార్పాడు భావనారాయణ. ✠

విడుదలైనవి!

'ధనికొండ' రచనలు

1. తీర్పు (నవలిక) 2. కామకి (కథలు)

కొత్త శిల్పంతోనూ, సరికొత్త విధానంతోనూ, రచింప బడిన ఈ పుస్తకాలు, ప్రతి సాహిత్యాభిలాషి చదువ దగ్గవి.

1/8 ఫుల్‌స్కేప్ సైజు. త్రివర్ణ ముఖచిత్రాలు.

ఏజెంట్లకు 25 పర్సెంటు కమీషన్

ఒక్కొదాని వెల 0-9-0

రు. 1-8-0 పంపినవారికి పై రెండు పుస్తకాలు రిజిష్టర్డు పోస్టులో పంపగలం.

జ్యోతి కార్యాలయం, మద్రాసు-17.

రచన: రాజేంద్ర

సుబ్బయ్య మూలుగు తున్నాడు. అటూ ఇటూ కదులు తున్నాడు. కుక్కి మంచం కిఱ్ఱుకిఱ్ఱు మని శబ్దం చేస్తోంది. శాంతమ్మ వెక్కి వెక్కి ఏడుస్తోంది. ఆ చీకటిలో మంచం ప్రక్కగా దీపస్తంభం మీది దీపం మినుకు మినుకుమని వెలుగుతూ తన చోటును తెలియ జేస్తోంది.

"శాంతా" ఆ గొంతులో ఏ మాత్రం జీవం లేదు.

"ఏమండి" ఆ గొంతులో దుఃఖం కనిపిస్తోంది.

నిశ్శబ్దం !

సుబ్బయ్య మళ్ళీ పలక లేదు. ఇలా నాలుగు రోజులుగా జరుగు తోంది. అతను 'శాంతా' అంటాడు. ఆమె 'ఏమండి' అంటుంది. తర్వాత నిశ్శబ్దం. గుండెల్ని నమిలివేసే నిశ్శబ్దం.

సుబ్బయ్య జబ్బుపడి మాసం రోజులు పైబడినయ్ ! డాక్టరు మందిస్తున్నాడు. ఆ డాక్టరు మందివ్వడం ప్రారంభించిన క్షణం నుంచీ ఈ క్షణంవరకూ జబ్బు ఏ మాత్రం తగ్గుముఖం పట్టలేదు. ఇంతవరకు ఆయన జబ్బు పేరయినా సరిగా చెప్పలేక పోయాడు. రోజుకో ఇంగ్లీష్ పేరు చెప్తాడు. ఒక ఇంజెక్షను, ఒకమాత్ర, డోస్‌మిక్చర్ యిస్తాడు. ఏదీ సుబ్బయ్య జబ్బును తగ్గుముఖం పట్టించ లేకపోవడం కేవలం 'భగవంతుని లీల' అంటాడు వెంకట్రామయ్య!

వెంకట్రామయ్య శాంతమ్మను చెల్లెలా అంటాడు. ఆ విషయం వెంకట్రామయ్య చెప్పే వరకూ ఆమెకూ తెలియదు. ఆమె ఇదివరకు పెళ్ళి పందిర్లలో ఆయన్ను వాలాసార్లు చూసింది. కానీ ఆయన తనకు బంధువవుతాడని, ఎప్పుడూ అనుకోలేదు. ఆయన్ను చూసి, ఆమెకేమీ మంచి అభిప్రాయం కలగ లేదు.

ఆయనెంత ఆప్యాయంగా పలకరించినా, వెనక ఏదో కుళ్ళు, కుట్ర ద్యోతకమవుతూ వుంటాయి.

"అమ్మాయ్ ఆ స్పూనిలా తే. పాలు వేడిగా కాచినవి వున్నాయి కదా...సరే తీసుకురా" అంటాడు.

ఆమెకా మాటలు, కుట్రపన్ని, వారం రోజులు ఆలోచించి, 'రిహార్స్ చేసుకొని మాట్లాడు తున్నట్లు అనిపిస్తాయి.

సుబ్బయ్య జబ్బుపడ్డనాటినుంచీ, వెంకట్రామయ్య రోజూవచ్చి వెళ్తున్నాడు. ఆయన రోగితోకన్న తనతోటే ఎక్కువ మాట్లాడటానికి ప్రయత్నిస్తున్నాడని ఆమె గ్రహించి ఋజువు చేసుకొంది.

ఆయన అప్పుడప్పుడూ ఇల్లంతా కలయ జూస్తూవుంటాడు. దొంగలాగా ఏది ఎక్కడ వుందోనని కనిపెడుతూవుంటాడు. తను గాభరాలో వున్నప్పుడు, సహాయం చేస్తున్న వాడల్లే. ఇంట్లో ఏవస్తువైనా లేక పోతే గమనించి, తెప్పించి పెడుతున్నాడు. మొన్న షాపుకు వెళ్ళి నాలుగు చీరలు తెచ్చాడు.

"ఏదికావాలో. తీసుకో. ఎంత ఆయన జబ్బులోవున్నా చీరల్లేక పోతే ఎలా? పరామర్శకు నలుగురూ వస్తూ పోతూవుంటారాయె. నువ్వు మరేం భయపడకమ్మా. ఆయన జబ్బు నయంచేసే పూచీనాది. అన్నిటికీ భగవంతుడున్నాడు. అదేం చేస్తుంది? డాక్టర్ మందిస్తున్నాడు. డాక్టర్ రామచంద్రరావు నాకు తెలిపిన వాడేగదా! నేను అంతా చెప్పాన్లే; పదిరోజుల్లో మనిషి లేచి సైకి లెక్కుతాడని చెప్పాడాయన! అంతే! ఇంకే మవుతుంది? ఏమీకాదు: రెండురోజులాగు నీకే తెలుస్తుంది...సరే... చీరలు చూడమ్మా" అన్నాడు!

ఈ ధోరణి ఆమెకు కోపం తెప్పించింది. వెంకట్రామయ్య తన చుట్టూ వలపన్నుతున్నాడని అనిపించింది.

తన భర్తకు సేవచేయడంలో, తనకన్న అతనే ఎక్కువ శ్రద్ధ తీసుకొంటున్నట్లు

చదవండి!

గుడ్డివాడు

(నవల)

రచన: ధనికొండ

మొదటి ముద్రణ తాలూకు కాపీలు అందనివారు,
వెంటనే తెప్పించుకోండి.

కాపీ వెల 0-8-0 ఏజెంట్లకు 25 పర్సెంటు కమీషను.

వివరాలకు:

జ్యోతి కార్యాలయం,

మద్రాసు-17.

సతిస్తాడు. ఆయన మందిస్తుంటే ఆమెకు భయం. ఆయన నోట్లో మందు పోస్తూవుంటే, విషం పోసిచంపేస్తున్నాడేమో నని భయ పేస్తుంది. తనతో మాట్లాడు తున్నప్పుడు కళ్లు తెరిచి చూశాడంటే, చంపడానికి చూస్తున్నవాడల్లే కనిపిస్తాడు. ప్రక్కగా వెళ్తే ఎక్కడ పీక పట్టుకొంటాడో నని అనిపిస్తుంది.

సుబ్బయ్య జబ్బు పడ్డ నాలుగో రోజు, వెంకటరత్నం వచ్చి పరామర్శించాడు. ఆమెకువెంకటరత్నం చాలకాలంగాతెల్సు. వెంకటరత్నం మీద ఆమెకు మంచి అభి ప్రాయంవుంది. వెంకటరత్నం మితభాషి. వెంకట్రామయ్య లాగా ఉట్టినే మాట్లాడుతూ కూర్చోడు. తరచూ వస్తూపోతూవుంటాడు. చాలాసార్లు తన ఇంట్లో భోజనం చేశాడు. సుబ్బయ్యకు కూడా అతని మీద అభిమాన మున్నదని ఆమె భావన. వెంకటరత్నం ఆమెకు వరసకు మామయ్య అవుతాడు.

వెంకటరత్న ఎప్పుడొచ్చినా తిన్నగా వచ్చి కూర్చుంటాడు. తను చేయగలిగింది ఏమైనా వుంటే చేస్తాడు. సుబ్బయ్య దగ్గరగా వెళ్ళి మాట్లాడుతాడు. ఆమె నడిగి డాక్టరు గారు ఏమన్నారో తెలుసు కొంటాడు. బజా ర్నించి మందు సీసాగానీ, సీకాయ పొడి గానీ కావలిస్తే తెచ్చియిచ్చి వెళ్ళి పోతాడు. వెంకటరత్నంతో ఆమె ఎంతో ఆదరంగా మాట్లాడుతుంది. ఏమీ మొహమాట పడ కుండా పని చెబుతుంది.

*

"శాంతా" అన్నాడు సుబ్బయ్య.

"ఏమండీ" అంది శాంత.

"అన్నయ్యా" అనిసుబ్బయ్యకుదగ్గరగా వెళ్ళి ముఖంలోకి చూశాడు వెంకటరత్నం. సుబ్బయ్య మరి మాట్లాడ లేదు.

నిశ్శబ్దం!

అప్పుడే వెంకట్రామయ్యా, డాక్టరు గారూ ప్రవేశించారు. వెంకటరత్నం వెంకట్రామయ్యను చూశాడు. అటువంటి చూపుతో వెంకట్రామయ్యకు అదే మొదటి పరిచయం! ఆచూపు ఆయన్ను ఝడి పించి వేసింది!

డాక్టరు రోగిని పరీక్షచేసి ఇవతలి కొచ్చాడు. వెంకటరత్నము వెంకట్రామయ్య లిద్దరూ డాక్టర్ని కలుసు కొన్నారు. డాక్టరు పెదవి విరిచాడు.

"ఇకనేను చేయగలిగిందేమీ లేదు. భగ వంతు డున్నాడు. భారం భగవంతునిమీద వేయండి. ఇంకో ఇంజక్షనిస్తాను. దీనితో కొంత నెమ్మది స్తే, నన్ను కలుసుకోండి" అన్నాడు.

ఇంజక్షన్ ఇవ్వబడింది.

"ఏ మన్నారు-మామయ్యా?" అందామె వెంకటరత్నంతో. వెంకటరత్నం వెంటనే మాట్లాడలేక పోయాడు.

"ఏ మంటాడు మామూలే! భగవంతు డున్నాడమ్మా; భగవంతుని చల్లని చూపే వుంటే, మనకేమీ కష్టంరాదు" అన్నాడు వెంకట్రామయ్య!

*

సుబ్బయ్య చనిపోయింతర్వాత, శాం తమ్మ అంధకారంలో ప్రవేశించింది. ఆమెకు నాలుగు దిక్కులూ కనిపించ లేదు. అంతా ఒకే దిక్కుగా కనిపించ సాగింది. ఎవరు మంచో, ఎవరుచెడ్డో, ఏది మంచిదారో, ఏది తప్పుదారో తెలియ లేదు. కళ్ళు మూసు కొని ప్రవర్తించ సాగింది. బంధుమిత్రులు

వచ్చి పరామర్శించి, సహాయ పడటానికి ముందుకు రాసాగారు.

సుబ్బయ్య పుట్టుకతో పేదవాడైనా, తర్వాత తను కష్టపడి కొంతపొలమూ, డబ్బూ సంపాయించి, ఒక ఇల్లు కట్టించి చనిపోయాడు. ఒకరి దయా దాక్షిణ్యాల మీద ఆధార పడకుండా ఆమె బాగా బ్రతకగల స్తోమత కలిగించి పోయాడు.

ఆమెకున్న ఒకే కూతురు, పెళ్లయి భర్త దగ్గర పట్నంలో వుంటోంది. అల్లుడు అత్తవారింటినుంచి, కానీ సొత్తు ఆశించే వాడు కాడు. అతను ఏ పరిస్థితిలోనూ ఇంట్లో వచ్చివుండే అవకాశం లేదు.. పెద్ద ఉద్యోగంలో వున్నాడు. కానీ, తనామెను ఓసుకుపోయి ఇంట్లో వుండమంటాడని అను కోటాని క్కూడా వీల్లేదు. అతనబోరకం మనిషి. తను ఎవరికీ కష్టం కలిగించ కూడదు. ఒకరి కష్టాల్ని తీర్చడానికి తను అవతార పురుషుడుగా జన్మించ లేదు. ఇది అతని తత్వం.

ఆమె కెవరి సహాయమూ అవసరం లేదనిపించింది. తన మానాన తనను బ్రతకనిస్తే చాలనుకొంది. కానీ...'దీన జనోద్ధారకు' లయిన పెద్దలు వూరుకోలేదు. ఆమెను ఉద్ధరించ డానికి నడుంకట్టి ముందు కొచ్చారు.

పనిచేయదని రుజువుచేసిన పైకం వాపసు చేస్తాం.

కాయకల్ప

[జీవ రసాయనం]

24 గంటలలో మలబద్ధకం మూత్రపు జబ్బులు !
3 రోజులలో చిగుళ్ళ రక్తం, రక్తంపడు వ్యాధులు!
5 రోజులలో అత్యుష్ణం నిస్సత్తువ, రక్త క్షీణం !
7 రోజులలో సమస్త జీర్ణ మండల వ్యాధులు !
10 రోజులలో కీళ్ళ జబ్బులు, నరాల బాధలు !
12 రోజులలో పుంస్త్వ దోషం, రుతు దోషాలు !
15 రోజులలో గుండె జబ్బులు, మెదడు వ్యాధులు!
20 రోజులలో అన్నిరకాల బలహీనతలు !

గ్యారంటీగా తగ్గి పోతాయి !
పూర్తినివారణకు 40 రోజులు సేవించాలి.
(పథ్యం, అనుపానాల ప్రయాసలు లేవు:)

స్ట్రాంగ్ రు. 20/- ఎక్స్ట్రా స్ట్రాంగ్ రు. 50/-

సేవాసదన్. : : గుంటూరు-1.

వారిలో దురుద్దేశాలున్నాయని ఆమె భావించింది. తన వయస్సు ఎంతయినా, తానింకా అందమైనదేనని ఆమె నమ్ముతోంది. ఇంట్లో ఎంతో కొంత డబ్బుంది. ఆభరణాలున్నాయి. పొలంవుంది. ఇల్లుంది. వీటిలో దేన్ని చూసయినా మనుష్యులకు దురుద్దేశం కలిగే అవకాశముందిగదా!

చూట్టానికి వాళ్ళంతా మంచి వాళ్ళకు మల్లేనే కని పిస్తారు. ఇందులో ఎవరు చెడ్డ వాళ్ళను కోవటం? తనకు ఏమీ లేక పోతే వాళ్ళనంతా తను అభిమానించి సన్నిహితురాలనయ్యే దాన్ని కదా అనుకొంటుంది. ఇవన్నీ వుండటంవల్ల తనిప్పుడు మనుష్యులంటే భయ పడవలసి వస్తోంది కదా అని విచారిస్తుంది.

వెంకట్రామయ్య పెద్దవాడు. ఆయన వల్ల తన వ్యక్తిత్వానికేమీ భంగం కలగక పోవచ్చు, కాని ఆస్థి పాస్తులకు ఎసరు పెట్టవచ్చు. ఇంట్లో వస్తువుల్ని కాజేయటానికి ప్రయత్నించవచ్చు.

ఇలాంటిభయాలు కలిగినప్పుడు ఒకోసారి ఆమెకు చిరా కేస్తుంది. "వాళ్ళందరికి ఇలాంటి దురుద్దేశాలున్నాయో లేవో కాని, నాకివన్నీ వుండటం వల్లనే కదా నేనిలా అను మానించాల్సి వస్తోంది." అనుకొని బాధపడుతుంది.

ఆమె బాధపడుతూ క్రుంగిపోతూవుండటాన్ని వెంకట్రామయ్య గమనించాడు.

"ఏమిటి ఇలా అయిపోతున్నావు చెల్లెమ్మా. మరీఇలా నీరసించిపోతే ఎట్లా? భవిష్యత్తును గురించి ఆలోచించాలమ్మా. గతంగతః! ఎటువంటిదైనా ఎంతటిదైనా అంతే! నిన్న నిన్నే! నేడు నేడే! నిన్నపోయింది అది మళ్ళీరాదు. గట్టుతెగి వెళ్ళిపోయిన నీటిని గురించి విచారించి లాభమేముంటుంది? మళ్ళీ ఆ నీళ్ళుపైకి రాగలవా? ఉన్న నీటిని కాపాడు కోవాలి అంతే! ఏమంటావు నువ్వు? లేమ్మా! లే...వెళ్ళి స్నానమూ అదీ చూడు. వంటవనిప్రారంభించు ధైర్యంగా వుండు. శాంతం అలవరచుకోనీ జీవితం సాఫీగా బొర్లి పోతుంది." అన్నాడు.

"అలాగేచేస్తాను" అని వూరు కొందామె. ఇదంతా శుష్క వేదాంతంలా, తనను మోసపుచ్చి బుట్టలో వేసుకోడానికి పన్నుతున్న కుట్రలా కనిపించిందామెకు.

మరి కొన్ని నిముషాలు'చెప్పిమళ్ళీవస్తా' నంటూ వెంకట్రామయ్య వెళ్ళిపోయాడు.

అపాయంకాల వేంకటరత్నం వచ్చాడు. ఏమీ మాట్లాడకుండా ఎదురుగా మంచం మీద కూర్చున్నాడు. ఆమె కూడా ఏమీ మాట్లాడలేదు. అతను కొంతసేపు అలా కూర్చుని, తర్వాత 'మళ్ళీ ఉదయంవస్తా' నని వెళ్ళి పోయాడు.

ఇలా ఆ ఇద్దరూ తరమా వస్తూ, పోతూ వున్నారు. శాంతమ్మ మానవ ప్రపంచంలో పడింది. మంచిచెడ్డలు చూసుకోసాగింది.

ఒకరోజు ప్రొద్దుపోయేవేళ వెంకటరత్నం వచ్చాడు. ఈసారి ఆమెకొంత ధైర్యంగా వుంది. వెంకటరత్నాన్ని చూస్తూనే ఆమెకెంతో గౌరవం కలిగింది. తనపట్ల అతను చూపుతున్న శ్రద్ధకు సంతోషం కలిగింది. ఎవరూ దిక్కులేదనుకొన్న తనకు వెంకటరత్నమే దిక్కనిపించింది. ఎప్పుడైనా సహాయం అవసరమైనప్పుడు అడుగోగలడు కదా అనుకొంది.

"ఇన్నాళ్ళకు తెరపిన పడ్డట్లున్నారు" అన్నాడు వెంకటరత్నం:

ఆమె పూరుకొంది. అతణ్ణి అలా కూర్చో బెట్టి వంటపని చూడ సాగింది.

"మరివాళ ఇక్కడేభోజనం చేయాలి" అన్నది.

"దానికేం!" అన్నాడు వెంకటరత్నం.

ఆమె సంతోషించింది.

వంటపూర్తయింది. ఆమె వడ్డించింది. వెంకటరత్నం విస్తరిముందుకూర్చున్నాడు

"ఏమాలో చించావమ్మా. ఈవన్నీ ఎట్లాచేసు కొంటావు? పొలంపనులు ఎవరు చూస్తారు? ఇంట్లోపని ఎవరు చూస్తారు? సర్వంనువ్వే నిర్వహించు కోగలవా? నీ వల్లకాదు. మగదిక్కులేనిది. ఎంతసామర్థ్యమున్నానువ్వేం చేయగలవుచెప్పు. అంచేతనే నొకొకటి ఆలోచించాను."

తనమేలుకోసం అతను ఆలోచించడం ఆమెకు ఆనందదాయక మైంది.

"నువ్వు ఇంట్లో పని చూసుకోవచ్చు. విదిగులూ, వ్యసనమూ లేకుండా కూర్చో వచ్చు."

మే నెలలో విడుదల!

సుజాతగారి మరో ఉత్తమ డిటెక్టివ్ నవల.

అంతు తెలీని హత్య

రచన:

సుజాత

అతనో లక్షాధికారి. అతని వంశీకులు రాజ్యాలేలారు. కానీ పరిస్థితులు తారుమారయ్యాయి. అతనికో కొడుకున్నాడు. నలుగురు ప్రియురాళ్ళున్నారు. ఒకనాడు అతను హత్య చెయ్య బడ్డాడు. హంతకు లెవరు? కొడుకా? లేక ఆ నలుగురు స్త్రీలా? కాక పైవారా? మహదేవ సింగ్, తెగించి రంగంలోకి దూకాడు. హత్య చేసిన వ్యక్తిని వెలికి ఎలా లాగాడు? సమాధానం కోసం ఈ పుస్తకం చదవండి!

1/8 ఫుల్‌స్కేపు సైజు. త్రివర్ణ ముఖ చిత్రం.

వెల 0-8-0 ఏజెంట్లకు 25 పర్సెంట్ కమీషను.

వివరాలకు:

జ్యోతి కార్యాలయం,

మద్రాసు-17.

"అదెలా అవుతుంది మామయ్యా?" అందామె.

"అదే చెప్తున్నా: ఒకమంచి నమ్మకస్తుణ్ణి చూడ్డాలి. అలాంటివాడు దొరికితే, పొలం పనులు అతనికి అప్పజెప్పి నువ్వు కూర్చోవచ్చు."

"అంత నమ్మకస్తుడు మనకు ఎవరు దొరుతుతా రంటారు?" అందామె.

"ఎందుకు దొరకరు. ఆ ఏర్పాటు నేను చేస్తాను." అన్నాడు వెంకటరత్నం!

భోజనం పూర్తి చేసి మంచం మీద కూర్చున్నా డతను.

"ఇవాళ తృప్తిగా భోజనం చేశాను. బలే ఆయాసంగా వుంది" అని మెల్లగా వాలి సగం పడుకొన్నాడు.

ఆమె భోజనం పూర్తిచేసింది.

"ఏదోఇలా అయిపోయాను. నాకెవరూ దిక్కులేరు. ఉన్న ఒక్కకూతురు అల్లుడితో ఆయన పోయిన రోజువచ్చి, వెంటనే వెళ్ళి పోయింది. అక్కణ్ణుంచి ఉత్తరాలు రాయడం తప్పించి మరొకటి లేదు. ఇక మీలాంటి పెద్దలే నాకు దిక్కు"అందామె.

"ఆ...నేనేం పెద్దలేమ్మా"అని కొద్దిగా లేవాడు

"నేను వస్తాను. ఇంటికి వెళ్ళి తాంబూలం వేసుకొని పడుకొనే సరికి రాత్రి పదవుతుంది" అన్నాడు.

"తాంబూలమా! ఇక్కడే వేసుకొని వెళ్లండి!" అని ఆమెతాంబూలం పళ్లెంలో అన్నీ పెట్టి, దగ్గరకు తీసుకొని వెళ్ళింది.

పళ్లెం క్రింద పడింది. ఆమె అతని మీదికి వొరిగింది. ఇక్కడతను ఎంతో నైపుణ్యం చూపించాడు.

ఆమె రింగుమని ఎగిరి క్రిందనిల్చున్నది! అతను చేయి పట్టు కొన్నాడు.

"అమ్మా... శాంతమ్మా" అన్నాడు అవతలినుంచి వెంకట్రామయ్య.

"రండి...రండి వేగిరం" అందామె. తలుపుతోసుకొని లోపల ప్రవేశించా డాయన. వెంకటరత్నం ఆమెచేయి వదలి ప్రాణం లేకుండా పడిపోయాడు.

ఆమె ముఖంలో గాభరా స్పష్టంగా కనిపిస్తోంది.

"ఏమిటమ్మా! ఏ మి ట లా వున్నావు? అక్కడున్నది వెంకటరత్నమే నా? ఏమయ్యా కులాసా?" అన్నాడాయన.

"సమయాని కొచ్చారన్నయ్యా...ఇతను నా ప్రాణం తీశాడు" అని ఏడవ సాగిందామె. ఆయన ఒకసారి కళ్ళుమూసి, తెరిచారు.

"ఓహో...లేవయ్యా పెద్ద మనిషీ! ముందు ఇల్లు వదలి బయటికి నడు; నీప్లాను ఏమీ పారలేదన్న మాట! నువ్విట్లాంటి ఆలోచనలో వున్నావని నారు నిన్ననే తెలిసింది. నువ్వూ వెంకట్రావూ కలిసి రాత్రిం బవళ్ళు ఆలోచించి, ఆలోచించి చివరికి ఈ స్థితికా వచ్చావు? ఆమెను లోబరచుకొని, క్రమంగా ఆమె డబ్బూ దస్కం దోచు కోవాలను కొన్నావు. పాపం లేలే...రా వెళ్దాంరా" అని అతని చెయ్యి పట్టు కొన్నాడు

"నువ్వు ఎవర్ని నమ్మకమ్మా! అందరూ ఒక్క లాగే కనిపిస్తారు. చివరికి ఒక్కొక్కరి కూడా ఒకో విధంగా వుంటుంది. నన్ను నమ్మ మని నేనూ చెప్పడం లేదు. నీ కాళ్ళమీద నువ్వు నిలబడటం అలవరచుకో. మరి కొంత కాలం కష్టపడి మంచీ చెడ్డా తెలుసుకో.అప్పుడుమనుషుల్ని గురించి నీకు తెలుస్తుంది. ఎవరు నిజమైన శ్రేయోభిలాషులో తెలుసుకో గలుగుతావు. నీకు ఎప్పుడే విషయంలో నైనా సరే, నేను సహకరించడానికిసిద్ధంగావుంటాను."వస్తామ్మా అని వెనక్కి తిరిగా డాయన. వెంకటరత్నం తల వంచు కొని ముందునడిచాడు.

శాంతమ్మ కళ్ళు గిర్రున తిరిగినయ్. "అన్నయ్యా" అని ఏడ్వసాగింది. ☆

వింత ఆచారాలు

నాగరికత తన పలుకు బడులనూ, ప్రాబల్యాలనూ విస్తరింపని ప్రదేశాలు ప్రపంచంలో నేటికీ అనేకం ఉన్నవి. అంత మాత్రం చేత అక్కడ నివసించేవారు అనాగరికులనీ, వారి నైతిక జీవితం పతనావస్థలో ఉన్నదనీ అనలేము. నిజానికి వారి నిత్య జీవితానికి అవసరమైన విధంగానే అనేక ఆచారాలు తగినంత ప్రయోజనంతో కలకాలంగా మార్పులు చెందకుండా వొస్తూనే ఉన్నవి. కొన్ని సందర్భాలలో ఆ ప్రయోజనం మనకు అర్థంకానిదిగా కానీ, హాస్యాస్పదంగా కానీ ఉండొచ్చు. మరికొన్ని ఆచారాలలో వారు ఎంత తెలివిగా, స్వభావసిద్ధమైన మార్గాలలో జీవిత విధానాన్ని నిర్ణయించు కున్నారో ననిపిస్తుంది. నాగరికుల మనుకొని విర్రవీగే వారిలో కనిపించే కృత్రిమ జీవితానికి వారు దూరంగా ఉన్నారు. మొత్తం మీద చూసినట్లయితే జీవితసౌఖ్యాన్ని పొందటం నాగరికులకన్న, అనేక అనాగరిక జాతులే సాధించ గలిగాయని అనిపించక మానదు: అలాటి కొన్ని ఆఫ్రికన్ తెగల ఆచారాలనుగూర్చి, వారి సామాజిక జీవితాన్ని గూర్చి యీ వ్యాసంలో తెలుసు కుందాం.

స్త్రీ పురుషుల మధ్య ఆకర్షణ ఉండితీరాలనేది ప్రాథమిక సత్యంగా భూమిమీద మానవుడు జన్మించింది మొదలూ, ఏదో వొక రూపంలో ఆచరించ బడుతూనేవుంది. ఐతే ఆయా విధానాలు కాలచక్ర గమనంలో వివిధ రూపాంతరాలను పొందినవి. నాగరికులు ఆకర్షణ కొరకై ఉపయోగించే విధానాలను గూర్చి, అనాగరికులుగా భావించబడే తెగలవారు వినికూడా ఉండక పోవొచ్చు. ఐతేవారి విధానాలు మనకు విచిత్రంగా కనిపించినా ప్రయోజనాన్ని సాధించటంలో ఉపకరిస్తూనే ఉన్నవి. ముఖ్యంగా శారీరక, మానసిక ఆకర్షణలు ఆయాతెగల్లో ఎలా ఉంటున్నాయో చూద్దాం:

ఆఫ్రికన్ తెగలందంతటా, లావుగాను, బలిసివున్న ఆడ పిల్లలు పురుషుల్ని ఆకర్షించగలరనే సామాన్యా భిప్రాయం వుంది. అందుకని వివాహ

యోగ్యతను సంపాయించ దలచిన ఆడపిల్ల లందరూ ఏదో విధంగా శరీరం లోని కొవ్వును పెంపొందించుకొని అందంగానూ ఆకర్షణీయంగానూ తయారయేందుకు ప్రయత్నిస్తారు. బర్బర, ఆరబ్ తెగలవారు, వివాహానికి ముందు కొన్ని నెలలపాటు ఆడపిల్లలు బలిసేందుకు తగిన ప్రయత్నాలను ప్రత్యేకంగా చేస్తారు.

ఉత్తర ఆఫ్రికాలోని తెగల వారేగాక, పశ్చిమ ఆఫ్రికాలోని నీగ్రో తెగల్లోనూ, నైగేరియాలోని ఎఫిన్ తెగల్లో కూడా వివాహ యోగ్యతకూ, ఆడపిల్ల బలిసేందుకూ గొప్ప సంబంధం వుంది. ఇందుకుగాను ఒకానొక పద్ధతి కొన్ని ఆచారాలూ అమలు జరుపబడుతూన్నవి.

శారీరకమైన బలాతిశయాన్నిపొందేందుకుగాను, ఒకరకంప్రత్యేక చికిత్సను తీసుకొనే కాలం ఆడపిల్ల తాలూకు తల్లిదండ్రుల సామాజికస్థితిని బట్టి, అంతకన్న వారి ఐశ్వర్యాన్నిబట్టి వుంటుంది. సామాన్యంగా యీ కాలం కొన్ని నెలల నుంచి రెండు సంవత్సరాల వరకూ ఉంటుంది. ఐతే యీ చికిత్సను కనీసం కొద్ది నెలల పాటైనా పొందని ఆడపిల్లను ఎవ్వరూ పెళ్ళాడరు. కనుక బలవటమనేది వివాహానికి ముఖ్యమైన యోగ్యతగా పరిగణించ బడుతూన్నది.

ఇలాటి చికిత్సా గృహాలు పల్లె టూళ్ళల్లో ఊరి చివర్న ఉంటవి. తల్లి తన కుమార్తెను కళ్ళు చెదిరే రంగుల దుస్తులతోనూ, రకరకాల ఆభరణాలతోనూ అలంకరించి, వెంటబెట్టుకొని చికిత్సాగృహానికి వెళ్తుంది. ఆడపిల్ల చాలా చిన్నతనంలోనే ప్రధానం గావించబడొచ్చు; ఐతే ఆమె పుష్పవతి ఐన తర్వాతగాని చికిత్సాగృహానికి పంపబడదు. చికిత్స పొందు తూన్నంత కాలమూ ఆమె పేరు మార్చబడుతుంది. 'అజ్ఞాత వాసం చేస్తున్న స్త్రీ' అనే అర్థం వొచ్చేపేరుతో పిలువబడుతుంది.

ఈ చికిత్సలో ఆడపిల్ల తనకు ఇష్టమైన ఆహారాన్ని మాత్రమే తింటానంటే కుదరదు. శరీరంలో కొవ్వు పదార్థం అధికంగా చేరేందుకు అవసరమైన ఆహారాన్ని మాత్రమే తినాలి. నూనెపదార్థాలు అధికంగా ఇవ్వబడుతవి. కాళ్ళునేలను ఆనకుండా విశ్రాంతి తీసుకుంటుంది; చెమటపట్టటంవల్ల తూకం తగ్గకుండా ఉండేందుకుగాను మొహానికీ, శరీరానికీ బురద పట్టించ బడుతుంది. మంత్రించిన తాయిత్తులూ మొదలైనవి ఆమె మెడ

లోనూ, నడుముకూ, చీలమండలకూ వేళ్ళాడదీయ బడుతవి. ఇందువల్ల దుష్ట శక్తులేవీ ఆమెను పీడించవని నమ్మబడుతోంది.

కొన్ని నెలలు గడిచేప్పటికి ఆమె బలుస్తుంది; ఇక వివాహ యోగ్యత వొచ్చినట్లే. ఐతే చికిత్సాలయం నుంచి ఇంటికి తీసుకొని వొచ్చేముందు 'సున్నతి' చేయబడుతుంది. అంటే ఆమె యోనిలింగం (క్లిటారిస్) కొద్దిగా ఆమె తల్లి చేత కత్తిరించ బడుతుంది. ఇందువల్ల యోనిలింగం చాలా సెన్ సిటివ్‌గా ఉంటుందనీ ఆమె దాంపత్యంలో తేలిగ్గా తృప్తిపడ గలుగుతుం దనీ నమ్మబడుతోంది.

మరికొన్ని తెగల్లో యీ చికిత్సాలయాల్లో ఆడపిల్లలు బలవటంకన్నా ఆమె గృహోపయోగమైన పనుల్ని సక్రమంగా చేసుకోవటంలోనూ, దాం పత్య ధర్మాల్ని తెలుసుకో వటంలోనూ శిక్షణ పొందుతారు. అంటే నిజం గానే ఆమె బలవక పోయినా చికిత్సను పొందాననిపిస్తే చాలునన్నమాట! ఐతే యోనిలింగం సున్నతి జేయబడటం మాత్రం ముఖ్యం. ఇదంతా పూర్త యాక ఆమె అజ్ఞాతవాసం పూర్తయి, ఊళ్ళోకి తిరిగి వొస్తుంది. ఇప్పుడామె

త్వరలో విడుదల
ధనికొండ వారి
1. ప్రణయా న్వేషి (కథలు) 2. జ్ఞాని (నవలిక)
చౌడేశ్వరీదేవి గారి
పతివ్రత (కథలు)
విషయ వైవిధ్యంలోనూ, కథా కథనంలోనూ, ఉన్నత శిఖ రాల నందుకొన్న గ్రంథాలు.
ముచ్చటైన త్రివర్ణముఖ చిత్రాలతో 1/8 ఫుల్ స్కేప్ సైజున వెలువడుతున్నాయి. ఒక్కొదాని వెల 0-8-0 (లేక 50 నయా పైసలు) ఏజెంట్లకు 25 పర్సెంట్ కమీషను.
వివరాలకు:
జ్యోతి కార్యాలయం, మద్రాసు-17.

వధువుగా భావించ బడుతుంది. చికిత్సాలయం ఒక విధంగా లైంగిక విజ్ఞానాలయంగానే ఉంటోందని అర్థమౌతుంది.

చికిత్సాలయం నుంచి తిరిగి రావటం ఒక గొప్ప సంబరం. బంధు మిత్రులందరూ కలిసి విందు భోజనాలు చేయటం, నాట్యాలూ ఇతర సర దాలూ తీర్చు కోవటంలో గడుపుతారు. అనేక కానుకలు ఆమెకు ఇవ్వ బడుతవి. ఆమె శిరోజాలను ముడచటంలో ఒక ప్రత్యేక పద్ధతి—వధువుగా యోగ్యత ఉన్నవారికి మాత్రమే ఉపయోగించబడే విధానం—అనుసరించ బడుతుంది.

తరువాత చాలా కొద్ది కాలానికే వివాహం చేయబడుతుంది; వివాహ వేదిక మీద ఆమె పాతివ్రత్యాన్ని తప్పక పాటిస్తానని వాగ్దానం చేస్తుంది. ఈ వాగ్దానాన్ని మీరి నట్లయితే ఆమె గొడ్రాలు కావటం, లేదా ప్రాణహీన మైన శిశువుల్ని, అంగవైకల్యమున్న బిడ్డల్ని కంటుందని ఆయా తెగలవారి నమ్మకం.

మొగపిల్లల్లో సున్నతి ద్వారా పురుషాంగపు ముందు భాగంలోని చర్మాన్ని కత్తిరించే ఆచారం యీ తెగ లందంతటా ఉన్నది. ఈ ఆచారం ఈజిప్ట్‌లోని పురాతన సంస్కృతి నుంచి నేటివరకూ వొచ్చింది. ఆడపిల్లల్లో జరిగే సున్నతిక్కూడా పురాతనత్వం ఉన్నది కాని, ఇంత విరివిగా పూర్వం ఉండేది కాదు.

కొన్ని తెగల్లో ఆడపిల్ల ల్లోనూ, మొగపిల్ల ల్లోనూ జరిగే సున్నతి చాలా చిన్నతనంలో జరగటం కూడా కద్దు. కాని చాలా తెగల్లో యవ్వనారంభం లోనే ఈ శస్త్ర చికిత్సలు జరుగుతున్నవి. ఈ తెగల్లో శారీరక, మానసిక కారణాల వల్ల యవ్వనారంభ మనేది, కొంత ముందుగానూ, లేదా కొంత ఆలస్యంగానూ జరగవొచ్చు.

సున్నతి అనేది సెమైట్ సంస్కృతినుంచి; ఉద్భవించి నేడు ప్రపంచం లోని అనేక నాగరిక జాతుల్లో మతైకమైన ఆచారంగానే ఉండి పోయింది. నేడు హెబ్రూలలోనూ, మహమ్మదీయుల్లోనూ అనుసరించి తీరవలసిన ఆచారంగానే ఉన్నది. ఐతే వీరు అనుసరించే పద్ధతులు శాస్త్రీయంగానూ, ఆరోగ్యకరంగానూ ఉన్నవి. ఈ సున్నతి ఒక్క మొగపిల్ల లకే కాని, ఆడ పిల్ల లకు జరప బడకుండటం మరొక విశేషం.

నీగ్రో తెగలందంతటా ఆడపిల్లలూ, మొగపిల్లలూ వివాహానికి ముందుగా కొంత దాంపత్య సంబంధమైన విజ్ఞానాన్ని సామాజిక జీవితానికి సంబంధించిన విశేషాలనూ తెలుసుకొని తీరాలి. ఆడపిల్లలకు గృహ సంబంధమైన పనిపాటలు నేర్పుతారు; మొగపిల్లలకు తెగతాలూకు నిబంధనలనూ, ఆచారాలనూ గూర్చి బోధిస్తారు. వారి పెద్దలు ముఖ్యంగా వేటలో మొగపిల్లలు ఎంత వరకూ పనికి వొస్తారో పరీక్షిస్తారు.

మొగపిల్లలకు సున్నతి ఐన తర్వాత యీ శిక్షణ ఇవ్వబడుతుంది. ఇది మూడు నెలలపాటు సాగుతుంది; యీలోగా గాయపడిన పురుషాంగం కోలుకుంటుంది. ఆధునిక పద్ధతులు వారికి తెలియవు; యీ శస్త్ర చికిత్స చాలా మోటుగానూ, అనారోగ్యకరమైన వాతావరణంలోనూ చేయబడుతుంది కనుక, గాయం వల్ల మరణించటం కూడా కద్దు.

శిక్షణ శిబిరాల ముఖ్యోద్దేశం-దాంపత్య జీవితంలో సామాన్యంగా ఎదురయే అనేక సమస్యల్ని వారంతట వారే తీర్చుకునే శక్తి సామర్థ్యాలను ప్రసాదించటం, కలిసికట్టుగా ఉండి సామాజికాభివృద్ధికి దోహదం చేయటం, శక్తి సామర్థ్యాలను పెంపొందించు కోవటం, ఆడపిల్లలనూ, మొగపిల్లలనూ, స్త్రీలుగానూ పురుషులుగానూ రూపొందింప చేయటమూను. యీ శిక్షణ పూర్తవుతేనేగాని, వివాహ యోగ్యత రాదు.

పోర్చుగీస్ పశ్చిమ ఆఫ్రికాలోని అన్‌గోలా తెగలో సున్నతి చేయబడిన మొగపిల్లలు, తమవలె శిక్షణను పొందిన మొగపిల్లల్లో మాత్రమే స్నేహం చేయాలనే ఆచారం వుంది. అంటే యీడురానిదే లైంగిక విషయాలను తెలుసుకునే అవసరం పిల్లలకు లేదనే భావం స్ఫురిస్తుంది. సాయంత్రపు వేళల్లో ఆహార పదార్థాలను తయారు చేసేందుకుగాను తయారుచేసే మంటల ముందు, సున్నతి చేయబడిన మొగపిల్లలు చలికాచు కొరాదు; ఎక్కువ వేడి గాయం మానేందుకు అడ్డంకి అవుతుందని వారి నమ్మకం. మొగపిల్లలు సున్నతి చేయబడే దృశ్యాన్ని చిన్న పిల్లలు కానీ స్త్రీలుకానీ చూడరాదు. స్త్రీలు ఈ సంగతే తెలియనట్లు నటిస్తారు.

సున్నతి ద్వారా కత్తిరించబడిన చర్మాన్ని పిల్లవాని తండ్రి భద్రపరిచి ఏ అర్ధరాత్రివూటో, ఎవ్వరూ చూడకుండా యెక్కడో పాతివేస్తాడు. యెందుకంటే మంత్రవేత్తలు 'కట్టుబడి' చేసేందుకు, తాము కట్టుబడి

చేసేవాని తాలూకు శారీరకభాగం అవసరంగా పరిగణిస్తారు కనుక, తమ విరోధుల కెవరికైనా ఆ శారీరకభాగం లభ్యం కాకుండా ఉండేందుకు తగిన జాగ్రతలు తీసుకుంటారు.

మొగతనం ప్రతిష్ఠించబడిన తర్వాత పెద్దవండుగ జరుపబడు తుంది. అలాటి మొగవిల్లలు దాంపత్యంలో ప్రవేశించేందుకు అర్హులు. అను భవ పూర్వకమయిన దాంపత్య విధానాలను కూడా వారు తెలుసుకో వాలనే విధులు కొన్ని తెగల్లో ఉన్నవి. బాజాక్ తెగలో, కొత్తగా పెళ్ళి కొడుకు కాబొయ్యే కుర్రవానికి స్త్రీ అనుభవ పూర్వకమయిన దాంపత్య రీతుల్ని తెలియచెప్పే ఆచారం వుంది. కుర్రవాని కుటుంబంతో వివాహ సంబంధాలను చేసుకొనే అవకాశమున్న వేరొక కుటుంబం నుంచే ఇలాటి స్త్రీ యెన్నుకో బడుతుంది. ఆమె తన సుఖాన్ని అపేక్షించరాదు; ఆమె వ్యభిచరిస్తోందని కూడా ఆ సమాజం భావించదు. కేవలం దాంపత్య సంబంధమయిన అనుభవ పూర్వక విజ్ఞానాన్నిచ్చి, ఒక దాంపత్యాన్ని నిల బెట్టేందుకే ఆమె శ్రమిస్తోందని భావించ బడుతోంది.

రాత్రి, గురుత్వాన్ని వహించేందుకు సిద్ధంగావున్న స్త్రీ ఫలానా తావులో ఉన్నదని కుర్రవాని తండ్రి, కుర్రవానికి రహస్యంగా చెపుతాడు. కుర్రవాడు ఆ రాత్రంతా ఆమెతో గడిపి తాను తెలుసుకోదగిన విషయాలను తెలుసుకోవటం, తన అనుమానాలను తీర్చుకోవటం జరుగుతుంది. ఇలా గురుత్వాన్ని వహించిన స్త్రీలు, యీ సంగమంలో తామెన్నడూ ఆనం దాన్ని పొందలేదని అంటారు; నిజమే కావొచ్చు.

భూమధ్య రేఖకు సమీపంలో ఉన్నభాగంలో కారునలుపు జాతుల వారి తాలూకు అనేక మూఢనమ్మకాలూ, చిత్రమయిన కట్టు కథల తాలూకు పలుకుబడులూ అనేక క్లిష్టసమస్యలను ఏర్పరిచినవి. పురుషుడు యెంతమంది భార్యలనైనా చేసుకో వొచ్చును. 14-15 ఏళ్ళ వయస్సులో కన్యలైన ఆడపిల్లలు మచ్చుకైనా కనిపించరు. యువకులైన యుద్ధ వీరులు తమకు నచ్చిన ఆడపిల్లతో రాత్రిగడిపే హక్కును కలిగి ఉన్నారు. బహుశా దేశక్షేమం కోసం ప్రాణాన్ని ఒడ్డి పోరాడే వీరులపట్ల ప్రజలు చూపే విశ్వాసానికి ఇదొక ప్రమాణం ఐవుండొచ్చు.

తెల్ల జాతులవారి ఆచార వ్యవహారాలు, ఆఫ్రికనుల మీద పని చేయలేదు. వారి బోధలు చెవిటికి శంఖూదినట్లుగా పరిణమించినవి. ఉదాహరణకు, జననాలు చాలా ఎక్కువగా ఉండటంవల్ల, తిండి దొరక్క నానా అవస్థా పడుతూండటం కన్న, జనన నిరోధాన్ని అవలంభించమని తెల్ల జాతులవారు సలహాలు ఇస్తే, ఆఫ్రికనులు నవ్వి ఊరుకుంటారు. పురుషుడు తన స్త్రీలద్వారా కామతృప్తిని పొందటమే మహదాశయంగా భావిస్తాడు; శారీరక తృప్తిలో ఎలాటి లోపాన్నీ అతను సహించడు. పోతే బిడ్డలు కలగటమంటే—అది తన కంట్రోల్‌లో లేదు కనుక, ఏదో దైవశక్తులకే కట్టుబడి ఉండాలనేది అతని గాఢనమ్మకం. తన జీవిత విధానానికీ, బిడ్డలు కలిగేందుకూ వున్న సంబంధాన్ని గూర్చి అతను ఆలోచించడు. ఐతే వీరికి

లైంగిక విజ్ఞానం కొరకు చదివి తీరవలసిన పుస్తకాలు.
అత్యుత్తమ శాస్త్రీయ గ్రంథాలకు సామాన్యులకు
కూడా అర్థమయ్యే తెనిగింపు.

1. సిగ్గు	హావలాక్ ఎల్లీస్	రూ. 1 0 0
2. ఋతుధర్మాలు	,,	రూ. 1 0 0
3. లైంగిక విజ్ఞానము*	,,	రూ. 1 0 0
4. ప్రణయకళ*	,,	రూ. 1 0 0
5. స్వరతి	,,	రూ. 1 0 0
6. గర్భనిరోధం (సచిత్రం)		రూ. 0 8 0
7. వివాహచరిత్ర	,,	రూ. 1 0 0

* ప్రతులు లేవు.

రిజిస్టర్ ఖర్చులు రూ. 0 8 0 అధికము

అభిసారిక కార్యాలయం,

4, బాలు మొదలి వీధి, మద్రాసు-17.

దాంపత్యం సాగినా, గర్భం రాకుండా కాపాడుకునే మార్గాలే తెలియవా అనే ప్రశ్న వొస్తుంది. వారిక్కూడా అలాటి కొన్ని మోటు పద్ధతులు తెలుసు. అవి ఎంతవరకూ పనిచేస్తవో, శాస్త్రీయంగా అంగీకారయోగ్యమైనవో కావో తెలియదు. అసలు వారా విధానాలను అనుసరిస్తున్నారని కూడా తోచదు. గర్భస్రావం చేసుకునేందు క్కూడా వారికి కొన్ని పద్ధతులు ఉన్నట్లే తెలుస్తుంది ; ఐతే అవి అనాగరిక మానవుడు అనుసరించేవిగానే భావించాలి.

మాసాయ్ తెగలో చాలా చిన్నతనంనుంచే కాముక వ్యాపారాల్లో నిమగ్నమవటం సర్వసామాన్యం. మొగపిల్లవాడు 14-15 సం.ల వయస్సులోనే, తన యూడు ఆడపిల్లల్తో కామతృప్తి పొందుతూంటాడు. ఇష్టానుసారంగా, విచ్చల విడిగా విహరించేందుకు వారి సమాజం అంగీకరించింది. ఇలాటి స్వేచ్ఛా జీవితాన్ని తన 32-వ ఏటివరకూ గడుపుతాడు. ఈ వయస్సులో ఎలాగైనా జీవితంలో స్థిరపడాలనే అభిప్రాయం అతనిలో తీవ్రంగా పనిచేస్తుంది. ఇప్పటికి తను సుఖపడగల స్త్రీని అనుభవ పూర్వకంగానే తెలుసుకొని ఉంటాడు కనుక, ఆమెనూ, ఆమెతో పాటు మరో ఇద్దర్నో, ముగ్గుర్నో, భార్యలుగా తెచ్చుకుంటాడు.

మాసాయ్ తెగలో ఏ 16-వ ఏటనో మొగపిల్లలకు సున్నతి చేయబడుతుంది. మొగబిడ్డ ముఖ్యంగా యుద్ధవీరుడుగా రూపొందకుంటే చాలా హీనంగా చూడబడుతాడు. అదీగాక, యుద్ధవీరుడైతే తెగలోవున్న కన్యలను, తను ఇష్టానుసారంగా అనుభవించే హక్కు వుంటుంది. అందుకని మొగపిల్లలు యుద్ధవీరు లయేందుకు ఉవ్విళ్లూరు తారు. ఈ కలయికల్లో ముఖ్యంగా తీసుకోవలసిన జాగ్రతల్లో కన్య గర్భవతి కారాదు. బహుశా వారిక గర్భనిరోధక సూత్రాలు కొన్ని తెలిసి ఉంట వనుకోవాలి.

యువతీ యువకులు స్వేచ్ఛగా విహరించటం వల్ల గనేరియా, సిఫిలిస్ లాటి సుఖవ్యాధులు విరివిగా పాకినవి. ఆ ప్రాంతాలలోని తెల్ల జాతుల వారు, యీ సుఖవ్యాధుల్ని రూపుమాపేందుకు నానా అవస్థా పడుతున్నారు. కనీసం ఉన్న జనాభాలో నూటికి పది మందన్నా సుఖవ్యాధులు సోకిన రోగులుగా ఉంటూనే ఉన్నారు.

చిత్రమేమిటంటే, సిఫిలిస్ వ్యాధి వీరి మెదడును సోకకుండటం ! వ్యాధిగ్రస్థులైకూడా వారు లెక్కచేయక బతికేందుకే ప్రయత్నిస్తారు.

ముందుగా సుఖవ్యాధులవల్ల కలిగే దుష్టఫలితాలను గూర్చి నచ్చచెప్పటం, వారిని ఎలాగైనా చికిత్సకు ఒప్పించటం పెద్ద సమస్యలై పోయినవి. ఆరోగ్యాన్ని ఆధునిక శాస్త్రీయవిజ్ఞాన సహాయంతో పున: ప్రతిష్ఠించటం ఒక యాగం చేసినంత పనవుతోంది.

ఐతే సుఖ వ్యాధుల బారినుంచి తప్పించుకోవటం, లేదా చికిత్స పొందటమంటే వీరికి తెలుసా అనే ప్రశ్నవొస్తుంది. వారి అనాగరిక పద్ధతులు కూడా లేకపోలేదు. ఉదాహరణకు సిఫిలిస్ రోగి, ఒక నది తాలూకు గంధ కపు నీటిలో గంటల తరబడి తన శరీరాన్ని నాన్చటం ఒక చికిత్సగా చలా మణి అవుతోంది. శరీరంమీద కనిపించే పుళ్లూ, గాయాలూ మొదలైన వాటికి తాత్కాలి కోపశమనం ఇందువల్ల లభించినా, ఇదొక చికిత్సగా ఏ వైద్యుడూ అంగీకరించలేడు. ఆధునిక పద్ధతుల ద్వారా చికిత్స పొందేం దుకు వారు అనుమానిస్తారు. ఇప్పుడిప్పుడు వ్యాధితాలూకు బాధకు తట్టుకో లేక, నవీన చికిత్సా విధానాలను శరణు జొచ్చటం జరుగుతోంది.

మరొక దుష్ట ఆచారం -ఆడపిల్లకు చాలా చిన్నతనంలోనే యోని పెద వుల్ని, కొద్ది ఖాళీ ఉంచి, కుట్టివేయటం. వివాహయోగ్యత వొచ్చాక, తెగ లోని ముసలామె ఆ కుట్లను తెంచుతుంది.ఇందువల్ల ఆమె తన కన్యాత్వాన్ని కాపాడుకో గలదనే మూఢ నమ్మకం వారి కున్నది. ఐతే నీళ్లు చెడకుండానే గర్భప్రాప్తి జరిగిన అనేక కేసులు ఉంటూనే ఉన్నవి.

టోంగా తెగలో స్త్రీ బహిష్టులో ఉండగా ఆమెతో కామకేళి జరిపిన పురుషుడు వ్యాధిగ్రస్థుడై, ముసలి తనం ముంచుకొచ్చినట్లుగా వొణికి పోతూంటాడనీ, అందుకని యుద్ధంలోకి పనికిరాడనే నమ్మకం ఉన్నది. మరికొన్ని తెగల్లో, ఇలాటి నేరానికి ఉరిశిక్ష అమలు జరుపబడుతోంది.

ఇలాటి వింత ఆచారాలనుగూర్చి ముందు సంచికల్లో కూడా తెలుసు కుందాం.

1. పురుషునికి ఉద్రేకం కలిగినప్పుడు పురుషాంగపు ముందు భాగంలో ఏర్పడే కొద్ది ద్రవపదార్థంలో వీర్యకణాలు ఉంటవా? ఈ ద్రవ పదార్థం వల్ల కీడు ఏమన్నా ఉన్నదా? దీని ఉపయోగ మేమిటి?

ఈ ద్రవ పదార్థంలో వీర్యకణాలుండవు. యురేత్రా రెండు విధాల ఉపయోగ పడుతూన్నది. దీనిగుండా నీరుడూ, స్కలనం కూడా ప్రవహిస్తూంటవి. నీరుడులో ద్రావక సంబంధమైన రసాయనిక పదార్థాలుండటంవల్ల, వీర్యకణాలు నశిస్తవి. ఈ ప్రమాదం సంభవించకుండా ఉండేందుకుగాను, యురేత్రా మార్గంలోని కొన్ని గ్రంధులు క్షీర సంబంధమైన ద్రవ పదార్థాలను విడుదలచేసి, నీరుడులోని ద్రావక సంబంధమైన గుణాలను రూపుమాపుతున్నవి. ఇలాటి ద్రవపదార్థమే పురుషుడు ఉద్రిక్తుడైనప్పుడు కనిపించ వొచ్చు. యీ ద్రవపదార్థం స్కలనం తేలిగ్గా ఉండేందుక్కూడా ఉపయోగపడుతోంది.

సర్వ సామాన్యంగా యీ ద్రవ పదార్థంలో వీర్యకణాలుండవు. ఐతే చాలా అరుదుగా కొద్ది వీర్యకణాలుకూడా ఉండటం జరగ వొచ్చు; అంటే దాంపత్య కాండ నిర్వహించ బడకుండానే కొద్ది స్కలనం జరిగే అవకాశం ఉంటుందన్న మాట. మైక్రా స్కోప్ కింద పరీక్షిస్తేనే కాని నిర్ధారణగా తెలియదు.

2. గ్రంధులు చెడినప్పుడు, ఆరోగ్యకరంగావున్న ఇతర గ్రంధుల్ని వాటి స్థానే వేసినట్లయితే ఏమైనా ఉపయోగం ఉండగలదా? జంతువు తాలూకు గ్రంధుల్ని మానవుడు ఉపయోగించే చికిత్స ఎంత వరకూ ఉపయోగ పడుతోంది? అలాటి గ్రంధి ద్వారా సంతానాన్ని పొంద వొచ్చునా? అట్టి సంతానానికి మానవ లక్షణాలే ఉండగలవా? గ్రంధికి బదులుగా, గ్రంధుల నుండి తీయబడిన హార్మోనుల్ని ఉపయోగించినందు వల్ల ప్రయోజనం ఉండగలదా? వివరించ గోరుతాను.

19!4 లో ఒకానొక అమెరికన్ శాస్త్రకారుడు, ఆత్మహత్య చేసుకున్న ఒక యువకుని తాలూకు బీజాలను తనకు తానే వేసుకున్నాడు. ఫలితాలను ప్రత్యక్షంగా కనుక్కునేందుకు జరిగిన మొట్టమొదటి శస్త్ర చికిత్సగానే ఇది భావించబడుతోంది. ఆ తరువాత తన ఆరోగ్యం చాలా బాగున్నదనీ, ఎంతో కొత్త శక్తి వొచ్చినట్లున్నదనీ ఆయన అన్నాడు. ఆ తరువాత ప్రపంచంలోని అనేక శాస్త్రకారులు ఇలాటి శస్త్ర చికిత్సల్నే చేశారు. ప్రతిసారీ మానవుని బీజాలే దొరకాలంటే ఎటూ కుదిరేది కాదు. అందుకని, మానవునికి అతి సమీపంలోవున్న కోతుల తాలూకు బీజాలను వేయటం జరిగింది. కోతులు ఇందుకుగాను ఉపయోగపడటం, వీటిని ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవటం మొదలైన విషయాలను గూర్చి మనం కనీసం రెండునూరు దశాబ్దాలుగా వింటూనే వున్నాం. ఈ చికిత్సవల్ల తాము పునర్యవ్వనాన్ని పొందామని అనేక రోగులు అన్నారు; కాని అది చికిత్సవల్ల కలిగిన నిజమైన శారీరకమైన మార్పో, లేక చికిత్స మీది నమ్మకంవల్ల కలిగిన మానసికమైన మార్పో వివాదాంశంగానే ఉండి పోయింది.

ఇలాటి కేసుల్లో బీజాలు మార్పు జరిగాక దుష్ఫలితాలు, సంతానంలో జంతు లక్షణాలు రావటం మొదలైనవి జరిగినట్లు ఎక్కడా రిపోర్టులు లేవు. బీజాలలోకి ప్రవహించేదీ, బీజాలను సరిగా పనిచేయించేదీ మానవ రక్తమే కనుక, జంతువుకు సంబంధించిన లక్షణాలు దిగుమతి అవలేదని అర్థం చేసుకోవలసి వుంటుంగి

ఐతే యీ చికిత్స అందరికీ అందుబాటులో ఉన్నదనేందుకు వీల్లేదు. పశ్చిమ దేశాల్లోని శస్త్రకారులు మాత్రమే దీన్ని నిర్వహించ గలుగుతున్నారు. చాలా ఖర్చుతో కూడిన వ్యవహారం కావటంవల్లా, శస్త్రచికిత్స అంటే సహజంగా ఉండే భయంవల్లా ఇది ప్రాముఖ్యతను పొందలేక పోయింది. అందుకని వేరొక విధానం-బీజం తాలూకు అతి శక్తివంతమైన రసాయనిక పదార్థం—హార్మోనును వాడటం అమల్లోకి వొచ్చింది.

హార్మోను వాడటమనే దాన్ని 1889 లోనే శాస్త్రకారులు పరిశోధించారు. అదే సంవత్సరంలో కుక్క బీజం నుంచి తీసిన హార్మోనును ఇంజక్షన్ ద్వారా శరీరంలోకి పంపటంవల్ల యవ్వనమే తిరిగి వొచ్చిందని

పరిశోధకులన్నారు. కాని రోగులు ఏకగ్రీవంగా దీన్ని ఒప్పుకోలేదు. మొత్తం మీద హార్మోనుల్ని తీసుకోవటంవల్ల ఉపయోగం ఉంటుందనేందుకు తగిన ఆధారాలు లేకుండా పోయినవి.

ఆ తరువాత శాస్త్రీయ విజ్ఞానం విపరీతంగా పెరిగింది. పరిశోధనాలయాల్లో చాలా స్వచ్ఛమైన పురుష హార్మోను తయారవ సాగింది. ఈ హార్మోనును పురుషుని నీరుడు నుంచీ, జంతువుల బీజాలనుంచీ తీసేవాళ్లు; తరువాత రసాయనిక పదార్థాలను ఉపయోగించి హార్మోనును పొందే విధానాన్ని కూడా కనిపెట్టారు. ఈ పురుష హార్మోను టెస్టో స్టెరాన్ అని పిలవ బడుతోంది.

ఈ హార్మోనును ముఖ్యంగా పురుషత్వానికి సంబంధించిన ద్వితీయ లక్షణాలను పెంపొందించేందుకు ఉపయోగ పడుతోంది. ముఖ్యంగా జంతువులమీద చేసిన పరిశోధనల్లో గొప్ప మార్పులు కనిపించినవి. ఉదాహరణగా బీజాలు తొలిగించివేయబడిన జంతువుకు టెస్టో స్టెరాన్ ఇవ్వటం వల్ల, అది తిరిగి పురుష లక్షణాలను పెంపొందించుకొనగలిగింది; పెట్టకు టెస్టో స్టెరాన్ ఇవ్వటం వల్ల, అది పుంజు లక్షణాలను పెంపొందించుకో సాగింది. ఈ పరిశోధనల ద్వారా టెస్టో స్టెరాన్ అత్యంత శక్తివంతమైనదని నిర్ధారణగా తేలింది.

ఐతే ఇవే పరిశోధనలు మానవుని మీద జంతువులు చూపిన మార్పుల్ని తీసుకొని రాలేక పోయినవి. కొన్ని రకాల నపుంసకత్వానికి టెస్టో స్టెరాన్ అద్భుతంగా పని చేయగలిగినప్పటికీ, అది కొత్తగా యవ్వనాన్ని ప్రసాదించగల అద్భుత చికిత్సగా గుర్తించబడటంలేదు. ముఖ్యంగా వయసు మళ్ళిన వారికీ, ముసలితనంలో శక్తి సామర్థ్యాలు తగ్గిన వారికీ కొంత వరకూ ఉపయోగ పడుతూన్నది. కాని వయసుతోపాటే ఒక్క పుంసత్వమే గాక, ఇతర అవయవాల సామర్థ్యం కూడా తగ్గుతుంది. టెస్టో స్టెరాన్ ఇవ్వటం ద్వారా కొంతవరకూ బీజాలు ఉద్రిక్తపడుతవే కాని, వయసును మళ్ళించనూ లేదు; ఉన్న శరీరాంగాల శక్తిని పెంపొందించా లేదు- కొంత స్టిమ్యులేషన్ మాత్రం జరుగుతుంది.

దీనికి తోడు మానసిక పరిణామాలనేవి ఉండనే ఉన్నవి. లైంగిక విషయాలు సర్వసామాన్యంగా నూటికి 80 పాళ్ళు మానసికం, 20 పాళ్ళు

మాత్రమే శారీరకం అని గ్రహించాలి;అలాటప్పుడు శారీరక శాస్త్ర పరిశోధన లొక్కటే లైంగిక సమస్యలకు జవాబు నీయలేవు.

టెస్టొస్టెరాన్ కానీ, ఇతర సెక్సు హార్మోనులు కానీ, ఉపయోగించే ప్పుడు అనేక జాగ్రతలు తీసుకోవాలి. మోతాదు ఎక్కువైనట్లయితే వీటి వల్ల ఉపయోగం లేక పోగా, అనేక దుష్ఫలితాలూ, ప్రమాదాలూ రావొచ్చు. కనుక గుడ్డిగా వీటిని వాడే అవకాశం లేదు.

3. ముద్దుపెట్టుకోవటంలోనే అనేక భేదా లుంటూంటవికదా, వీటిని విడదీయటం ఎలా ?

దైనందిన జీవితంలో పెట్టుకునే ముద్దుల్లో ఎంతో భేదం ఉంటూం

మీరింకా చదువ లేదా ?

ధనికొండ రచనలు

1. అవాధ 2. కళారాధకులు 3. సేవిక 4. దేవకన్య

భరద్వాజ రచనలు

1. ఆహుతి 2. వసుచరిత్ర 3. మంజూష

చౌడేశ్వరీదేవి : మనుచరిత్ర

వజ్రపాణి : హత్యా ? మరణమా ?

ఉత్తమ కథా సాహిత్యాన్ని కోరే, ప్రతి పఠితా, తప్పక చదివి తీరవలసిన గ్రంథాలు.

ఒక్కొదాని వెల 0-8-0

చక్కని ముఖచిత్రాలు, ఏజంట్లకు 25 పర్సెంటుకమీషను.

వివరాలకు :

జ్యోతి కార్యాలయం,

మద్రాసు-17.

టుంది; ఉదాహరణకు పిల్లల్ని ముద్దాడటం, ప్రియురాలిని ముద్దాడటం మొదలైన వాటిల్లో ఎంతో తారతమ్యం గమనించవొచ్చు. ఈ మార్పుకు ముఖ్య కారణం మెదడు పనిచేయటంలోనూ, మెదడుచేసే ఆజ్ఞల్ని శిరసావహించటంలోనూ ఉన్నది. ముద్దు ఒకానొక ఉద్రేకాన్ని బైటపెట్టేందుకు ఉపయోగపడుతున్నది కనక, ఉద్రేకంలో ఉండే సామాన్య భేదాలు ముద్దు పెట్టుకోవటంలో ప్రతిఫలించక తప్పదు.

భేదాలను కనిపెట్టేందుక్కూడా యంత్రం కనిపెట్టారు. దీన్ని 'కిస్సో మీటర్' అని పిలుస్తున్నారు. ప్రియుడు ప్రియురాలిని ముద్దు పెట్టుకున్నప్పుడు ఈ మీటర్ 90 యూనిట్లు చూపటం,తృప్తికరమైన ఫలితంగా పరిగణించబడుతోంది; ఒక సందర్భంలో 110 యూనిట్లుకూడా చూపింది. అల్లుడు అత్తగార్ని ముద్దు పెట్టుకున్నప్పుడు సరాసరిన యీ మీటర్ 2 యూనిట్లు చూపింది; ఇలాటి కేసుల్లో 6 యూనిట్లకు మించిన ఫలితం దొరకలేదు.

4. ఒకే కాన్పులో ఒకరికన్న ఎక్కువ సంతానాన్ని పొందటంలో శ్వేత జాతులకూ, నల్లజాతుల వారికీ భేదముంటుందా?

జనరల్‌గా చెప్పాలంటే పెద్ద భేదమేమీ ఉండదు. కాని ఆఫ్రికాలో చేసిన పరిశోధనల్లో శ్వేత జాతులవారికన్న, నల్లజాతుల్లో ఒకే కాన్పులో ఒకరికన్న ఎక్కువ సంతానం కలగటం అధికంగా ఉన్నదని తేలింది. ముఖ్యంగా స్త్రీలు 35 - 39 సం. ల వయస్సుల్లో ఒకే కాన్పులో ఎక్కువ సంతానం కలగటం పరిపాటి.

ఒకే కాన్పులో నలుగురు బిడ్డలు కలగటం శ్వేతజాతుల్లో 570, 196 కాన్పుల్లో ఒకసారి సంభవిస్తూంటే, నల్లజాతుల్లో 237, 897 కాన్పుల్లో ఒకసారి జరుగుతోంది. ఇదే విధంగా తెల్లజాతులో ఒకే కాన్పులో ముగ్గురు బిడ్డలు కలగటం 9,828 కాన్పుల్లో ఒకసారి జరుగుతూంటే, నల్లజాతుల్లో 5,631 కాన్పుల్లో ఒకసారి జరుగుతోంది. కవలలు పుట్టడం తెల్లవారిలో 92·4 కాన్పుల్లో ఒకసారి జరుగుతే, నల్లవారిలో 73·8 కాన్పుల్లో ఒకసారి జరుగుతోంది. ఒకే కాన్పులో ఎక్కువ సంతానం కలిగేందుకు వంశపారంపర్యత పెద్ద కారణం.

5. పురుషుని కన్న స్త్రీకి కనీసం 7 రెట్లు కామవాంఛ లుంటవని మన శాస్త్రకారులు అన్నారు. కాని నిత్యజీవితంలో పురుషుని కన్న స్త్రీ కామవాంఛలు చాలా తక్కువగా ఉన్నట్లు అనుభవ పూర్వకంగా తెలుసుకోవటం సర్వసామాన్య సంఘటన. దాంపత్యంలో ముఖ్యంగా స్త్రీ దాంపత్య నిర్వహణకు అనుకూలమైన ఉద్రేకాలను ప్రదర్శించకుండటమే యీ నమ్మకాన్ని బలపరుస్తుంది. స్త్రీ పురుషుల కామోద్రేకాల్లో ఇలాటి భేదాలు ఏంతవరకూ ఉంటున్నవి? కామోద్రేకాల్ని పొందటంలోనే యీ తారతమ్యం వుంటోందా? ఉభయుల వాంఛలూ దాదాపు సరిసమానంగా చేసుకునేందుకుగాను అడ్డదారులేమన్నా ఉన్నవా? వివరించండి.

స్త్రీ పురుషుల కామవాంఛల్లోని భేదాన్ని గూర్చిన పరిశోధనలేమి, చర్చలేమి చాలా కాలంగా జరిగినవి. పురాతన భారతీయ శాస్త్రకారులు పురుషుని వాంఛలకన్న, స్త్రీల వాంఛలు తీవ్రతరమైనవనీ, పైకి కనిపించకపోయినా ఆమె కామం పురుషుని కామానికి అనేకరెట్లు ఉంటుందనీ ఆపాదించారు. ఐతే ఆనాటి పరిస్థితుల్నిగూర్చి కూడా మనం తెలుసుకోనిదే, వారి సిద్ధాంతాలను ఖండించలేము. ఎందుకంటే మానవజీవితం పరిస్థితుల్ని బట్టి చరిత్రలో అనేక మార్పుల్ని పొందింది. ఉదాహరణకు పురుషులు ఎక్కువగా ఉండి, స్త్రీ జనాభా చాలా తక్కువగా ఉన్న పరిస్థితుల్లో ఒకే స్త్రీ, కొంతమంది పురుషులకు భార్యాత్వాన్ని నిర్వహించవలసి వుంటుంది; అట్టి నిర్వహణ ద్వారా (మరొక మార్గంలేదు కనుక) ఆమె కామవాంఛలు అధికమయినవని చెప్పకునేందుకు అవకాశం ఏర్పడుతుంది.

దీనికితోడు సామాజికాచారాలూ, సామాజిక జీవనంలోని దృక్పథం, మంచి చెడుల విమర్శలూ, లైంగిక విషయాలపట్ల ప్రజలుచూపే దృష్టీ మొదలైనవి కూడా కారణాలే! ఉదాహరణకు లైంగిక విషయాలను నీచంగా చూసే సమాజంలో స్త్రీ తన సహజ వాంఛల్నికూడా మరుగుపరచక తప్పదు; అదేవిధంగా స్త్రీ పురుషుల కలయిక ప్రకృతి సిద్ధమయినదిగానూ, సామాన్య విషయంగానూ చూస్తూ తగిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ఇచ్చిన సమాజంలో, స్త్రీ తన సహజ వాంఛల్నేకాక, ఇతరత్రాకృత్రిమంగా పొందే ఉద్రేకాలనుకూడా నిరూపించ గలుగుతుంది. పురాతన భారత దేశంలో ప్రణయం ఒక కళగానే ఆరాధించబడటం, బహు భర్తృకత మొద

లైనవి ఉండేవి కనుక, ఆనాటి శాస్త్రకారులు స్త్రీ కామవాంఛలు పురుషుని వాంఛలకన్న కొన్ని రెట్లు ఎక్కువనే అభిప్రాయాన్ని వెల్లడించి ఉండొచ్చు.

స్థూలంగా చెప్పాలంటే ప్రతి వ్యక్తి తాలూకు కామవాంఛల్లోనూ ఏదో వొక భేదమంటూ ఉండకపోదు. విపరీతమయిన వాంఛలతో తల్లడిల్లి పొయ్యేవారూ ఉన్నారు; దాబాపు తమ కా వాంఛలే లేవన్నట్లు బతికే వారూ ఉన్నారు. ఈ రెండు ధృవాల మధ్యా అనేక విభేదాలతో సంచరించే వారూ ఉన్నారు. ఇది స్త్రీలకూ, పురుషులక్కూడా సరిపడే సత్యం.

ఐతే జాతిమొత్తానికి సరిపడే సత్యాలుకూడా కొన్ని లేకపోలేదు. విశాల దృక్పథంతో చూసినట్లయితే పురుషుని కన్న స్త్రీతక్కువ కామ సంచలనాన్ని నిరూపిస్తూన్నదనే చెప్పవలసి వుంటుంది. దీనికి మన నాగరికత, పరిసరాలూ, సంస్కారం, దృక్పథం మొదలైన అనేక కారణాలున్నవి. కొంతమంది స్త్రీలలో స్వభావ నిద్ధంగానే కామవాంఛలు చాలా తక్కువగా ఉండటమూ కద్దు. మరి కొంతమందిలో తగినంత కామవాంఛలుండి, చాలా తేలిగ్గా ఉద్రేక పడేందుకు వీలుగా ఉన్నప్పటికీ, రతిలో తృప్తి చెందకనో, లేక అనుకూలత చూపలేకనో ఒక రకం విముఖతను నిరూపించటంకూడా కద్దు. అలాటి అనుభవాన్ని పొందిన స్త్రీ, దాంపత్యమంటే తాను ఉద్రేకపడటమే కాని, ఆ ఉద్రేకాన్ని చల్లార్చుకోవటం కాదు కనుక, నిద్రావస్థలో ఉన్న కామవాంఛను మేల్కొలిపేందుకే ఒప్పుకోదు. మరి కొంతమంది కామం సకల అనర్థాలకూ కారణభూతం కనుక, దాన్నుంచి దూరంగా ఉండాలనీ, కామవాంఛల్ని తీర్చుకో ప్రయత్నించటమే తమ పతనానికి కారణమనే నమ్మకంతో నిశ్చలతను ప్రదర్శిస్తారు.

స్త్రీ నిశ్చలతను నిరూపిస్తే ఆమెలో కామవాంఛలే లేవని అనలేము. కొంతమందిలో నిజంగానే చాల తక్కువ వాంఛలు రేగినప్పటికీ, చాలా మందిలోని కామవాంఛల్ని మేల్కొల్ప లేనందువల్లనే వారు రతి విముఖతను ప్రదర్శిస్తున్నారనే చెప్పాలి. ముఖ్యంగా సామాజిక జీవితంలో స్త్రీ ఆకర్షించేదిగానూ, పురుషుడు ఆకర్షించ బడవలసినవాడు గానూ పరిగణించ బడుతున్నారు; ఆకర్షించటంతో తన పని తీరిందని ఆమె నమ్ముతోంది. అదేవిధంగా పురుషుడు వశపరుచుకోవలసినవాడు గాను, ఆమెను తగినట్లు ఉద్రిక్తపరచవలసిన వాడుగానూ భావించబడుతున్నాడు. ఐతే అలా జరగటం

లేదు. ఆమె తగిన విధంగా సహకరించనందువల్ల, పురుషుడు విసుగెత్తి తన కామ తృప్తినిమాత్రమే గురిగా పెట్టుకుని దాంపత్యాన్ని నిర్వహిస్తున్నాడు. మరి కొంతమంది పురుషులు స్త్రీ మానసిక స్థితినిగూర్చి విచారించకుండానే, దాంపత్య నిర్వహణ తన తలకు చుట్టుకొన్న బాధ్యతగా భావించటమూ జరుగుతోంది. దాంపత్యంకూడా ఒక కళ అనీ, ప్రణయారాధన ఇమిడి ఉన్నదనే భావంతో ముందుకు సాగుతేనే కాని నిశ్చలత్వమనే దాన్ని వొదిలించుకునేందుకు ఒక మార్గం కనిపించదు.

స్త్రీ చూపించే నిశ్చలతలో కూడా అనేక భేదాలుంటవి. చాలా మందిలో తాత్కాలిక నిశ్చలత కనిపిస్తుంది. శాశ్వతంగా నిశ్చలత్వముండటం చాలా అరుదైన సంగతి. రతి విముఖతను ప్రదర్శించే స్త్రీలోని కామవాంఛలు, మేల్కొనే అవకాశాలు రాలేదనే అర్థం చెప్పకోవాలి. ఆమె తన భావాలను స్పష్టీకరించటంలో ఎంతో తికమక పడుతోంది. ఈ మనోస్థితిని పరిపూర్ణంగా అర్థం చేసుకోగలిగిన పురుషుడు ఆమెను రెచ్చగొట్టి, నిశ్చలత్వాన్ని రూపుమాప గలుగుతాడు.

పరిశోధకుల అనుభవాన్నిబట్టి నిశ్చలత్వాన్ని ప్రదర్శించే స్త్రీల చరిత్రల్లో కూడా ఏదో వొక సందర్భంలో వారు తగినంత కామోద్రేకాన్ని పొందటం గమనించబడింది; కామోద్రేకానికి ఉపశాంతిగా వారు స్వరతిని ఆశ్రయించటమో, లేక వేరొక విధానాలను అమలు జరపటమో జరిగింది. దీన్నిబట్టి వారిలో కామోద్రేకాలే లేవనటానికీ వీల్లేదు. వారిలో ఉన్న కామవాంఛలు అణిగి ఉండటమో, లేక తగిన వాతావరణం లేనందువల్ల అవి పైకి రాకుండటమో జరుగుతోంది.

కాథరైన్ డేవిస్ అనే శాస్త్రకారిణి చేసిన పరిశోధనల్లో నూటికి 62 మంది స్త్రీలు దాంపత్యంలో తాము ఆనందాన్ని పొందగలుగుతున్నామన్నారు; నూటికి 16 మంది బాధగానూ, లేక ఆనందంగానూ లేకుండా ఉన్నామన్నారు; నూటికి 10 మంది మాత్రం తమకు బాధాకరంగా ఉన్నదన్నారు; మిగతా 12 మందీ ఎటూ చెప్పలేక పొయ్యారు.

పై అంచనాలనుబట్టి నూటికి 26 మంది కామోద్రేకాలకు తగినట్లుగా ప్రవర్తించటం లేదని అర్థమౌతోంది. అంత మాత్రం చేత స్త్రీలలో సుమారు నాలుగో వొంతు మందికి కామవాంఛలు లేవని కాదు; వారిలోని

కామవాంఛలకు సహజాకృతి నిచ్చేందుకు తగిన పరిస్థితులు, అనుకూలమైన వాతావరణమూ లేవనటం సమంజసం.

కామ వాంఛల్ని నిరూపించేందుకు శారీరకమయిన శక్తులకన్న మానసిక స్థితులు ప్రముఖ పాత్ర వహిస్తవి. శారీరకంగా చూసినట్లయితే జంతు జాలంలో ఋతుధర్మాన్ని అనుసరించే కామవాంఛ లుండటం గమనించవొచ్చు; ముఖ్యంగా హార్మోనులు విడుదలవటం మీద అవి ఎదఅవటం జరుగుతోంది. గర్భధారణకు సిద్ధంగా ఉన్నసమయంలోనే తగినన్ని హార్మోనులు విడుదలవటం, అప్పుడే అవి కామవాంఛల్ని రూపించగలగటం చూడొచ్చు. చివరకు జంతువు తాలూకు ఓవరీలను తొలగించి, హార్మోను సరఫరా కాకుండా చేసినప్పుడు, బైటినుంచి హార్మోనును అందించినట్లయితే జంతువు ఎదవుతోంది. దీన్నిబట్టి హార్మోనులకూ జంతువు కామోద్రేకాలను పొందేందుకూ అవినాభావ సంబంధం ఉన్నదని రూఢి అవుతోంది. ఐతే యీ సత్యం స్త్రీ పట్ల పని చేయదు. శారీరకంగా హార్మోనులు తగినన్ని సరఫరా అవుతూన్నప్పటికీ, ఆమె కామవాంఛల్ని రూపించకపోవొచ్చు. కనుక శారీరకమయిన నిశ్చలత అనేది అతి స్వల్ప విషయంగా పరిగణించవలసి వుంటుంది.

జంతు జాలంలో పై తరగతి జంతువులకు వొస్తూన్న కొద్దీ కామవాంఛలకూ, హార్మోనులకూతక్కువసంబంధంఉండటం,అందుకుమారుగా నరాల అల్లికకూ, వాంఛలకూ సంబంధం అధికమవటం కనిపిస్తుంది. ఇది కారణంగానే స్త్రీఓవరీలూ, అండవాహికలూ, చివరకు గర్భకోశం తొలిగించబడినప్పటికీ ఆమె కామవాంఛలు తగ్గవలసిన పనిలేదు. అంటే హార్మోనులు స్త్రీ కామజీవితాన్ని పరిపూర్ణంగా కంట్రోల్ చేయటం లేదనే చెప్పాలి.

ఇక మిగిలిందల్లా ఆమె సంస్కారం, శిక్షణ, సామాజిక జీవనం మొదలైనవి. ఇవన్నీ కలిసి ఆమె మనస్తత్వాన్ని రూపొందించటంలో సహాయపడుతవి. జనరల్‌గా స్త్రీ ఎలా తయారౌతున్నదంటే పురుషుడు తయారు చేసుకున్న దాన్నిబట్టి వుంటుంది. సమాజంలోని వివిధ శాఖల్లోని వారు, లేదా వివిధ తరగతుల వారుఇచ్చే స్వేచ్ఛా స్వాతంత్రాలు, దృక్పథం మొదలైన వాటి మీద ఆధారపడి ఆమె ప్రవర్తన వుంటుంది. అంతే కాని స్త్రీజాతి కంతకూ సరిపడే విధంగా కామవాంఛ లుండగలవని నిర్ణయించలేము. *

సుప్త వాంఛలు

రచన : 'చిత్ర'

ఉలిక్కిపడి లేచింది సుందరి.

బెడ్ రూంలైటు వెలుగులో ఆమె కేమీకన్పించలేదు. గదిలో వున్న బిగ్ బెన్ 'టిక్-టిక్' శబ్దం స్పష్టంగా విన్పించే టంత నిశ్శబ్దంగా కూడా వుంది!

సుందరి లేచి స్విచ్ వేసి, పెద్ద లైటును వెలిగించింది. ఆ వెల్తురులో గడియారాన్ని చూసింది. ఒంటిగంటా-నలభై అయిదు నిముషాలౌతోంది!

బాత్ రూం లోకి వెళ్ళొచ్చిందామె. లైటార్పకుండానే, మంచం మీద కూర్చుంది. శుభ్రంగా కడుక్కు వచ్చినా, ముఖం మీద మళ్ళీ మళ్ళీ చెమట పడ్తోంది. గుండెలింకా దడదడ లాడ్తూనే వున్నాయి.

'అ...బ్బ! ఇంతాచేస్తే కలేనా?' అను కొంది.

పాడుకల. ఏం పీడ కలొచ్చిందనీ! అన్నీ భీభత్స దృశ్యాలే...అంతా గంధ్రగోళమే గదా. అంతులేనిఅల్లకల్లోలం...ఒక టే కోలా హలం!...ఎక్కడో ఏమిటో సరిగ్గా తెలియదు గాని, ఎవరో తనకు ఊపిరాడకుండా చేయ బోయారు. తన గుండెల్ని నొక్కి, నిలిపి వేయబోయారు. ఎటువంటి బాధ కల్గిందని! ఎంత గిజ గిజ లాడుకొందని! ఆ బాధలో వుండగానే మెలుకువ వచ్చేసింది.

వాస్తవ ప్రపంచం చూస్తే-అంతా నిశ్శ బ్దంగా, అంధకార బంధురంగా వుంది. కొన్ని నిముషాల తేడాతో ఈ విరుద్ధ వాతా వరణాలకు గురికావడం మూలంగా సుందరి ఉక్కిరి బిక్కిరైంది కాసేపు.

తనలోతనకే ఆశ్చర్యంగా వుందామెకు. తనెంతో దృఢ చిత్తురాలని తోటి వారందరిచే చెప్పుకోబడ్తూంది. ఎప్పుడూ ఇటువంటి పాడు కలలు కనడం గాని, ఇలా అనవసర బాధ లనుభవించడం గాని ఎరగదు. మరి ఏమిటి, ఇవ్వాళ్ళి దౌర్బల్యం?...ఆలో చిస్తుంటే ఆమెకు చక్రి గుర్తుకొచ్చాడు. కళ్లు చెమ్మగిల్లాయి.

అవును...ఇంతా ఆ చక్రి మూలాన్నే కావచ్చు. నిజంగా తానెంత ఆశించింది.

ఎన్ని మధుర స్వప్నాలు కన్నాడు. ఇంత కాలం ఆ ఆశల్నీ, కలల్నీ వృద్ధి చెంద నిచ్చి, చివరి కిప్పుడేమో చిరునవ్వులతో ఎంత తేలిగ్గా తన ప్రణయాన్ని త్రోసి రాజ నేశాడు!

ఎటువంటి వాడు! ఏమి మన స్తత్వం!... ఏమీ అర్థం కావడం లేదు చక్రి. మరీ కొరకరానికొయ్యలా తయారైపోయాడే!...

తేలిపోయిన నిద్ర తిరిగిరాక సగం-నిద్ర పోతేమళ్ళీ ఏ భయంకర స్వప్నాలుపీడి స్తాయోఅన్నభయంతోసగం, సుందరిఅలానే మంచంమీద నడుం వాల్చి, ఊరికే అటూ ఇటూ దొర్లసాగింది.

అంతలో—

ఒక కేక! ఎవరో ఒక స్త్రీ, భయంతో బాధగా తన శక్తికొద్దీ,'కెవ్వు' మని అర వడం విన్పించింది.

గభాలున లేచింది సుందరి. చెవులు రిక్కించి ఆలకించింది, ఎంతో ఆత్రంగా. కాని, మళ్ళీ ఏమీ విన్పించ లేదు. వీధిలో అక్క డక్కడా, అప్పు డప్పుడూ చలికి 'కుయ్యో!' మనే కుక్కల అరుపులు తప్ప, అంతా నిశ్శబ్దం!

ఆ కేక ఎటునుంచి విన్పించింది? ఎవరలా అరిచారు? ఏమైం దసలు? ఇవేమీ బోధపడక పోయినా, ఆ అరిచిన కంఠం మాత్రం తనకు కొద్దో గొప్పో పరి చయమై వున్న దానిలానే సుందరికి అన్పిం చింది...

ఇంతకీ ఇది ఒక కలకాదుగదా, అన్న సందేహమూ కల్గింది కొంతసేపు. ఎందు కంటే—ఆ కేక మళ్ళీ విన్పించ లేదు. విన్పించిన కేకకి కూడా తనుతప్ప ఇతరు లెవ్వరూ, తమ ఇంట్లో గాని—చుట్టు ప్రక్కల్లోగాని ఎవరూ మేల్కొన్నట్టూ లేరు! అంటే, వాళ్ళ కెవరికీ విన్పించ లేదా?...కలగాదు, వా స్తవమే అనుకొంటే, తనకు తెలిసినట్లే వున్న ఆ కంఠస్వరం ఎవరిదై వుండాలి? ఇంత రాత్రివేళ అలా అరవడానికి ఏంజరిగినట్లు?...ఆలో చించేకొద్దీ సుందరిలో దౌర్బల్యం వృద్ధి చెంది, ఒళ్ళు జలద రించడం ప్రారంభిం చింది. అయినా ఆలోచన లాగడం లేదు!

ఇంకా ఆలోచనల్లో వుండగానే 'కాలింగ్ బెల్' హడావుడిగా ఆగి ఆగి మ్రోగ సాగింది...

ధైర్యం కూడ దీసుకొని సుందరి గబ గబా తన గదినుండి వెలుపలికి వచ్చింది.

ఆమె వెళ్ళేసరికి నౌఖరు వీధి గుమ్మం తలుపులు తెరుస్తున్నాడు. ఇంట్లో ఇంకె వ్వరూ అప్పటికి లేచినట్లు లేరు!

'ఎవరది—రామయ్యా?' అనడిగింది.

'అదె తెల్దండీ. ఇంత రాత్రేల కూడా కాస్తన్నా కునుకు పట్టనీరు—ఇదేటి ఖర్మమో గాని—' అని నసుక్కొంటూ, విసుక్కొంటూ తలుపు బార్లా తెరిచాడు ఒక్కసారిగా.

ఎదురుగా నిలిచివున్న వ్యక్తిని చూచి సుందరి చకితురాలైంది.

అతను—చక్రి!

అతని చేతిలో వెలుగుతూన్న బ్యాటరీ లైటు కదలడాన్ని బట్టి, చక్రి నిలువునా కంపిస్తూ వున్నాడని సులువుగా తెలుస్తోంది.

అతని కెదురుగా ఆ వేళలో తను కన్పించడం వల్ల, చక్రి నిర్ఘాంతపోయినట్లు కూడా ఆమె కనిపెట్టింది.

'అరె—నువ్వు మేల్కొన్నావా ?' అని, వెంటనే 'సారీ, మీకు శ్రమకల్గించక తప్ప లేదు—క్షమించాలి' అన్నాడు చక్రి.

మధ్యలోనే అందుకొని సుందరి 'ఏంజరిగిందేమిటి, ఇప్పు డొచ్చావ్ ? అలావున్నావేం చక్రి ?' అనడిగింది.

అతనిపై విరక్తి, క్రోధం, అటువంటివన్నీ అతను లేనప్పుడే గాని, చక్రి ఎదురు కావడంతో మళ్ళీ ఆమెలో ఎక్కడలేని ప్రేమాను రాగాలూ ముంచుకు రావడం ఇంకా పోలేదు. అదో తీరనిబాధగా సుందరి భావిస్తూ వస్తోంది !

చక్రి మాత్రం ఆమె మాటలతో మరింత తడబడ్డాడు. 'ఏం లేదు. రాజ్యం తెలివి తప్పి పడిపోయింది !' అన్నాడు, ఎట్లాగో.

'ఆఁ ! ఆ కేక—రాజ్యం వేసిందేనా?'

'ఏ కేక ?...ఆఁ ! ఆఁ ! అది రాజ్యం వేసిందే గాని, సత్యాన్ని ఒకసారి లేపుతావూ ? చాలా అవసరం. నాకేమో భయం భయంగా వుంది...'

ఎన్నో ప్రశ్నలు వేయాలనుకొన్న సుందరికి అతన్ని చూస్తుంటే, 'ఇదిసమయం కాదు' అన్పించి, వెంటనే లోనికి పోయింది.

కొద్ది సేపట్లోనే సత్యంతో తిరిగి వచ్చింది.

'నడుస్తూ మాట్లాడు కొందాం గాని, ముందు ఇంటికి వెళ్ళాలి, పద సత్యం !' అన్నాడు చక్రి.

'అట్లాగే పద' అని సత్యం నొఖరు తెచ్చిన చిన్నతేలు సంచీని అందుకొంటూ, సుందరితో, 'రాజ్యం అంటున్నారు. నీవు

నేడే చదవండి !

మగువ మనసు

[నవల]

రచన : ధనికొండ

కొంతకాలంగా 'అభిసారిక'లో ధారావాహికంగా వెలువడిన ఈ నవల, పాఠకుల కోరికపై పుస్తకంగా ప్రచురింపబడింది. నవలా సాహిత్య ప్రియులందరూ, తప్పక చదువవలసిన గ్రంథం !

వెల రు 3-8-0

చక్కని లింప్ బైండు.

ప్రతులకు :

జ్యోతి కార్యాలయం,

మద్రాసు-17.

ఎట్లాగూ లేచావుగదా సుందరీ—నీవూ వస్తే ఎందుకైనా నుంచిదేమో, రా!' అని పిల్చాడు.

అన్నగారలా పిలవక పోయినా, వెళ్ళి రావాలను కొంటున్న సుందరి, మరింత కుతూహలంతో—నౌఖరుతో ఇల్లు భద్రమని చెప్పి బయల్దేరింది.

ముగ్గురూ ఒకరి ప్రక్కగా ఒకరు, త్వర త్వరగా నడిచి పోయారు.

2

చక్రి ఇంటికి వెళ్ళేసరికి తలుపులు బార్లా తీసే వున్నాయి. లోన లైట్లన్నీ వెలుగుతున్నాయి. ఆ ఇంట్లోకి ముందుగా సత్యం ప్రవేశించాడు. అతనివెంట సుందరీ, చక్రీ లోనికి వెళ్ళారు.

తిరా వాళ్ళలా వెళ్ళేసరికి రాజ్యం తెలివి గానే వుంది! తన గదిలో ఆమె మంచం మీద నీరసంగా పండుకొని వుంది. ఆమె పిల్లలు—నాలుగేళ్ళ సూర్యం, ఆరేళ్ళ సుగుణ, ఆమె పక్కలో బిక్క ముఖాలతో కూర్చుని వున్నారు. చంటాడ్ని చంకనెత్తు కొని వంటలక్క రాజ్యానికి ఏవో సపర్యలు చేస్తూవుంది.

ఆ గదిలోకి కూడా సత్యమే ముందు అడుగుపెట్టాడు. అతన్నీ, అతని వెనుకనే వచ్చిన సుందరినీ చూచి, చిరునవ్వుతో లేచి ఆహ్వానించబోయిన రాజ్యం—వాళ్ళ వెను కనే మెల్లగా లోనికి ప్రవేశిస్తున్న చక్రిని భయం భయంగా చూస్తూ అట్టే వుండి పోవడం సత్యం గమనించాడు. ఈమెకు తెలివి తప్పిందని చక్రి చెప్పాడు. ఎందుకు తప్పిందో...అందులో ఈ వేళలో...ఆ వివ రాలేమీ కూడా సరిగా తెలియ జేయలేక పోతున్నాడు! తిరా ఇలా వచ్చేసరికి, రాజ్యం స్పృహలోనే వుంది! పైగా చక్రి నట్లా చూస్తుందేమి టీమె? ఏమిటో, ఏమీ అర్థం కాలేదు సత్యానికి.

'ఇదేమిటి చక్రీ, ఈమె బాగానే వుందే?' అన్నాడు సత్యం.

చక్రి రాజ్యాన్ని చూచి తెల్లబోయి, ఏమీ జవాబివ్వ లేదు.

'ఏం బాగు బాబూ! ఇప్పు డిప్పుడేగా ఈ యమ్మ ఇలా కళ్ళు తెరిచిందీ? అసలిక కళ్లు తెరుస్తుం దన్పించిందా? ఎంత గాభరా పుట్టిం చేసిందనీ!' అన్నది వంటలక్క, అందుకొని.

సుందరి మధ్యలో కలుగ జేసుకొని, 'ఇంతకీ జరిగిం దేమిటో, అది మాత్రం ఎవరూ సరిగ్గా చెప్పడం లేదు!' అన్నది.

రాజ్యం చక్రివంక ఒకసారి చూచి, తల త్రిప్పుకొంది. ఆమె అలా చూచాక చక్రి, 'ఏం జరిగిందో నాకూ సరిగ్గా తెలియద న్నానా? ఉన్నట్లుండి పెద్దకేకవిన్పించి నిద్రలోనుంచి లేచి ఇలా పరుగెత్తుకొచ్చాను. సరిగ్గా ఇక్కడే, రాజ్యం నిల్చున్నదల్లా నిల్చున్నట్లే ఇలాస్పృహతప్పి పడిపోతూ వుండడంకన్పించింది. గభాల్నపట్టుకొన్నా. అంతలోనే వంటలక్క లేచివచ్చింది. ఆమెను చూస్తుండమని చెప్పి, నే నలా మీ యింటికి పరుగెత్తుకొచ్చాను...ఇంతకు మించి నాకేమీతెలియదు,' అని దారిలో చెప్పిందే తిరిగి చెప్పాడు.

'అవును బాబూ! ఈమె వేసిన కేకకే నాకూ మెలుకువ వచ్చింది. కంగారుపడి లేచి ఇలా వచ్చి చూద్దును గదా, నిలువునా కూలిపోతూ వుంది. సమయానికి

యీ అయ్యే అట్టే పట్టుకోక పోయుంటే, ఈ గచ్చుమీద పడి ఆ దెబ్బ కీ యమ్మ బుర్ర కొబ్బరికాయలా—' ఇంకా చెప్తున్న వంట లక్క మాటలకడ్డుతగిలి సత్యం, రాజ్యాన్ని 'అసలేం జరిగిందమ్మా?' అనడిగాడు.

రాజ్యం తలత్రిప్పి సత్యాన్ని చూచి, ఆ వెంటనే ఒకసారి చక్రినీ, వంటలక్కనీ చూచి తల వాల్చుకొంది. 'అదే విచిత్రంగా వుంది. ఏం జరిగిందో నాకూ సరిగ్గా తెలియదు!' అన్న దా తరువాత.

సత్యం, సుందరీ ఒకరి ముఖం ఒకరు చూచుకొన్నారు వింతగా.

సుందరి మాత్రం చిరునవ్వుతో 'అదేమి టండీ, మరీ వింతగా వుందే!' అన్నది.

రాజ్యం నవ్వలేదు. 'నిజంగానే నండీ. నేనేదో అరిచాననీ, తెలివి తప్పి పడిపోయాననీ, మీరంతా చెప్పుకొంటూ వుంటే నాకే విచిత్రంగా వుంది. కాని ఇప్పు డిప్పుడు కొంచెంగా గుర్తు కొస్తూంది-నేనేదో కల గన్నట్లూ...'

'ఓ! కలా?' అన్నది అప్రయత్నంగా సుందరి.

'అవును. తిరిగి తల్చుకొనేందుకే భయం కలిగేటంత పీడకల!...నేనిలా తెలివిలోకి వచ్చేసరికి ఏదో నరకం నుండి బయట పడినంత తేలిగ్గా వుందనుకోండి ..'

సుందరి కుతూహలం కొద్దీ, పోనీ ఆ కలైనా కాస్త మాకు చెప్పండి-' అని అడిగింది.

రాజ్యం కొంచెం తికమక పడ్తున్నట్లు కన్పించింది. 'చెప్పలేను, క్షమించాలి. ఏమిటో భయం భయంగా వున్నట్లు తప్ప సరిగ్గా గుర్తే లేదు.'

అప్పటికి సత్యం తనమీద నుండి ఏదో గొప్ప భారం తొలిగినట్లుగా గట్టిగా ఊపిరి ఎగబీల్చి వదిలి 'హుఁ! అవన్నీ తరువాత తీరిగ్గా చెప్పుకోవచ్చున్లెండి. ఇప్పుడు మాత్రం మీరు నీరసంగా కన్పిస్తున్నారు. ఇదిగో నే నిచ్చే ఈ మందు కాస్తా తాగి, విశ్రాంతిగా నిద్రపోండిక' అని తనతో తెచ్చిన బ్యాగ్‌నుండి మందు తీసి ఇచ్చాడు.

'ఇక లేద్దామా?' అన్నాడు అతను అందరికేసి చూసి.

'సరే' నంటే' 'సరే' ననుకొని అంతా లేచారు. కాని, మంచంమీదనే పండుకొని వున్న రాజ్యం మాత్రం వెళ్ళ బోతున్న సుందరిని దగ్గరకి పిల్చింది మెల్లగా.

'తెల్లారే వరకూ కొంచెం మీరు నాకు తోడుగా వుండకూడదూ?' అనడిగింది.

'ఏమండీ, అంత భయంగా వుందా? అని సుందరి నవ్వింది.

'నిజంగా, నాకింకా ఏమో భయంగానే వుంది' అన్నది రాజ్యం.

ఈ సంభాషణవిన్న సత్యం వెనుదిరిగి చూచి, 'పోనీ, నీవిక్కడే వుండు చెల్లీ! నేను ఇంట్లో చెప్తాలే,' అన్నాడు.

అతన్ని బయటికి పంపి, చక్రి తలుపులు వేసి వచ్చి సుందరితో 'మరి నీవెక్కడ పండుకొంటావ్?' అనడిగాడు.

'అదిగో, పిల్లల మంచం మీద ఆమె పండు కొంటారు. పిల్లల్ని నా పక్కలో పడుకోబెట్టు కొంటాను' అని రాజ్యం సమాధానం చెప్పింది.

'ఫర్వాలేదు. పిల్లలతోనే కలసి పడుకోగలను.' అని సుందరి పెద్ద పిల్లల నిద్దర్నీ, దగ్గరకు తీసుకొంది.

'సరే' నని చక్రి మెల్లగా తనగదిలోకి వెళ్ళి పోయాడు. వంటలక్క కూడా తన చోటుకు వెళ్ళి పోయింది.

రాజ్యం మంచానికి దగ్గర్లోనే గల మరో మంచం మీద, మిగతా ఇద్దరు పిల్లలతో సహా పడుకొని నిద్ర పోవడానికి సన్నాహం చేసుకొంటూ వుంది, సుందరి.

చంటాడిని పక్కలో వేసుకొని జోకొట్టూ వున్న రాజ్యం 'ఇదిగో చెప్పాననుకోక గది తలుపులు గెడవేసి వచ్చి మరీ పండుకో పేమ్మా! నేను లేవలేక పోతున్నాను,' అన్నది.

"ఓ. దానికేం ?' అని వెళ్ళి, సుందరి గది తలుపులు గెడవేసింది.

సరిగ్గా ఆ సమయంలో ఆమెకు చిన్న సందేహం కలిగింది. అక్కడనుండి తిరిగి వస్తూ 'మీకు గదితలుపులు గెడవేసుకోందే నిద్ర పట్టనట్లుందే ?' అన్నది.

'అవునమ్మా. చిన్నప్పటి నుంచీ నాకది బాగా అలవాటు.'

'ఇవ్వాళ వేసినట్లు గుర్తుందా మీకు?'

'ఓ. గది తలుపులు గెడవేసి వున్నాయో లేదో సరిమాచు కొంటేగాని నాకసలు నిద్ర రాదు !'

'అయితే, మీరిందాక గదితలుపులు గెడతీసి మరీ అలా కేక పెట్టారన్న మాట?'

హఠాత్తుగా వేసిన సుందరి ప్రశ్నకు రాజ్యం ముఖం వెలవెల బోయింది. 'ఏం, అలా అడుగు తున్నారు ?' అన్నది.

'అహ! లేకపోతే చక్రి ఈ గదిలోకి ఎలా రాగల్గాడు ?' అని మరో ప్రశ్న వేసింది సుందరి.

రాజ్యం కంగారు పడిపోయింది. కాని, ఏమీ మాట్లాడ లేదు. సుందరి వచ్చి రాజ్యం పక్కలో కూర్చుంటూ, 'చూడండి, నేను మీకు చెల్లెలిలా తిరుగు తున్న దాన్ని. నాదగ్గర కూడా దాచాల్సి నంత రహస్యమైతే అట్లాగే దాచేసుకోండి. నేనేం బలవంతం చేయను సుమా!' అన్నది.

'దాపరికమా? మీదగ్గరా? అబ్బే... నాకు అటు వంటిదేం లేదు, నమ్మండి...' అన్నది రాజ్యం. 'నేను నమ్మనిక. మీరేదో దాస్తున్నారు. మీ కష్ట సుఖాల్లో పిలైనంత భాగం పంచుకొందా మని తప్ప, ఇంకో ఊహేలేని నాదగ్గర కూడా మీరు ఇలా ప్రవర్తించడం నాకు బాధగానే వుంది.' అని సుందరి ముఖం ముడుచుకొని లేచి పోబోయింది.

రాజ్యం చట్టున ఆమె చేయి పట్టుకొంది. 'నేనేం చేసేదింక? చెప్పుకొంటే ఏమవు తుందో, చెప్పకోక పోతే ఏమౌతుందో? ఎటుమాచినా భయంకరంగానే కన్పిస్తోంది నా పరిస్థితి—'

'ఏమైందింతకీ ? అసలు జరిగిన దేమిటో నాకైనా చెప్తే, తరుణోపాయ మేదైనా, ఆలోచించుకో వచ్చును గదా! ఇలా మీలో మీరే బాధపడితే భయం తీరిపోతుందా?' అని సుందరి సచ్చ చెప్పింది.

ఇక చెప్పక తప్పలేదు రాజ్యంకి.ఆమె చెప్పినదంతా విని, నిశ్చేష్టు రాలైంది సుందరి...

3

డాక్టర్ నాయుడుగారిని నిస్సందేహంగా అదృష్టవంతులలో జమచేసుకోవచ్చు. పేరు ప్రతిష్ఠలనే గాక కావలసినంత డబ్బుసీ ఆయన సంపాదించారు. పైగా ఆయనకు

వయస్సు మళ్లే లోపునే కొడుకు చేతికి అంది వచ్చాడు.

మద్రాసు టి. నగర్‌లోగల బోగ్ రోడ్డులో వుంది డాక్టరుగారి స్వంత భవనం. దానికి ఎదురు గానే, రోడ్డు కావైపున వారి హాస్పటల్ వుంది. డాక్టరు గారికి సత్యం,సుందరీ ఇద్దరే సంతానం. సత్యం ఈ మధ్యనే డాక్టరై తండ్రితో కలిసి ప్రైవేట్ ప్రాక్టీస్ చేస్తున్నాడు.

వారికి—ముఖ్యంగా సుందరికి...సన్నిహిత స్నేహితుడు చక్రధరరావు. అతను మద్రాసొచ్చి నాలుగు ఐదు సంవత్సరాలౌతోంది. ఒంటరిగా వచ్చాడు; ఒంటరిగానే జీవిస్తున్నాడు. డాక్టర్‌గారి కుటుంబానికి పరిచయమై రెండేళ్ళు కావస్తూంది.అయినా ఎవరికీ అతని గురించి పూర్తి వివరాలు తెలియవు.

నవకవిగా,యువకుడైన చక్రి మద్రాస్‌లో పాదం మోపి,చాలా కాలం చాలారకాలుగా అవస్థ లనుభవించాడని చెప్పుకొంటారు కొందరు. కాని, అతనెప్పుడూ కొంచెం కూడా దేనివల్లా బాధ పడినట్లుగాని, ఎందుకైనా చింతించినట్లుగాని కన్పించలేదు!

ఇప్పుడు చక్రి ఫిలింఫీల్డ్‌లో ఒక ప్రముఖ కవి సింహునికి సహాయకునిగా పనిచేస్తున్నాడు. డాక్టరు గారమ్మాయిని ఆదిలో కవిగానే అతను ఆకర్షించాడు. అప్పుడు సుందరి బి. ఏ, పూర్తిచేస్తోంది. ఒకసారి ఆమె కాలేజీలో జరిగిన కళాభ్యుదయోత్సవాలకి చక్రి గురువుగా రావ్వానించబడ్డారు. ఆయన తనతో చక్రిని కూడా తీసుకువెళ్ళారు.

ఆ ఉత్సవాల కార్యక్రమంలో సుందరి కూడా పాల్గొని కొన్ని గీతాలు పాడి, సభికుల ప్రశంసలు పొందింది. ఆమెకు అభిమానపాత్రమైన ఆ గీతాలు అప్పుడప్పుడూ పత్రికలలో అచ్చయినట్టివి. వాటిని తను రసవత్తరంగా ఆలాపిస్తూవుంటే, చేరువనే కూర్చుని వింటూ, తదేకదీక్షతో చూస్తూ తన్మయుడై పోతున్న ఈ 'చక్రి'-ఆ గీతాలు వ్రాసిన 'చక్రధర్' అని సభానంతరంగాని సుందరికి తెలియలేదు.

'ఎటువంటి గీతాలు రాస్తారండీ!' అని ఆమే—

'నా గీతాలకు జీవం కల్పించారు కదండీ!' అని అతనూ-ఒకరి నొకరు అభినందించు కోవటంతో ప్రారంభమైంది వారి పరిచయం. ఆ తరువాత కొన్ని రోజుల్లోనే చక్రి, డాక్టర్ గారింటి దగ్గరలోనే వున్న ఒక డాబాయిల్లు అద్దెకు తీసుకొని అందులోకి తన నివాసం మార్చడంతో అతను ఒక్క సుందరికే కాదు—నాయుడుగారి కుటుంబానికంతకూ ఆప్తుడై పోయాడు.

చక్రిలో ఒక ప్రత్యేకత వుంది. వాస్తవానికి అతనికి ఇంట్లో వేళకింత వండి పెట్టడానికి ఓ ప్రౌఢ విధవరాలు తప్ప ఇంకెవ్వరూ లేను. కాని, అతనికిమద్రాస్‌లో ఎన్ని కుటుంబాలతోనో, అయినవారి కన్నా అధికమైన స్నేహ బాంధవ్యాలున్నాయి. తనకొకసారి తెలిస్తే చాలు—అవతలివారు పసిపిల్లలు గాని, పెద్దలవనీ—ఇక వారిని కలనైనా మరువడు. అందరితో ఎంతో కలసి మెలసితిరుగుతాడు. ఎవరితో ఏవేళలో ఏ విధంగా ప్రవర్తించాలో అతనికి

చక్రి. డాక్టరుగారు సహృదయులూ, కళాభిమానులూ. ఆయన రామ్మూర్తి సంగతి తెల్సుకొని చాలా విచారించారు. సానుభూతితో శ్రద్ధగా అతన్ని పరీక్షించారు. ఆపరేషన్ చేయాల్సిందే నన్నారు.

తరువాత, 'ఇతన్ని ఇక్కడే వుంచుతావా చక్రీ, ఆపరేషన్ చేద్దాం!' అని కూడా చెప్పారు.

'ఉంచటానికే కదండీ తెచ్చింది!' అన్నాడు చక్రి.

ఒక మంచి రోజున రామ్మూర్తికి నాయుడుగారు ఆపరేషన్ చేశారు. ఆ రోజు నుండి కొన్నిరోజులు హాస్పటల్లోనే అతను వుండాల్సి వచ్చింది. రామ్మూర్తి హాస్పటల్లో వుండటమారంభించిన మొదటి రెండు మూడు రోజుల్లో రాజ్యానికి చక్రి ఇంట్లో ఒంటరిగా వుండడానికి కొత్తగా వుంది. కాని, చక్రిమాత్రం తనుగాని, తనఇల్లుగాని ఆమెకేమీ పరాయిగా వుండకుండా వుండాలని ఎన్నోవిధాల శ్రమించి సఫలీకృతుడయ్యాడు.

ముందు రామ్మూర్తికి నిశ్చింత కల్గింది. ఈ జబ్బుతో తానే మైపోతానో అన్నబాధ పోయింది. తాను హాస్పటల్లో పడివుండగా భార్యాబిడ్డలేమి కావాలి అన్న బెంగా తొలిగింది. హాస్పటల్లో వుండగా కూడా అతను తోచినప్పుడు చదువుకోవడానికి కావలసిన పత్రికలూ పుస్తకాలూ చక్రి తెచ్చి ఇచ్చేవాడు. చిత్రాలు గీసుకోవడానికి కూడా అవసరమైన సామాగ్రి చక్రి తెచ్చి పెట్టాడు. ఇక భార్యాబిడ్డలు ఎప్పుడు కావాలంటే అప్పుడే కళ్లముందు హాజరయ్యే వారు. ఇంకేం కావాలి? అందుకే ఇప్పు డతనిలో వెనుకటి నీరసంగాని, నిస్పృహగాని ఏమీ లేకుండా పోయి, ఏదో నూత్నోత్సాహం, వినూత్న జీవనం ప్రారంభమైనట్టు ఉల్లాసంగా కన్పించ సాగాడు.

రాజ్యానికి కూడా చక్రి అంటే క్రమేణా చనువు ఏర్పడుతూ వచ్చింది. తన భర్తకి మిత్రులుగా అనేకమంది తిరిగే వారు. ఆయన వాళ్లందర్ని విశ్వసించే ఇలాగైపోయాడు చివరికి అని ఆమె నమ్మకం. రామ్మూర్తి జేబులు ఖాళీకావడ మాలస్యంగా ఈ మిత్రులంతా ఏమై పోయారో అంతు చిక్కడం లేదు—తన నమ్మకానికి నిదర్శనంగా ఇంతకంటే వేరొకటి ఏం కావాలను కొంటుందామె! రానురాను ఆమెకి మనుషుల మీద విశ్వాసం తగ్గిపోతూ వచ్చింది. ఎవరూ ఏమీ ఒరగబెట్ట నళ్ళర్లేదు, ఇకనైనా తమ మానాన తమనిలా బ్రతకనిస్తే చాలు ననుకొనేది. ఇంతలోనే రామ్మూర్తికి జబ్బు ఎక్కువ కావడం ఆమె గుండెల్ని నీరుచేసింది. ఈ గండం గడిచి గట్టెక్కుతామా-లేక...? అనే బెంగ దినదిన ప్రవర్ధమాన మౌతూ రాజ్యాన్ని కృంగ దీస్తూ వచ్చింది. అట్టి దుస్థితిలో చక్రి దిగాడు. ముఖంచూచే దిక్కన్నాలేక మూలపడి మూల్గుతున్న తమని పట్టి బలవంతంచేసి మరీ తనవెంట లాక్కు పోయాడు.

తనకూ, తనబిడ్డలకి ఆయనకి ఏలోటూ కలగకుండా ఎప్పుడేమి అవసరమో గుచ్చి గుచ్చి మరీ అడిగి తెల్సుకొని, అన్నీ సమకూరుస్తూ, తోడబుట్టిన వాడికన్నా అధికంగా 'చెల్లీ—చెల్లీ' అని ఆప్యాయంగా పిలిచే అతని వ్యక్తిత్వం అపురూపంగా

'ఇప్పటి కిప్పుడు కావాలంటే ఎలా వస్తయ్! ముందే ఆ మాట చెప్తే,ఆ అయిదు గాక యింకో ఐదు వాడ్నే అడిగి అప్పు తెచ్చేవాడ్ని. ఎంత కావాలో అడగండి. రేపటి కియ్యగలనేమో చూస్తాను.'

అయిదు రూపాయలు కావాలని సంధ్య చెప్పింది.

'భాస్కరం గారూ! విన్నారు కదూ! ఆ అయిదు రూపాయలు కూడా తీసుకుని, మీ యిద్దరు రేపీ వేళకు యిక్కడ హాజరు కావాలి. అప్పుడు మీకు డిక్రీలు యిస్తాం.'

యిద్దరూ ముభావంగా బయటికి నడిచారు.

'నేను రాధగారింటికి పోతున్నాను.ఈరాత్రికక్కడే ఉంటాను.' అని సంధ్య పెట్టెతోపాటు సైకిల్ రిక్షాలో ఎక్కి కూర్చుని రిక్షా వాడిని పోనీయమన్నది.

ఓ క్షణం ఆగితే భాస్కరం 'మధ్యలో వాళ్ళింటి కెందుకు? పోనీ యింటికే రా'అని అనేవాడేమో కాని, సంధ్య ఆ అవకాశం అతనికి యీయలేదు.

భాస్కరం యింటికి పోయాడు.

ఆ మర్నాడు భాస్కరం సరిగ్గా మూడు గంటలకల్లా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు దగ్గఱ హాజరయాడు. రెండు నిమిషాల్లో సంధ్యకూడా వచ్చింది, పెట్టె చేత్తో పట్టుకుని.

భాస్కరం అప్పుతెచ్చిన అయిదు రూపాయల కాగితం సబ్ రిజిస్ట్రార్ టేబుల్‌మీద పడేశాడు.

ఆ అయిదు రూపాయిల కాగితం సబ్ రిజిస్ట్రారు సంధ్య కందించి, ఇద్దరి చేతా క్రిందటి రోజు రాసిన డిక్రీల మీద సంతకాలు చేయించి చెఱొక కాగితం అందించాడు.

సంధ్య ఆ కాగితాన్ని, అయిదు రూపాయల్ని హాండ్ బాగ్‌లో పెట్టుకుంటూ భాస్కరంతో అన్నది-

'నేను మా అన్నయ్య గారింటికి పోతున్నా నిక.'

ఆ విషయం భాస్కరానికి తెల్సునని సంధ్యకు తెల్సును. అయినా చెప్పింది.

'ఉఁ! నేనూ యిక యింటికి పోతున్నాను.'

ఈ విషయం సంధ్యకు తెల్సును కాని, మరొకటి చెప్పటానికి భాస్కరానికి కన్పడలేదు ఆ పరిస్థితిలో.

'మీ కిష్టమని నిన్న పొద్దున బాదం పూరీలు చేశాను; చూసుకున్నారా?'

ఇద్దరి మధ్యగా ఉన్న కుర్చీ వంక చూస్తూ అన్నది.

ఓ అరనిముషం ఎదురు చూసింది

సమాధానం కోసం. కానీ రాలేదు. కుర్చీమీది నుంచి దృష్టిని మరల్చి భాస్కరం వంక చూసింది.

భాస్కరం కిటికీ లోంచి రోడ్డు మీదికి చూస్తున్నాడు.

భాస్కరం అటు చూస్తూనే— 'లేదు.'అన్నాడు

తన మీద ఎందుకంత కసి! తన మొహం చూస్తేనే పాపమా? ఇటు తిరిగి జవాబు చెప్పకూడదా? అంత నిర్లక్ష్యమా?—వారి కెంతో యిష్టమని వూరీలు కష్టపడి చేస్తే తిన్నాడో లేదో?

ఏదో తెలియనిబాధ హృదయాన్ని పిండుతున్నది; మనసుని కాల్చేస్తున్నది.

'పిల్లులు తింటయ్యేమోనని ఉట్టి మీద టిఫెన్ కారియర్ గిన్నెలో పెట్టి మూత పెట్టాను.'

'ఉహూ! అలాగా!'

భాస్కరం చాలా తేలికగా తీసుకున్నట్లుగా అర్థంచేసుకుంది సంధ్య. కాని భాస్కరం, సంధ్య అనుకున్నంత తేలికగా తీసుకోలేదు. సంధ్యకన్న వేయిరెట్లు ఎక్కువగా భాస్కరం బాధ ననుభవిస్తున్నాడు. కాని ఎటొచ్చీ మొగవాడు కాబట్టి - అందులోనూ చిన్నప్పటినించీ కష్టాల్లో పెరిగి పెద్దవాడయ్యాడు కాబట్టి - అవధులెఱుగని బాధను దిగమింగుకుని పైకి అలా అనగల్గాడు. కాని సంధ్య అది అర్థంచేసుకో లేక పోయింది. అంత నిర్లక్ష్య మేమిటా అని మరీ బాధ పడుతున్నది.

పెట్టె చేతపట్టుకుని, చెప్పులుతొడుక్కునిరెండడుగు లేసింది. భాస్కరం కూడా రెండడుగులు వేశాడు.

గోడ గడియారం గంట కొట్టింది.

సంధ్య వెనక్కి తిరిగి టైమ్ చూసింది - మూడున్నర!

ఒక్కసారి సంధ్యకు క్రితం రోజు గుర్తుకు వచ్చింది.

మూడున్నరకు అలారం పెట్టింది, అప్పుడు లేచి క్లబ్‌కు పోవటానికి తయారవుదామనే ఉద్దేశంతో. వదకొండింటికి భోజనాని కింటికి వచ్చినప్పుడు భాస్కరాన్ని అడిగింది - అయిదు రూపాయలు కావాలన్నట్లు. ఫలితం-ఇలా సంభవించింది. తమ సంబంధం పోయింది. తమ అనురాగ బంధం తెగిపోయింది.

అప్పటిదాకా సంధ్య మనసులో బాధపడిందే కాని, కంటనీరు కార్చలేదు. కాని, యిప్పుడా దృశ్యం గుర్తుకు రావటంతో మనసులోని బాధకరిగి, కన్నీరుగా కంటిలోకూడా ప్రవహించబోయింది.

ఆ అలారం గడియారానికీ, సంధ్యకూ ఉన్న సంబంధమూ, సన్నిహిత్వమూ అలాంటిది!

సంధ్య చదువుకునే రోజుల్లో వాళ్ళన్నయ్య ప్రేమపూర్వకంగా ఆ అలారం గడియారాన్ని కొనుక్కొచ్చి యిచ్చాడు. సంధ్య భాస్కరంతో లేచి పోతున్నప్పుడు తన సొమ్ములతోపాటు ఆ గడియారాన్ని కూడా తన వెంట తెచ్చుకున్నది. ఆ తర్వాత ఆరు నెలల క్రితం తాము ఇద్దరూ రిజిస్టర్ మ్యారేజి జేసుకున్న నాటి రాత్రి—

'నా హృదయమే నీకు ఇచ్చాను, నువ్వు నాకేమిస్తావ్ ?' అని భాస్కరం అడిగాడు - సంధ్య చేతిని తన చేతిలోకి తీసుకుంటూ.

సంధ్య సిగ్గు పడింది.

'నా దగ్గఱేముంది కనుక నీకియ్యటానికి...నేను తప్ప' అని అంటూ విశాలమైన భాస్కరం ఛాతీ మీద తల ఆన్చింది.

'అలాకాదు...నీకు ప్రేమపూర్వకమయిన వస్తువేదయినా—'

అప్పుడు ఆ గడియారం బహూకరించింది.

బహూకరించినా ఆ గడియారం విషయం సంధ్య తను చూసుకోవాల్సిందే! రోజూ తెల్లవారగానే గడియారానికి 'కీ' యీయటం - ఆమె చేసే మొదటి పని.

ఆ మె విశ్వాసం - గడియారం ఆగిపోతే తనకూ, భాస్కరానికీ, తన అన్నయ్యకూ ఏదో కీడు మూడుతుందని...తమ జీవితాలు గతులు తప్పుతాయని!

ఆ గడియారాన్ని వదలటం అంటేనే చాలా కష్టంగా ఉంది. అందులోనూ, దానికి భాస్కరం 'కీ' యిచ్చాడో, లేదో అని ఆమె భయం!

'ఇవ్వాళ పొద్దున గడియారానికి 'కీ' యిచ్చారా ?'

ఎంతో కష్టంతో - జలజలా రాలబోయే అశ్రువులను ఆపుకొని - ప్రశ్నించింది.

'లేదు.'

ముక్తసరిగా చెప్పాడు.

'ఎందుకని ? మర్చిపోయారా ?'

'మర్చిపోలేదు. నా కనవసరం.'

'ఇప్పుడు పోగానే 'కీ' యియ్యి.'

'అదంతా నాకు తెలియదు. దాంతో నా కసలే సంబంధం లేదు.'

భాస్కరం ఇప్పుడో ఇంకో క్షణంలోనో వర్షించబోయే కారుమొయిళ్ళ లాగ ఉన్న సంధ్య కాటుక కళ్ళు చూసినట్లయితే అలా పెడసరిగా, సంధ్య సెంటిమెంటల్‌గా అనుభవించే బాధ నేమాత్రం అర్థం జేసుకోకుండా, మాట్లాడేవాడు కాదు.

దు:ఖానికి తోడు సంధ్యకు కోపం

కూడా వచ్చింది. వణుకుతున్న పెదిమల్ని సాధ్యమైనంతవరకుకంట్రోల్ లోకి తెచ్చుకుంటూ.

'నాకు సంబంధం లేదని అంటే ఎలా? నేలేనప్పుడు మీరు 'కీ' యీయ నఖర్లేదూ?'

'నిన్నుండ వద్దని నేననలేదు.'

'ఉండమనీ అనలేదు.'

'పొమ్మని ఎవ్వరయినా అంటే కదా ఉండమని అనటానికి?'

'పొమ్మని అనక పోయినా 'ఉండు' అనక పోవటం పొమ్మనే అర్థం...నాకు మెయిల్‌కు టైమవుతున్నది. పోవాలి.'

సంధ్య రెండడుగులు ముందుకు వేసింది.

సంధ్య బలహీనతను గుర్తించిన భాస్కరం, సంధ్యకు మళ్ళా గడియారం సంగతి గుర్తు చేశాడు.

'నీ గడియారానికి నేను 'కీ' యీయను.'

సంధ్య వెనక్కి తిరిగి చూసి ప్రశ్నించింది.

'ఆగడియారం నాదికాదు. మీదే! అనాటి రాత్రి మీకిచ్చేశానని చెప్పలేదూ?'

భాస్కరానికి వెంటనే అనాటి రాత్రి...అనాటిసంధ్య,మనోపథంలో లీలగా కలలో లాగా కన్పించింది.

తనకు బహూకరిస్తున్న గడియారాన్ని అందుకుని ... సంధ్యను దగ్గరగాలాక్కుని, 'అబ్బ! ఉండు!' అని సంధ్య అన్న కొద్దీ, మెర్క్యురీ లైట్ కాంతి కిరణాలు పడి మత్తుగా, మెత్తగా చెదిరి పోతుంటే, తెల్ల తెల్లగా మెరిసి పోతున్న నున్నని చెక్కిళ్ళమీద, తాంబూలంతో ఎఱుపెక్కి, ఉద్రేకం కంపించి పోతున్న మెత్తని పెదిమల మీద బలంగా ముద్దు పెట్టుకున్నది ఆరు నెలల క్రితమని అతనికి గుర్తులేదు. ...ఇప్పుడే ఇంతకు ముందుగానే అని అత ననుకోవటం.

అతనికి కళ్ళ ముందు కన్పిస్తున్నది, ఇంతకు ముందుగానే సంబంధం తెంచుకుని విడాకుల డిక్రీ, రైలు చార్జీలకని తన దగ్గర అయిదు రూపాయలు — తీసుకున్న సంధ్య కాదు...ఆనాటి రాత్రి సంధ్య!... ఆమె కళ్ళలో కన్పించేది గూడు కట్టుకున్న ఆవేదన కాదు ... తను ముద్దు పెట్టుకున్నప్పుడు ఆ నల్లని కళ్ళలో యీనిన కళలూ, కాంతులూనూ.

భాస్కరానికి తను ప్రస్తుతం ఎక్కడ ఉన్నదీ తెలియలేదు.

సంధ్య చేయి తన చేతిలోకి తీసుకొన్నాడు'అనాదిరాత్రి'నిగుర్తుచేయ

టంలో సంధ్య ఉద్దేశం భాస్కరాని కదంతా గుర్తు వచ్చి తనను తిరిగి స్వీకరిస్తాడని కాదు. ఆ గడియారం తనది కాదు, నీదేను-అని తెలియ చెప్పటమే ఆమె ఉద్దేశం.

. అసలుసంధ్య ఊహించను కూడా లేదు, భాస్కరంఇలామారిపోతాడవి బాహ్య ప్రపంచాన్నే మరిచి పోయా డని ఆమె గ్రహించలేదు.

తనచేయి అతనెందుకు పట్టుకు న్నాడో సంధ్యకు అర్థంకాలేదు.

'గడియారానికి 'కీ' యిస్తారు కదూ, మర్చి పోరుగా ?'

చేయి విడిపించుకుని అన్నది. భాస్కరం బాహ్య ప్రపంచంలోకి వచ్చాడు. తను సంధ్యను వదిలి ఉండ గలడా ? తనను మాత్రం సంధ్య వదిలి ఉండగలదా? క్షణికా వేశానికి గురియై యిల్లా ప్రవర్తిం చాడు గాని !

సంధ్య చేయిని తిరిగి తన చేతి లోకి తీసుకున్నాడు.

'నువ్వు రావాలి సంధ్యా ! నువ్వే యియ్యాలి గడియారానికి 'కీ'-నా కది తెలియదు.'

భాస్కరంలో వచ్చిన పరివర్తన భాస్కరం శరీరంలోని అణువణువూ అప్పుడేజీర్ణింపచేసుకున్నది కాబోలు ఆ పరివర్తనా శక్తి సంధ్యలోకిగూడా ప్రవహించింది.

సంధ్య శరీరమంతటా భాస్కరం చేయివిడిపించుకోలేని బలహీనత ఆవరించింది.

ఆశ్చర్యపోతూ అలాగే భాస్కరం వంకచూస్తూ నిల్చుండి పోయింది.

'నువ్వు రావాలి సంధ్యా !' అన్నాడు భాస్కరం తిరిగి.

సంధ్యకప్పటికి పూర్తిగా 'తన' భాస్కరం కన్పించాడు.

'పోదాం పద భాస్కరం!'

సంధ్య చేతిలోని పెట్టె భాస్కరం తీసుకున్నాడు - ఒక చేత్తో. రెండో చేతిలోకి సంధ్య చేతిని తీసు కున్నాడు.

అప్పుడు వారిద్దరిని చూసినవాళ్లు ఆరు నెలల క్రితం నాటి సంధ్యా భాస్కరమే నని గుర్తుపట్టగలరు.

ఇద్దరూ కలిసి రెండడుగులు ముందుకు వేశారు...

'ఆగండి' అని సబ్ రిజిష్ట్రారు కేకేశాడు.

ఇద్దరూ ఒక్కసారి వెనక్కి తిరిగి చూశారు.

'మీ రిద్దరూ యిప్పుడు భార్యా భర్తలు కాదు. భార్యా భర్తలు కానప్పుడుఒకరిచేతి నొకరుపట్టుకుని అలా దగ్గఱగా పూసుకుంటూ పోవ టానికి చట్టం ఒప్పుకోదు...'

సంధ్యా, భాస్కరం - ఒకరి మొహాల్లోకి ఒకరు చూసుకున్నారు. ఆచూపుల్లో ఎన్నోభావాలు, ఎన్నెన్నో అనుభవాలు సుడులు తిరిగినయ్.

'మీరిద్దరూ రిజస్టర్ మ్యారేజీ చేసుకుంటామంటే చట్టం ఏ విధమయిన ఆభ్యంతరం చెప్పదు... ఫీజు మీకు తెల్సిందే - అయిదు రూపాయలు.'

సంధ్య తక్షణమే హాండ్ బాగ్ లోంచి ఆ ఎదు రూపాయిల కాగితం తీసి, సబ్ రిజిస్ట్రారు టేబుల్ మీద పడేసింది.

భాస్కరం, సంధ్య - విడాకుల డిక్రీలను చించి, చిత్తుకాగితాల బుట్టలో పడేశారు.

వివాహం డిక్రీలు వ్రాసి, సంతకాలు చేయించి సబ్ రిజిస్ట్రారు యిద్దరికీ చెరి ఒకటి యిచ్చాడు.

భాస్కరం తనదికూడా సంధ్యకిచ్చాడు.

సంధ్య రెండింటినీ కలిపి హాండ్ బాగ్‌లో దాచింది.

ఒక చేతిలోకి పెట్టె తీసుకుని, రెండో చేతిలోకి సంధ్య చేయిని తీసుకున్నాడు భాస్కరం.

ఇద్దరూ సాధ్యమైనంత దగ్గరగా...ఒకరి కళ్ళలోకి చూసి ఒకరు నవ్వుకుంటూ...ఆఫీసు లోంచి బయటికి వచ్చారు.

[ఓ. హెన్రీ ఆధారంగా]

నపుంసక తైలం

అంగము చిన్నదై, నరముల బలహీనత కలిగి. సంభోగ సౌఖ్యమనుభవించ లేని వారికి తిరిగి యథాప్రకారం అగుటకు గ్యారంటీ. 1 సీసా రు. 10 లు. వి. పి. 1-4-0 లు. ఇందులో స్పెషల్ రకం తైలం నేపాళ దేశపు కస్తూరీ, అంబరు హేమం కలియుట చేత బాల్యము నందు ముష్టి మైథున దోషమును పోగొట్టుటలో 40 సం॥ జగత్ప్రఖ్యాతి చెందినది. ఉద్దాపన శక్తి నశించి స్త్రీని చూచి లోలోన కృశించు హతాసుల పాలిట సంజీవి.

సీసా 1 కి రూ. 25-0-0 లు. వి. పి. రూ. 1-8-0

కావలసిన వారు ఎడ్వాన్స్ పంపాలి.

డా: రత్నం సన్స్

మలకపేట బిల్డింగ్స్, హైద్రాబాద్ 2. (ఆంధ్ర ప్రదేశ్)

అభిసారిక

సచిత్ర విచిత్ర మాస పత్రిక

సంపాదకుడు :

ధనికొండ హనుమంతరావు

★

శాస్త్రీయమైన లైంగిక వ్యాసాలతో, అత్యుత్తమ కథలతో, మనస్తత్వ వివరణలతో, శారీరక శాస్త్ర చర్చలతో, మీరు తెలుసుకోదగ్గ అనేక విషయాలతో, అందాలు చిందే త్రివర్ణ ఫొటోచిత్రంతో నెలనెలా వెలువడుతుంది.

ప్రతి సంచికా ఒక ప్రత్యేక సంచికే!

★

సంవత్సర చందా : రూ. 6—0—0

6 నెలలకు చందా : రూ. 3—0—0

★

లేనిచోట్ల ఏజెంట్లు కావాలి.

వివరాలకు :

అభిసారిక కార్యాలయం,

4, బాలు మొదలి వీధి, : : మద్రాసు-17.

Wrapper Printed at The Asian Printers, Madras-5.